ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



20 మహబూబాబాద్

శుక్రవారం 5, జనవరి 2018


2కె రన్‌లో పాల్గొన్న ఎస్పీ కోటిరెడ్డి

2కే రన్ యువతకు ప్రేరణ కావాలి..

- ఎస్పీ కోటిరెడ్డి
- అధిక సంఖ్యలో పాల్గొన్న యువకులు, అధికారులు
- ముగ్గురు విజేతలకు నగదు బహుమతులు
- మరో ఏడుగురికి ప్రోత్సాహకాలు

3



రాష్ట్రవ్యాప్తంగా.. ఒకే పోలీసింగ్

- ప్రజలు మెచ్చే విధంగా పనిలో మార్పులు
- శాంతిభద్రతలకు నిలయంగా తెలంగాణ
- జిల్లా పోలీస్ పనితీరు బేష్ : డీజీపీ మహేందర్ రెడ్డి
- 4.30గంటలపాటు సాగిన పర్యటన
- జిల్లాలో డీజీపీ తొలి పర్యటన సక్సెస్

రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విధమైన పోలీసింగ్ లక్ష్యంగా ముందుకుసాగుతున్నట్లు డీజీపీ ఎం.మహేందర్ రెడ్డి తెలిపారు. నూతన సాంకేతిక సహాయంతో ప్రజలు మెచ్చే విధంగా పనిలో మార్పులు తీసుకురానున్నట్లు చెప్పారు. మహబూబాబాద్ పట్టణ శివారు గుమ్మనూర్‌లోని 31 ఎకరాల్లో రూ.10.50కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన పోలీస్ సూపరింటెండెంట్ కార్యాలయ స్థలాన్ని ఆయన సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన భవన సముదాయ నిర్మాణ నమూనాను పరిశీలించి పలు సూచనలు చేశారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రజలను పోలీసింగ్‌లో భాగస్వామ్యం చేస్తూ విధి నిర్వహణలో ముందంజలో ఉన్న మానుకోట జిల్లా పోలీసులు ఆదర్శనీయమని డీజీపీ మహేందర్ రెడ్డి కితాబునిచ్చారు.

–మహబూబాబాద్, ఆంధ్రజ్యోతి

8,9


మహబూబాబాద్‌లో హెలీకాప్టర్ నుంచి దిగుతున్న డీజీపీ మహేందర్ రెడ్డి


హెలీకాప్టర్‌లో తిరుగు ప్రయాణమైన డీజీపీ


డీజీపీ మహేందర్‌రెడ్డితో జిల్లా పోలీస్ అధికారులు

తునికాకు సేకరణకు.. మంగళం

వైల్డ్‌లైఫ్ ప్రొటెక్షన్ యాక్టుతో తునికాకు సేకరణపై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది. దీంతో ప్రతీ ఏడు వేసవిలో వేలాది కుటుంబాలకు ఆదాయం సమకూర్చి పెడుతున్న తునికాకు సేకరణ నిలిచిపోనుంది. దీనిపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న గిరిజన, గిరిజనేతర కుటుంబాల జీవితాలు ప్రశ్నార్థకంగా మారనున్నాయి.

–గూడూరు

9



- వైల్డ్‌లైఫ్ ప్రొటెక్షన్ యాక్టుతో నిషేధం
- వేల కుటుంబాలకు ఆదాయం కరువు
- పునరాలోచించాలంటూ వేడుకోలు

12న ముగ్గురు మంత్రుల రాక

- అభివృద్ధి పనులకు హరీశ్, తుమ్మల, ఇంద్రకరణ్ శంకుస్థాపన
- వెల్లడించిన ఎంపీపీ బజ్జూరి ఉమ, జడ్పీటీసీ కవిత

వివరాలు : 9లో...

మహాజాతరకు... 'దిశానిర్దేశం'

భక్తుల సౌకర్యార్థం మేడారానికి రూట్‌మ్యాప్
జాతరలో రెండోసారీ వన్‌వే పద్ధతే..
కొత్తగా కాటారం - కాల్వపల్లి వన్‌వే ఏర్పాటు
సిరోంచ నుంచి కాళేశ్వరం, కాటారం మీదుగా కొత్తరూట్
33 పార్కింగ్ స్థలాలు ఏర్పాటు

10

ఇద్దరు కరుడుగట్టిన ఖైదీలు వరంగల్ సెంట్రల్ జైలు నుంచి అత్యంత చాకచక్యంగా తప్పించుకున్న సంఘటన జిల్లా ప్రజలకు గుర్తుండే ఉంటుంది. వీరిలో ఒకరిని మర్నాడే పోలీసులు అరెస్టు చేసినా.. ఇంకో ఖైదీని పట్టుకునేందుకు నెల పాటు సాగిన గాలింపు సస్పెన్స్ థ్రిల్లర్ స్టోరీని తలపిస్తుంది. పూర్తి వివరాలివీ..



రాజేష్‌యాదవ్‌ను అరెస్టు చేసిన సీసీఎస్ సిబ్బందిని అభినందిస్తున్న సీపీ సుధీర్‌బాబు

ఛేజింగ్.. హైడ్రామా

- వరంగల్ సెంట్రల్ జైలు నుంచి పరారైన ఖైదీల పట్టివేతలో పోలీసుల సాఫల్యం
- బీహార్‌కు వెళ్లి.. మారువేషాల్లో గాలించి రాజేష్‌యాదవ్ పట్టివేత
- పట్టుకోబోతే ఎదురుదాడి
- ప్రాణాలకు తెగించి అరెస్టు
- సస్పెన్స్ థ్రిల్లర్‌ను తలపించే ట్విస్టులు
- గాలింపు బృందానికి అప్పటి వరంగల్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ నరేందర్ నేతృత్వం

అది వరంగల్ సెంట్రల్ జైలు. 2016 సంవత్సరం నవంబర్ 11వ తేదీ.. సమయం అర్ధరాత్రి.. చుట్టూ ఫ్లడ్ లైట్ల వెలుగులో, చీమచిటుక్కుమన్నా పట్టేసేంత పకడ్బందీ పహారా నడుమ కారాగారం నిశ్శబ్దం గుప్పిట్లో ఉంది.. ఖైదీలంతా గాఢ నిద్రలో ఉన్నారు.. యావజ్జీవ కారాగారశిక్ష అనుభవిస్తున్న ఇద్దరు కరుడుగట్టిన ఖైదీలు సైనిక్ సింగ్, రాజేశ్ యాదవ్‌లు మాత్రం తమ దుప్పట్లను తాళ్లుగా పేనే పనిలో పడ్డారు.. దాన్ని వాడుకొని ఎత్తయిన జైలు గోడను, దానికి కంచెగా బిగించి ఉండే హైఓల్టేజీ విద్యుత్ తీగలను దాటేశారు..

దావానలంలా వ్యాపించిన వార్త..

మరునాడు ఈవిషయాన్ని జైలు సిబ్బంది, అధికారులు గుర్తించారు.. ఈ వార్త దావానలంలా వ్యాపించింది. తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ పరిస్థితుల్లో తీవ్ర ఒత్తిళ్ల నడుమ రంగంలోకి దిగిన పోలీసులు పరారైన ఖైదీల ఆచూకీ కోసం వేట మొదలుపెట్టారు. కేవలం 24 గంటల వ్యవధిలో సైనిక్‌సింగ్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖ పట్నంలో ఉన్న గాజువాకలో పోలీసులు అరెస్టు చేయగలిగారు. ఇక రెండో ఖైదీ రాజేష్ యాదవ్ ఆచూకీ పోలీసులకు అంత ఈజీగా దొరకలేదు.. ఇతన్ని గాలించే బృందానికి ప్రస్తుతం ఘనపూర్ సీఐగా పనిచేస్తున్న నరేందర్(అప్పటి వరంగల్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్) నేతృత్వం వహించారు. ఈ టీమ్‌లో ఎస్‌ఐ సుబ్రహ్మణ్యం, హెడ్‌కానిస్టేబుళ్లు వీరస్వామి, శివకుమార్, కానిస్టేబుళ్లు మహేష్, రాజశేఖర్, రాజు ఉన్నారు.

నెలపాటు నిద్రాహారాలు మాని గాలింపు..

మరోవైపు.. ఆచూకీ దొరకకుండా తప్పించుకు తిరిగిన రాజేశ్ యాదవ్ వరంగల్ నుంచి సికింద్రాబాద్‌కు చేరుకున్నాడు. అక్కడ ఉంటున్న తన మిత్రుడి ఇంట్లో మూడురోజులు తలదాచుకున్నాడు. అక్కడి నుంచి బీహార్ రాష్ట్రం పాట్నా మీదుగా జహానాబాద్ జిల్లాలోని తన స్వగ్రామమైన సాహూబీగుకు చేరుకున్నాడు. బంధువుల ఇంట్లో ఆశ్రయం పొందాడు. పోలీసుల ప్రత్యేక బృందం దాదాపు నెలపాటు నిద్రాహారాలు మాని అనేక చోట్ల గాలించింది. అనుమానం వచ్చిన ప్రతీచోటికి వెళ్లింది. ప్రతీ ఇంటిని గాలించింది. ఊహూ! అస్సలు ఆచూకీ దొరకలేదు. ఏం చేయాలో పాలుపోని స్థితి! అప్పటికే పోలీసు ఉన్నతాధికారుల నుంచి ఒత్తిడి పెరగసాగింది.. పరారైన ఖైదీ ఆచూకీ గుర్తించలేకపోతున్నారంటూ ప్రసార మాధ్యమాల్లో వార్తలు వస్తూనే ఉన్నాయి.. ఈ క్లిష్ట తరుణంలోనూ ఆత్మస్థైర్యం కోల్పోకుండా రాజేష్‌యాదవ్‌ను గాలించసాగింది వరంగల్ పోలీస్ టీమ్.

తీగలాగితే డొంక కదిలింది..

గాలింపు క్రమంలో లభించిన ఒక చిన్న ఆధారం పోలీస్ టీమ్‌కు ఆశాకిరణంగా మారింది. తీగలాగితే డొంక కదిలింది. రాజేశ్ యాదవ్ ఎక్కడున్నాడనే దానిపై కచ్చితమైన సమాచారం లభించింది. దీంతో సీసీఎస్ ప్రత్యేక బృందం నవంబర్ 26న సాహూబీగి గ్రామానికి బయలుదేరింది. రెండు రోజుల ప్రయాణం తర్వాత జహానాబాద్ జిల్లాకు చేరుకొని, అక్కడి ఒక లాడ్జిని అద్దెకు తీసుకున్నారు. అందులో ఉంటూ రాజేశ్‌యాదవ్‌ను పట్టుకునేందుకు పకడ్బందీ వ్యూహాన్ని రచించారు.

వేషం మార్చుకొని.. కూలీల అవతారమెత్తి..

సీసీఎస్ బృందంలోని పోలీసులు కోడ్ భాషను ఎంచుకున్నారు. ఇద్దరిద్దరు ఒక్కో టీమ్‌గా విడిపోయారు. వేషం మార్చుకున్నారు.. రాజేశ్‌కు భార్యాపిల్లలంటే ఇష్టమని, వారిని, సొంతూరు సాహూబిగును విడిచి ఉండలేడని విచారణలో తెలుసుకున్నారు. ఓ ప్రైవేటు వాహనంలో సాహూబీగి గ్రామానికి చేరుకున్నారు. గ్రామంలో 4జీ సెల్‌టవర్ నిర్మాణానికి అనువైన స్థలం కోసం చూస్తున్నామంటూ ఊరంతా తిరిగారు. అలా ఆ గ్రామానికి వరుసగా 10 రోజులపాటు వెళ్లొచ్చారు.. సాహుబీగు గ్రామం ఒకప్పుడు కరుడుగట్టిన నేరస్తులకు నిలయమని తెలుసుకున్నారు. చివరికి రాజేశ్‌యాదవ్ గ్రామంలోని తన అత్తగారింట్లో తలదాచుకున్నట్టు గుర్తించారు. డిసెంబర్ 5న సాయంత్రం సీసీఎస్ పోలీసులు రాజేశ్ యాదవ్ అత్తగారింటి వద్ద మాటువేశారు. పోలీసుల్లో ఒకరు మెల్లిగా ఇంటి వద్దకు వెళ్లి తలుపుతట్టారు. రాజేశ్ యాదవ్ బావమరింది శంకర్ బయటకు వచ్చి హిందీలో 'కౌన్ చాహియే?(ఎవరు కావాలి?)' అని అడిగాడు. ఒక వ్యక్తి గురించి వచ్చామని ఆయన ఇల్లు దొరకడం లేదని మాటల్లో పెట్టి లోపలికి వెళ్లేందుకు పోలీసులు ప్రయత్నించగా శంకర్ అడ్డుకున్నాడు. పోలీసులు తనను పట్టుకునేందుకు వచ్చారని పసిగట్టిన రాజేశ్‌యాదవ్ ముఖానికి తలపాగా చుట్టుకొని బయటకొచ్చి, పరారయ్యే ప్రయత్నం చేశాడు. అనుమానం వచ్చిన పోలీసుల్లో ఒకరు రాజేశ్ ముఖానికి ఉన్న ముసుగును బలవంతంగా లాగేశాడు. వెంటనే సమీపంలో మాటువేసిన పోలీసులు రాజేశ్‌యాదవ్‌ను అదుపులోకి తీసుకున్నారు.

ప్రతిఘటించినా వెరవకుండా..

అదే సమయంలో స్థానికులు పోలీసులపై దాడికి యత్నించారు. అయినా బెదరకుండా రాజేశ్‌ను అక్కడి నుంచి స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మర్నాడు స్థానిక కోర్టులో హాజరుపరిచారు. డిసెంబర్ 9న వరంగల్‌కు తీసుకొచ్చారు. చొరవచూపిన విచారణ బృందాన్ని సీపీ అభినందించారు.

- మట్టెవాడ(వరంగల్)

పరిచయం

బి.బాబూరావు

ఏసీపీ క్రైం



పూర్తి పేరు : బొబ్బిళ్లపాటి బాబూరావు
హోదా : అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్(క్రైం), వరంగల్ పోలీస్ కమిషనరేట్
వయసు : 51
తల్లిదండ్రులు: డానియేల్, వజ్రమ్మ
భార్య : స్వర్ణకుమారి
స్వస్థలం : గోసవీడు, ఖమ్మం జిల్లా
చదువు : ఎంకాం, ఎంఏ(తెలుగు)
నచ్చిన ప్రదేశం : స్వగ్రామం గోసవీడు
ఇష్టపడే వంటకాలు: గోంగూర పచ్చడి, పప్పు, నెయ్యి
నచ్చిన నేత : ఎన్‌టీఆర్

ఎస్‌ఐ నుంచి ఏసీపీ స్థాయికి..

"బీఏ చదివి, సివిల్స్ రాయాలనుకున్నా.. కానీ అనుకున్నది ఒక్కటి.. అయ్యిందొక్కటి. అప్పట్లో ప్రభుత్వ కాలేజీలో ఇంటర్ గ్రూప్‌లో మార్కుల మెరిట్‌పై బీఏలో సీటొచ్చేది. కానీ నాకు బీఏకు బదులు బీకాంలో సీటు వచ్చింది. దీనితో బీకాం పూర్తి చేసిన తర్వాత ఎంకాం చేశాను. ఆ తర్వాత 1991లో ఎస్‌ఐ ఎగ్జామ్స్ రాశాను. ఎంప్లాయిమెంట్ న్యూస్ వీక్లీలో ఆ రిజల్ట్ చూసుకున్నాను. కానీ రిజర్వేషన్ కేటగిరీలో నా నెంబర్ కనిపించలేదు. దీంతో ఎంతో బాధపడ్డాను. రిజల్టును మరింత పరిశీలనగా చూడగా ఓపెన్ కేటగిరీలో రెండో నెంబర్ ఉండడం ఆశ్చర్యంతో పాటు ఆనందం కలిగించింది. అలా సివిల్స్‌వైపు వెళ్లాల్సిన నేను పోలీసు శాఖలోకి అడుగుపెట్టాను. 1991లో ఎస్‌ఐగా తొలి పోస్టింగ్ చేర్యాలలో వచ్చింది. ధర్మసాగర్, సుబేదారి పోలీసు స్టేషన్లలో పనిచేశాను. 2009లో సీఐగా పదోన్నతి వచ్చింది. సీఐడీ విభాగంలోనూ పనిచేశాను. కాజీపేట సీఐగా, రైల్వే శాఖలో సీఐగానూ సేవలు అందించాను. 2017లో ఏసీపీగా ప్రమోషన్ వచ్చింది. ప్రస్తుతం వరంగల్ ఏసీపీ (క్రైం)గా పని చేస్తున్నాను."

- మట్టెవాడ

హలో పోలీస్

వరంగల్ కమిషనరేట్ పరిధిలోని క్రైం విభాగం పోలీసు అధికారుల ఫోన్ నెంబర్లు

పేరు	క్యాడర్	ఫోన్ నంబర్
బి.బాబూరావు	ఏసీపీ క్రైం	94910 89112
పి.డేవిడ్‌రాజు	ఇన్‌స్పెక్టర్	94910 89118
బి.వి.ఎస్.రావు	ఎస్‌ఐ	94934 32891
వి.రాజేందర్	ఎస్‌ఐ	98494 76225
ఎండి.హన్నాన్	ఎస్‌ఐ	88865 17564
ఎండీ.సాదుల్లాబాబా	ఎస్‌ఐ	94407 95350
ఎం.రాజు	ఎస్‌ఐ	90307 59158
పి.నర్సింగ్	ఎస్‌ఐ	94903 81143

'లా' పాయింట్...



ఐపీసీ 379

భారత శిక్షాస్మృతి పొందుపర్చిన చట్టమిది. ఉద్దేశ పూర్వకంగా ఎవరి వద్ద నుంచి చరాస్తి, విలువైన వస్తువులను అనుమతి లేకుండా తీసుకుంటే దొంగతనంగా పరిగణిస్తారు. ఇది ఐపీసీ 379 సెక్షన్ పరిధిలోకి వస్తుంది. దొంగతనం చేయాలన్న భావన కలిగి ఉండడం ఈ సెక్షన్‌లో ప్రధానంగా పరిగణిస్తారు. ఈ సెక్షన్ కింద నిందితులకు 3 సంవత్సరాల జైలుశిక్ష లేదా జరిమానా విధిస్తుంది.

- వరంగల్ లీగల్

2కే రన్ యువతకు ప్రేరణ కావాలి

ఎస్పీ కోటిరెడ్డి

గూడూరు, జనవరి 4 : పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గూడూరులో గురువారం ఉదయం నిర్వహించిన 2కే రన్‌లో యువకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల నుంచి యువకులు పెద్దసంఖ్యలో హాజరుకాగా ముందుగా గూడూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి మాట్లాడారు. త్వరలో 14 వేల పోలీస్ ఉద్యోగాలకు రిక్రూట్‌మెంట్ జరగనున్నదని, ఉద్యోగాలకు ప్రయత్నించే యువతకు ప్రేరణ ఇవ్వడానికి 2కే రన్ నిర్వహిస్తున్నామన్నారు. ఆర్థికంగా లేని అభ్యర్థులు వేల రూపాయలు వెచ్చించి శిక్షణ తీసుకోవడం ఇబ్బందిగా మారుతుందని భావించి జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఒక్కో అభ్యర్థి శిక్షణకు రూ.25 వేల నుంచి రూ.30 వేలు వెచ్చించాల్సి వస్తుందని, ఈ ఖర్చును పోలీస్ శాఖ భరించి హైదరాబాద్ నుంచి నిష్ణాతులైన వారితో పోలీస్ పోటీ పరీక్షలకు కోచింగ్ ఇప్పిస్తామని ఎస్పీ అన్నారు. గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల నుంచి సుమారు 50 మంది సెలక్టు కావాలని ఎస్పీ ఆకాక్షించారు.

అనంతనం 2కే రన్‌ను జేసీ దామోదర్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. 2కే రన్‌లో ఎస్పీ కోటిరెడ్డి స్వయంగా పాల్గొనగా వివిధ శాఖల అధికారులు కూడా పాల్గొన్నారు. గూడూరు నుంచి బ్రాహ్మణపల్లి గ్రామం వరకు 2కే రన్ కొనసాగింది. బ్రాహ్మణపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మొదటి ముగ్గురు విజేతలకు రూ.2500, రూ.1500, రూ.1000 చొప్పున నగదు, మరో ఏడుగురికి ప్రోత్సాహకంగా షీల్డ్‌లను ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. గూడూరు పోలీసుల పక్షాన సీఐ బి.రమేష్ ఎస్పీ కోటిరెడ్డిని శాలువాతో సన్మానించి మెమెంటో అందజేశారు. అంతేకాకుండా 2కే రన్‌లో పాల్గొన్న ఎంపీపీ చెల్పూరి వెంకన్నతో పాటు వివిధ శాఖల అధికారులకు ఎస్పీ చేతుల మీదుగా షీల్డ్‌లను అందజేశారు. కార్యక్రమంలో జేసీ దామోదర్‌రెడ్డి, సీఐ బి.రమేష్, తహసీల్దార్ ఎంఎ.రాజు, ఎంపీడీవో బి. సురేందర్‌నాయక్, ఎంపీపీ చెల్పూరి వెంకన్న, ఎస్సైలు ఎస్కే. యాసిన్, టి. రామారావు, సతీష్, రేంజర్ రాజయ్య, ఎంఈవో చీర భిక్షపతి, ఏవో అల్లె రాకేష్, డాక్టర్ అంబాల అంబరీష్, దేషిడి మన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



బ్రాహ్మణపల్లిలో విజేతలతో ఎస్పీ కోటిరెడ్డి, జేసీ దామోదర్‌రెడ్డి తదితరులు

సిలిండర్ వాల్వ్ లీకై మంటలు

కేసముద్రం, జనవరి 4 : మండలంలోని కాట్రపల్లి గ్రామంలో గుడ్ల వెంకన్న ఇంట్లో బుధవారం రాత్రి గ్యాస్ సిలిండర్ వాల్వ్ లీక్ కావడంతో మంటలు చెలరేగాయి. రాత్రి వంట చేసేందుకు ప్రయత్నించగా మంట తక్కువగా వస్తుండడంతో రెగ్యులెటర్‌ను వెంకన్న తొలగించాడు. ఆ వెంటనే సిలిండర్ నుంచి గ్యాస్ లీకవుతుండడంతో అప్రమత్తమై వంట గదిని వదిలి బయటకు వచ్చాడు. కొద్ది క్షణాల్లోనే మంటలు అంటుకోవడంతో వంట గదిలోని కొన్ని దుస్తులు అంటుకున్నాయి. సిలిండర్‌లో గ్యాస్ అయిపోయేంత వరకు మంట మండి ఆరిపోయింది. సిలిండర్ పేలుతుందేమోనని గ్రామస్థులు తీవ్ర ఆందోళన చెందారు. గురువారం ఉదయం హెచ్‌పీ గ్యాస్ సిబ్బంది కొత్త గ్యాస్ సిలిండర్‌ను బాధితుడికి అందజేశారు.

నాలుగు క్వింటాళ్ల బెల్లం పట్టివేత

కేసముద్రం, జనవరి 4 : కేసముద్రం మండలం ధన్నసరి శివారు బిచ్యాతండా సమీపంలోని పొలాల్లో 400 కిలోల బెల్లం, 20 కిలోల పటికను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. స్టేషన్ కేసముద్రం బడితండాకు చెందిన బాదావత్ సురేష్, నాగు, మరో మహిళ వద్ద నుంచి ఈ బెల్లం, పటికను స్వాధీ నం చేసుకుని నిందితులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

చలిమంటలో పడిన సెల్ బ్యాటరీ

పేలుడుకు ఏడుగురికి గాయాలు



మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు

కేసముద్రం, జనవరి 4 : చలిమంటలో సెల్‌ఫోన్ బ్యాటరీని పొరపాటున వేయడంతో అది పేలి ఏడుగురు గాయపడిన సంఘటన గురువారం తెల్లవారుజామున కేసముద్రం మండలం అన్నారం శివారు ధర్మారంతండాలో చోటు చేసుకుంది. తండాకు చెందిన కొందరు తెల్లవారుజామున చలికాగేందుకు చెత్తాచెదారాన్ని పోగేసి మంటను అంటించారు. అదే సమయంలో పిల్లలు మంట మరింత వచ్చేందుకు సమీపంలోనే ఉన్న పాతబస్తాను తీసుకువచ్చి మంటల్లో వేశారు. అయితే అంతకుముందే ఆ బస్తాలో పాడైపోయిన సెల్‌ఫోన్ బ్యాటరీ ఉన్న విషయం బాధితులకు తెలియదు. కొద్దిసేపటికే బ్యాటరీ పేలడంతో మంటకు దగ్గర్లో ఉన్న గుగులోత్ రమేష్, హచ్చి, బాలుడు చరణ్‌లకు తీవ్ర గాయాలు కాగా గుగులోత్ ప్రకాశ్, బానోత్ బద్రి, కైక, దీపికలకు స్వల్ప గాయాలయ్యాయి. 108లో క్షతగాత్రులను జిల్లా ఆస్పత్రికి తరలించారు. స్వల్ప గాయాలైన నలుగురు బాధితులకు చికిత్స చేసి ఇంటికి పంపించారు. తీవ్రగాయాలైన ముగ్గురు బాధితులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.



రెల్వే మంత్రి పీయూష్ గోయల్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎంపీ సీతారాంనాయక్

రెల్వే మంత్రిని కలిసిన ఎంపీ సీతారాంనాయక్

మహబూబాబాద్ టౌన్, జనవరి 04 : మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని స్టేషన్లలో పలు రైళ్లకు హాల్టింగ్ సౌకర్యం కల్పించాలని ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్ విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీలో గురువారం రైల్వే మంత్రి పీయూష్‌గోయల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎంపీ సీతారాంనాయక్ మానుకోట విలేకరులతో ఫోన్‌లో మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో రప్తిసాగర్, జీటీ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టింగ్ సౌకర్యం కల్పించాలని కోరినట్లు తెలిపారు. వీటికి తోడు కేసముద్రంలో షిర్డీ ఎక్స్‌ప్రెస్, ఈస్ట్‌కోస్ట్, కొల్హాపూర్, నెక్కొండలో ఇంటర్‌సిటీ, కొల్హాపూర్, డోర్నకల్‌లో ఈస్ట్‌కోస్ట్, పద్మావతి రైళ్లకు హాల్టింగ్ కల్పించాలని మంత్రిని కోరినట్లు ఎంపీ చెప్పారు. ప్రజా అభ్యున్నతే ధ్యేయంగా సీఎం కేసీఆర్ మార్గదర్శకంలో తాము పని చేస్తున్నట్లు చెప్పారు.

80 సబ్సిడీ గొర్రెల పట్టివేత

మరిపెడ, జనవరి4 : 80 సబ్సిడీ గొర్రెలను మరిపెడ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పక్క సమాచారంతో గురువారం రాత్రి మండలంలోని తాళ్లవూకల్ గ్రామంలో గొర్రెలను పట్టుకున్నారు. ఎస్సై ప్రసాదరావు తెలిపిన వివరాల ప్రకారం... జిల్లా కేంద్రం శివారు పర్వతగిరి, చుట్టు పక్కల గ్రామాల నుంచి 80 గొర్రెలను తాళ్లవూకల్ గ్రామానికి చెందిన బోయిన వెంకన్న కొనుక్కుని రెండు వ్యాన్‌లలో తరలించారన్నారు. కాగా గొర్రెలు, వ్యాన్‌లను స్వాధీనం చేసుకున్నామన్నారు. సబ్సిడీ గొర్రెలను విక్రయించినా, అక్రమంగా తరలించినా కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.



స్వాధీనం చేసుకున్న సబ్సిడీ గొర్రెలతో ఎస్సై ప్రసాదరావు

కులాంతర వివాహాలు చేసుకుంటే సర్కారు ప్రోత్సాహం

▸▸ పేదల అభ్యున్నతే సీఎం కేసీఆర్ లక్ష్యం ▸▸ మానుకోట ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ▸▸ 15 జంటలకు చెక్కుల పంపిణీ



కులాంతర వివాహాలను చేసుకున్న జంటలకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

మహబూబాబాద్ టౌన్, జనవరి 4 : కులాంతర వివాహాలు చేసుకున్న దంపతులకు తెలంగాణ సర్కార్ ప్రోత్సాహన్ని అందిస్తోందని మానుకోట ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో జంటకు రూ.50 వేలను అందించిందన్నారు. పట్టణంలో 15 జంటలకు రూ. 7.50 లక్షల చెక్‌లను గురువారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మేజర్‌లుగా ఉండి ప్రేమ వివాహాలు చేసుకున్న యువత ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ప్రభుత్వం ప్రోత్సాహాన్నిస్తోందని చెప్పారు.

రాష్ట్రంలో అన్ని వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని చెప్పారు. 14 సంవత్సరాలు పోరాడి స్వరాష్ట్రాన్ని సాధించిన ముఖ్యమంత్రి బంగారు తెలంగాణ నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. నాలుగున్నర కోట్ల ప్రజల అభ్యున్నతే తెలంగాణ సర్కార్ లక్ష్యమని చెప్పారు. కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమాభివృద్ధి జిల్లా అధికారి రావురి రాజు, టీఆర్ఎస్ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ మార్నేని వెంకన్న, వార్డు కౌన్సిలర్ ఎమ్డీ. ఫరీద్, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కామ సంజీవరావు, అర్బన్ అధ్యక్షుడు తప్పెట్ల వీరన్న పాల్గొన్నారు.

మహబూబాబాద్

'కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేయాలి'

కేసముద్రం, జనవరి 4 : కేసముద్రంలో కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి కూలీలను ఆదుకోవాలని టీమాస్ జిల్లా కన్వీనర్ గునిగంటి రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేసముద్రంలో జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్కెట్ పరిధిలోని అనేక మిల్లులు, ట్రేడింగ్ కంపెనీలు మూతపడి కార్మికులు ప్రత్యామ్నాయ ఉపాధి లేక వేరే ప్రాంతాలకు వలస వెళ్తున్నారన్నారు. కార్యక్రమంలో మొగిళి, శ్రీశైలం, జయరాజ్, సావిత్రమ్మ, వెంకన్న, మంగమ్మ, విజయలక్ష్మి, యశోద, కమలమ్మ, కవిత, బద్రి పాల్గొన్నారు.

తండాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్



రామోజీతండాలో సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

నెల్లికుదురు, జనవరి 4 : తండాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు. మండలంలోని మదనతుర్తి శివారు పిన్యాతండ, వస్త్రాంతండ, రామోజీ తండ, భగ్నతండాలలో గురువారం తండాబాట కార్యక్రమం నిర్వహించారు. తండాలలోని సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు తండాలను పటించుకోలేదన్నారు పీడబ్ల్యూడీ రోడ్ నుంచి పిన్యాతండ, రామోజీ తండాలకు రూ.2 కోట్లతో బీటీ రోడ్డు పనులు చేపట్టినట్లు తెలిపారు. రూ. 2 కోట్లతో వస్త్రాం తండాకు బీటీ రోడ్డు వేసినట్లు తెలిపారు. గిరిజన ఎమ్మెల్యే, ఎంపీలతో సీఎం కేసీఆర్ సమావేశం నిర్వహించి తండాల సమస్యల పై అధ్యయనం చేశారని, నిధులు విడుదల చేసి అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. రైతులకు 24 గంటల విద్యుత్ అందించిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రైతులకు ఎకరానికి రూ.4 వేలు ఇవ్వడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. తండావాసులకు ఉచితంగా విద్యుత్ మీటర్లు ఇచ్చి విద్యు త్ సరఫరా చేస్తోందన్నారు. ప్రతీ ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకొని ఆత్మగౌరవం కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో నెల్లికుదురు సర్పంచ్ కస్తూరి శ్రీను, మధనతుర్తి మాజీ సర్పంచ్ వలబోజు వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ శంకర్, మండలాధ్యక్షుడు బిక్కునాయక్, మార్కెట్ వైస్‌చైర్మన్ జిలుకర యాలాద్రి, గోగుల మల్లయ్య, ఆకుల జగ్గయ్య, యాదగిరిరెడ్డి, రజితారెడ్డి, మార్నేని వెంకన్న, దేవోజీ, మాన్‌సింగ్, పరిపాటి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



గూడూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న ఆదివాసీ మహిళలు

తహసీల్దార్ కార్యాలయ ముట్టడికి యత్నం

ఆదివాసీ మహిళలను అడ్డుకున్న పోలీసులు ▸▸ తహసీల్దార్ ఎదుట బైండోవర్

గూడూరు, జనవరి 4 : ఏజెన్సీలో ఆదివాసీలు, లంబాడాల నడుమ రగిలిన చిచ్చును ఆర్పడానికి పోలీసులు ఎంత ప్రయత్నిస్తున్నా ఏదో రకంగా ఆందోళ నలు కొనసాగుతున్నాయి. గూడూరు తహసీల్దార్ కార్యాలయం ముట్టడికి గురువారం ఆదివాసీ మహిళలు ప్రయత్నించగా ముందుగా సమాచారం అందుకున్న ఎస్సై ఎస్కే యాసిన్ సిబ్బందితో కలిసి అడ్డుకున్నారు. మధ్యాహ్నం సుమారు 20 మంది ఆదివాసీ మహిళలు కార్యాలయం వద్దకు చేరుకుంటున్న సమయంలో పోలీసులు అడ్డుకున్నారు. తాము శాంతియుతంగా ధర్నా చేస్తామని మహిళలు చెప్పగా గూడూరులో 144 సెక్షన్ అమలులో ఉన్నదని, ఎలాంటి ఆందోళనలకు అనుమతి లేదని ఎస్సై అన్నారు. కొద్దిసేపు మహిళలు కార్యాలయం ఎదుట ఉండడంతో పోలీసులు వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించి సంతకాలు తీసుకున్న అనంతరం తహసీల్దార్ రాజు ఎదుట బైండోవర్ చేశారు.

టీపీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న టీ పీఆర్టీయూ నాయకులు

గూడూరు, జనవరి 4 : టీపీఆర్టీయూ నూతన సంవత్సరం క్యాలెండర్లు, డైరీలను గురువారం ఎమ్మార్సీ కార్యాలయంలో తహసీల్దార్ ఎంఏ. రాజు, ఎంఈవో చీర భిక్షపతి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాజు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పద ని, విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత వారిపై ఉందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు చింత బాలయ్య, లూనావత్ బాలోజీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.మహేందర్‌రెడ్డి, హెచ్‌ఎం సారయ్య, ఎల్. మహేందర్‌రెడ్డి, జె. వెంకన్న, బి. రేణుక, వేణు, నారాయణ, అంజన్‌కుమార్, శంభయ్య, కుమారస్వామి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పీఆర్టీయూ ఆధ్వర్యంలో...



కేసముద్రంలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు, ప్రజాప్రతినిధులు

కేసముద్రం, జనవరి 4 : కేసముద్రంలో పీఆర్టీయూ కాలెండర్‌ను గురువారం ఎంపీపీ కదిరె రాధిక, పరీక్షల బోర్డు జిల్లా కార్యదర్శి నల్ల లింగయ్య, ఎంఈవో నర్సింహారావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బిల్లిపెల్లి లక్ష్మారెడ్డిలు ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బీరం జనార్దన్‌రెడ్డి, గజ్జెల విజయ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శులు సోమాని, మార్కండేయ శ్రీధర్, పత్తి వీరస్వామి, శ్రీనివాసాచారి, విజయ్‌కుమార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'నైనాలను ఓడీఎఫ్ గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి'

నెల్లికుదురు, జనవరి 2 : నెల్లికుదురు మండలం నైనాలను ఓడీఎఫ్ గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషిచేయనున్నట్లు సర్పంచ్ ఆకుల సాయిలు తెలిపారు. స్వచ్ఛభారత్ మిషన్ ఆధ్వర్యంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి నిధులు విడుదల చేస్తుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఏర్పుల ఉపేందర్, సాక్షరభారత్ కోఆర్డినేటర్ నర్సింహాచారి, బొడ్డు అశోక్, కొండపల్లి స్మిత, తోట వీరమ్మ, దండెంపల్లి యాకలక్ష్మి, యాసం లక్ష్మి, లేగల శోభన్, హెచ్ అశోక్, లక్ష్మీనర్సమ్మ, హైమ, శివలింగేశ్వరమ్మ, శోభ, వెంకటమ్మ పాల్గొన్నారు.

అవయవదానం.. మరొకరికి ప్రాణదానం

సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్



అవయవదాన అవగాహన సదస్సులో మాట్లాడుతున్న శ్రావణ్‌కుమార్

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జనవరి 4 : మరణించిన వారి అవయవాలను దానం చేయటం ద్వారా ఆరిపోయే ప్రాణాలకు ఆయుష్షను పోయవచ్చని తెలంగాణ నేత్ర అవయవ శరీర అవయవ దాతల సంఘం రాష్ట్ర అధ్యక్షులు టి. శ్రవణ్‌కుమార్ అన్నారు. మహబూబాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన శరీర అవయవదాన అవగాహన సదస్సు ప్రిన్సిపాల్ వీరేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా హాజరైన శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ... ఆరిపోయే ప్రాణాలకు వెలుగును, నేత్ర దానంతో నలుగురి అందుల్లో చూపును, దేహ దానంతో భావివైద్యుల పరిశోధనలకు ఉపయోగపడవచ్చునన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రాజు సారథ్యంలో 22 మంది నేత్ర, శరీర, అవయవదానంకై అంగీకారపత్రాలను సంఘ బాధ్యులకు అందచేశారు. అందజేసిన వారిలో మైల చంద్రమౌళి, శోభ, నరేష్, విద్యార్థులు లావణ్య, శ్రావణి, సింధు, అనూష, కల్యాణి, కార్తీ, రత్నసాగర్, మహేష్, రామకృష్ణ, సాగర్, భరత్, సందీప్, సైదులు, నవీన్, వేణుకుమార్, దుర్గప్రసాద్, అంజిత్, సందీప్, రాజులు ఉన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పరికిపండ్ల అశోక్, పండిత్ జగదీష్ శర్మ, రాజుపతి తివారి, అధ్యాపకులు వెంకట్, నాగిరెడ్డి, మీనయ్య, అశోక్, రాజేందర్ పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధిలో ఎస్సెమ్సీల పాత్ర కీలకం

▸▸ ఎంపీపీ కదిరె రాధిక

కేసముద్రం, జనవరి 4 : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ(ఎస్ఎంసీ)ల పాత్ర ఎంతో కీలకమని ఎంపీపీ కదిరె రాధిక అన్నారు. కేసముద్రంలో గురువారం ఎంఈవో బోనగిరి నర్సింహారావు అధ్యక్ష తన ఎస్సెమ్సీ చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైస్ చైర్మన్లు, సభ్యులకు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి అభివృద్ధి పని కోసం ఎస్సెమ్సీ తీర్మానం తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు. పాఠశాల ఆవాస ప్రాంతాల్లోని ప్రజాప్రతినిధులను అభివృద్ధి కార్యక్రమాలకు ఆహ్వానించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు డాక్టర్ అల్లం రమ, ఊకంటి యాకూబ్‌రెడ్డి, పరిశీలకులు బి.కుమారస్వామి, ఆర్‌పీలు కె.జగన్మోహన్‌రెడ్డి, ఆర్.మల్లిఖార్జున్, పరీక్షల బోర్డు జిల్లా కార్యదర్శి నల్ల లింగయ్య, హెచ్‌ఎం ఎం. విజయసుశీల, ఎంఐఎస్ కోఆర్డినేటర్ షేక్ ఖాదర్, భిక్షపతి, వెంకటరమణ, ఉపేందర్ పాల్గొన్నారు.



కేసముద్రంలో ఎస్సెమ్సీల శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న ఎంపీపీ రాధిక



ఏఎస్సైగా పదోన్నతి పొందిన వెంకటేశ్వర్లును అభినందిస్తున్న సీఐ, ఎస్సైలు

హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లుకు ఏఎస్సైగా పదోన్నతి

గూడూరు, జనవరి 4 : గూడూరు పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు ఏఎస్సైగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా గురువారం పోలీస్‌స్టేషన్‌లో సీఐ బి. రమేష్, ఎస్సై ఎస్కే యాసిన్ వెంకటేశ్వర్లుకు బొకే అందించి అభినందించారు. కష్టపడి పనిచేస్తే ప్రమోషన్లు వస్తాయని, వెంకటేశ్వర్లు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సీఐ, ఎస్సై అన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమేష్ ఉన్నారు.

తొర్రూరు

రోడ్డు పనుల పరిశీలన

తొర్రూరు: పట్టణ కేంద్రం నుంచి అన్నారం వైపు చేపట్టిన డబుల్ బీటీ రోడ్డు పనులను గురువారం క్వాలిటీ కంట్రోల్ అధికారులు పరిశీలించారు. క్వాలిటీ కంట్రోల్ ఈఎన్‌సీ ఎం.లింగయ్య మాట్లాడుతూ రోడ్డు శాంపిల్స్ సేకరించడం జరిగిందన్నారు. ల్యాబ్ టెస్టు అనంతరం నాణ్యతను నిర్ధారించనున్నట్లు తెలిపారు. రోడ్ల నిర్మాణ సమయంలో అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ ఎస్ఈ సీహెచ్. ఉపేందర్, ఈఈ పి.సుభాష్‌చంద్ర గౌడ్, ఆర్అండ్‌బీ ఈఈ బి.రాజేందర్‌నాయక్, డీఈ రవీంద్రనాయక్, ఏఈఈ సీహెచ్ చేతన్ పాల్గొన్నారు.

ఘనంగా ఎన్ ఆర్ఐ జన్మదిన వేడుకలు

తొర్రూరు, జనవరి 4: మండలంలోని చెర్లపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం ఎన్ఆర్ఐ అనుమాండ్ల రాజేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొర్రూరు డీఎస్పీ జి.రాజారత్నం ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధితో పాటు గ్రామ అభివృద్ధి మండల కేంద్రంలో పీహెచ్‌సీ అభివృద్ధి కోసం రాజేందర్‌రెడ్డి చొరవ మరువలేనిదన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సింగారపు ముత్తయ్య, ఎంపీసీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్‌రెడ్డి, తహసీల్దార్ వెంకట్ రెడ్డి, ఎంఈవో బుచ్చయ్య, డాక్టర్ వెంకట్, తండా ప్రభాకర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో కందిచేను దగ్ధం

చిన్నగూడూరు, జనవరి 04 : చిన్నగూడూరులో ఈదురు గాలులతో హైవోల్టే విద్యుత్‌వైర్ల మధ్య షార్ట్‌సర్క్యూట్‌కు గురై చెలరేగిన మంటలు కింద ఉన్న కందిచేనుపై పడటంతో చేతికందిన కంది పంట దగ్ధమైంది. రూ.50వేల ఆర్థిక నష్టం వాటిల్లినట్లు రైతులు కంచనపల్లి లలిత, మద్దెల వెంకటలక్ష్మి, బాబులు వాపోయారు.

'పీఏసీఎస్‌లో 5,157 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు'

దంతాలపల్లి, జనవరి4: ఖరీఫ్‌లో పీఏసీఎస్ కొనుగోలు కేంద్రంలో 5,157 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు పీఏసీఎస్ చైర్మన్ మైదం దేవేందర్ తెలిపారు. ఏ రకం కింద 973.60 క్వింటాళ్లు, సీ రకం కింద 4183.60క్వింటాళ్లు కొనుగోలు చేశామన్నారు. మద్దతు ధరతో ధాన్యంను కొనుగోలు చేశామన్నారు. మొత్తం పీఏసీఎస్ ఆధ్వర్యంలో రూ.81లక్షల 51వేల 268 రూపాయలు రైతుల ఖాతాలో జమ చేశామన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, సీఈవో యాదగిరి పాల్గొన్నారు.

'ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి'

మరిపెడ, జనవరి4: సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై కఠిన చర్యలుంటాయని ఇన్‌చార్జి ఎంఈవో వంగ వీరాంజని అన్నారు. గురువారం మండలంలోని గాలివారిగూడెం యూపీఎస్ పాఠశాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం గుగులోతు వెంకన్న, ఉపాధ్యాయులు నూనావత్ రాందాస్, లింగాల మహేష్‌గౌడ్, గుగులోతు బాలు పాల్గొన్నారు.

'మరుగుదొడ్లు నిర్మించుకోవాలి'

దంతాలపల్లి, జనవరి4: గ్రామాల్లో మరుగు దొడ్ల నిర్మాణాలు చేపట్టకుంటే ప్రభుత్వం ఇస్తున్న ఆసరా పింఛన్లు కట్ చేస్తామని ఎంపీడీవో గవర్రాజు హెచ్చరించారు. గురువారం ఆయన ఆధ్వర్యంలో మండలంలోని రామానుజపురం, కుమ్మరికుంట్ల, నిదానపురం గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్, ఫీల్డ్‌అసిస్టెంట్ వెంకన్న, సర్పంచులు వినోద అశోక్, రమేష్‌రెడ్డి, ఉపసర్పంచ్ పెండ్యాల రాంనర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక పద్ధతిలో పసుపు సాగు మేలు

జయ్యారంలో పంటక్షేత్ర సందర్శనలో శాస్త్రవేత్తలు

చిన్నగూడూరు, జనవరి 4: పసుపుసాగులో ఆధునిక పద్ధతులు పాటిస్తూ అధిక దిగుబడి పొందిన జయ్యారం యువ రైతులు వల్లూరి చెన్నారెడ్డి, ప్రదీప్ రెడ్డిల పసుపు పంట క్షేత్రాన్ని గురువారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో పలు జిల్లాల రైతులు, శాస్త్రవేత్తలు పంట క్షేత్ర పరిశీలన చేశారు. చిన్నగూడూరు మండలం జయ్యారం గ్రామంలో జరిగిన పంట క్షేత్ర పరిశీలనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర మిర్చి, పసుపు బోర్డు డిడి లింగప్ప, కృషి విజ్ఞాన కేంద్రం మల్యాల సీనియర్ సైంటిస్టు సరళకుమారి, శాస్త్రవేత్తలు సునీల్, రాములు మ్యులు సాగు పద్ధతులను రైతు చెన్నారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ ఆధునిక పద్ధతులపై అవగాహన పెంచుకుని పంటలు సాగు చేస్తే అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. పసుపు సాగులో స్వల్పకాలిక వంగడాల సేద్యంతో తొమ్మిది నెలల కాలంలో నాణ్యమైన పసుపు దిగుమతి చేసుకోవచ్చన్నారు. ఈ రకం పసుపు సాగులో మొక్కకు 2కేజీల వరకు పసుపు కొమ్ములు వస్తాయని దీంతో పాటు వాటిలో కుర్కిమిన్‌శాతం ఎక్కువగా ఉండటం మూలాన అధిక ధరలకు విక్రయించుకోవచ్చన్నారు. పీటీఎస్-10, ప్రగతి ఏసీసీ-48, రాజేంద్ర సోనాలి రకం పంటలు ఏడు నెలల కాలంలో ఎకరాకు 200క్వింటాల పైచిలుకు దిగుబడి పొందవచ్చన్నారు. ఈ పంట సాగులో దుంతమచ్చ, ఆకుపచ్చ తెగుళ్ల వ్యాప్తి చెందవన్నారు. రైతులకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడితో లబ్ధి పొందవచ్చన్నారు.



పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తల బృందం

సేంద్రియ ఎరువులతోనే...

- చెన్నారెడ్డి, పసుపు రైతు

సేంద్రియ ఎరువుల వినియోగం ద్వారానే తాను పసుపు సాగులో అధిక దిగుబడి పొందుతున్నానని యువ రైతు వల్లూరి చెన్నారెడ్డి వెల్లడించారు. రైతులు అధిక దిగుబడి కోసం రసాయనిక ఎరువుల వినియోగంతో ఆర్థికంగా దెబ్బతింటున్నారన్నారు. ఆధునిక సాగులో మెళకువలు పాటించగలిగితే రైతులు ఆర్థిక ఇబ్బందులు తొలగుతాయన్నారు. తాను రూ.80వేలు పెట్టుబడితో 400 క్వింటాల దిగుమతి పొందినట్లు చెప్పారు. వీటిలో విత్తనం కోసం విక్రయిస్తే రూ.12లక్షలు, ఉడకబెట్టి ఆరబెట్టిన విక్రయిస్తే రూ.8లక్షలు గిట్టుబాటు అవుతుందన్నారు. కార్యక్రమంలో తొర్రూర్ ఏడీఏ గౌస్ హైదర్, హార్టికల్చర్ అధికారి రాకేష్, ఆత్మ చైర్మన్ వల్లూరి క్రిష్ణరెడ్డి, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు రమేష్, సుహాసిని, వల్లూరి వెంకటరెడ్డి, గోపాల్ రెడ్డితో పాటు రైతులు పాల్గొన్నారు.

'నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి'

నర్సింహులపేట, జనవరి 4: నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని పెద్దనాగారం గ్రామంలో నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతు బొబ్బ అశోక్‌రెడ్డి మిర్చి పంటను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 25 మంది రైతులు 30 ఎకరాలల్లో కిస్నెర రకం విత్తనాలతో రైతులు నష్టపోయారన్నారు. ఎకరానికి లక్ష చొప్పున బాధిత రైతులకు నష్టపరిహారం మంజూరు చేసి నకిలీ విత్తనాలు సరఫరా చేసిన కంపెనీల లైసెన్సు రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, ఆకుల సాయిలు, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు పి యాకయ్య, బీకూ పాల్గొన్నారు.

'గీత కార్మిక సమస్యలను పరిష్కరించాలి'

దంతాలపల్లి, జనవరి4: గీత కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ గురువారం మండల కేంద్రంలో ఆసంఘం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గునిగంటిమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వం రకాల మాఫీతో పాటు వివిధ పథకాలను వర్తింపచేయాలన్నారు. ప్రమాదవశాత్తు మృతి చెందిన కుటుంబాలకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేసియా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గండి వెంకటనారాయణగౌడ్, నాయకులు కొత్త అంతయ్య, కొమురెల్లి, రామేష్, బుర్ర రవి, చెవుగాని ఉమేష్, లింగమూర్తి పాల్గొన్నారు.

'పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలి'

మరిపెడ, జనవరి 4: సీపీఎస్‌ను తక్షణమే రద్దు చేసి.పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ తూపురాణి సీతారాం అన్నారు. గురువారం మరిపెడ విద్యా వనరుల కేంద్రంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డు పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్, త్రిపుర, కేరళలలో పాత పెన్షన్ విధానమే కొనసాగుతోందన్నారు. సమావేశంలో గాదె అశోక్‌రెడ్డి, రఘునాథ్‌శర్మ, జీ వీర య్య, కొమురయ్య, ప్రసాద్, లక్ష్మయ్య, నాగయ్య, ఇద్దయ్య, రంగయ్య, మధార్‌సాహెబల్ పాల్గొన్నారు.

'సబ్సిడీ గొర్రెలను సద్వినియోగం చేసుకోవాలి'

పెద్దవంగర, జనవరి4: సబ్సిడీ గొర్రెలను సద్వినియోగం చేసుకోవాలని జీఎంపీఎస్ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్ గురువారం అన్నారు. మండలంలోని పోచంపెల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గొల్ల, కురుమ ఆర్థికాభివృద్ధికి గాను ప్రభుత్వం సబ్సిడీపై అందించిన గొర్రెలను పెంచి ఆర్థికంగా అభివృద్ధి చెందలన్నారు. గొర్రెలకు వచ్చే సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి పశువైద్యులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో రాసాల సమ్మయ్య, కాసాని హరీష్ యాదవ్, సమ్మయ్య, కుమారస్వామి, కుమార్,వెంకన్న పాల్గొన్నారు.

'గ్రామాల్లో ప్రజల సమస్యలను పరిష్కరించాలి'

మరిపెడ, జనవరి 4: గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని టీ- మాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకుడు అల్వాల వీరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు బాణాల రాజన్నలు డిమాండ్ చేశారు. మండలంలోని తాళ్లఊకల్, గిరిపురం గ్రామాల్లో టీ-మాస్ బృందం పర్యటించింది.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు నిర్మించినప్పటికి లబ్దిదారులకు బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామాల్లో దళిత, గిరిజనులకు మూడు ఎకరాలు సాగు భూమి ఆచరణకు నోచుకోలేదన్నారు. తాళ్లఊకల్ గ్రామంలో వీధి లైట్లు లేక అంధకారంలో మగ్గుతున్నారన్నారు. గిరిపురం గ్రామంలో పనులు లేక వలసలు వెళ్తున్నారన్నారు. ఈ సర్వే బృందంలో పుల్లూరి దేవయ్య, లంజపల్లి లచ్చయ్య, కృష్ణయ్య, వెంకన్న, రామన్న, బాషిపంగు కృష్ణ, పట్ల రాములు పాల్గొన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



మరిపెడలో పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో

మరిపెడ, జనవరి 4: మండల విద్యా వనరుల కేంద్రంలో గురువారం టీఎస్ పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఎంఈవో వంగ వీరాంజని, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కుడితి ఉపేందర్‌రెడ్డిలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు గుగులోతు వెంకన్న, ప్రధాన కార్యదర్శి కీసర రమేష్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, కరుణాకర్, లింగాల మహేష్ గౌడ్ నరేష్, నాగరాజు, యాదగిరి, వెంకన్న, రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

• చిన్నగూడూరు, జనవరి 4: పీఆర్టీయూ నూతన క్యాలెండర్‌ను మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఇన్‌చార్జి ఎంఈవో వి.వీరాంజని గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బండి శ్రీనివాస్ రెడ్డి, తెజోన్నత రెడ్డి, తిరుమలయ్య, రాజేందర్, పుష్పలీల, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

'రైతు పక్షపాతి సీఎం కేసీఆర్'

చిన్నగూడూరు,జనవరి 4: సీఎం కేసీఆర్ 24గంటల కరెంట్ ఇస్తూ వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తూ అంకిత భావంతో కృషి చేస్తున్నారని టీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వల్లూరి క్రిష్ణరెడ్డి, మూల మురళీధర్ రెడ్డిలు అన్నారు.



చిన్నగూడూరులో హర్షం వ్యక్తం చేస్తున్న టీఆర్ఎస్ శ్రేణులు

గురువారం చిన్నగూడూరులో రైతులకు 24 గంటల కరెంట్ సరఫరాపై హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్,స్థానిక ఎమ్మెల్యే డీఎస్.రెడ్యానాయక్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

ఎమ్మెల్యే రెడ్యా చొరవతోనే అభివృద్ధి...

డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్.రెడ్యానాయక్ చొరవతో నియోజకవర్గం సమగ్రాభివృద్ధి వైపు అడుగులు వేస్తోందని రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ సంకినేని మంగతిపతి రావు, కేసముద్రం మార్కెట్ కమిటీ డైరక్టర్ మన్న చెన్నయ్య అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే డిఎస్.రెడ్యానాయక్ చొరవతో వివిధ గ్రామాలకు తారు రోడ్లకు గాను కోట్లాది రూపాయల నిధులు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో నాయకులు గుగులోతు మంగ్యానాయక్, దుండి మురళి, శ్రీశైలం, వెంకన్న, గంగరాజు, భర్రపు కొమరెల్లి, బాదావతు సురేష్, గుడె నవీన్, గందసిరి వేణు తదితరులు పాల్గొన్నారు.

10న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

మహబూబాబాద్ టౌన్, జనవరి 4 : మహబూబాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈ నెల 10న మధ్యాహ్నం 2 గంటలకు లయన్స్‌క్లబ్ మహిళా కమిటీ ఆధ్వర్యంలో రంగవల్లుల పోటీలను నిర్వహిస్తున్నట్లు కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ సూర్యకుమారి, డాక్టర్ సౌజన్య, కోశాధికారి పుప్పాల మణిమాల గురువారం తెలిపారు. పోటీల్లో పాల్గొనే మహిళలు రంగ వల్లులకు ఉపయోగించే సామగ్రిని వెంట తెచ్చుకోవాలని సూచించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించనున్నట్లు తెలిపారు.

మందకృష్ణ అరెస్టు వెనుక డిప్యూటీ సీఎం కుట్ర

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఐలయ్య



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు

మహబూబాబాద్ టౌన్, జనవరి 4 : ఎస్సీ వర్గీకరణ డిమాండ్‌తో ఉపవాస దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ వెనుక డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి కుట్ర దాగి ఉందని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి సురుగు ఐలయ్య ఆరోపించారు. మంద కృష్ణమాదిగను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మహబూబాబాద్ మూడుకొట్ల సెంటర్ సమీపంలో రాస్తారోకో చేపట్టారు. పోలీసులు అక్కడికి చేరుకుని ధర్నాను విరమించడంతో తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ కోసం పాటుపడుతున్న మంద కృష్ణపై కేసులు పెట్టి నిర్బంధిస్తే ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని, తమ నాయకుడిని విడుదల చేసేంత వరకు పోరాటాలు కొనసాగిస్తామని స్ప ష్టం చేశారు. సీఎం కేసీఆర్ తన వైఖరిని మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో మాదిగలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో కత్తుల రేణుక, పోలెపాక ఎల్లయ్య, ఇనుగుర్తి మణెమ్మ, సతీష్, రాఘవులు, లక్ష్మణ్, సురేష్, యాకాంతం, బుచ్చమ్మ, విజయ, పుష్ప, యాకమ్మ, అచ్చమ్మ, రామరాజు పద్మ పాల్గొన్నారు. కాగా డీజీపీ పర్యటనను పురస్కరించుకుని ఎమ్మార్పీఎస్ నేతలు గుగ్గిళ్ల పీరయ్య, ధర్మారపు కనకయ్య, కందిపాటి భిక్షపతి, పోలెపాక ప్రవీణ్‌లను పోలీసులు ముందుస్తు అరెస్టు చేశారు. డీజీపీ పర్యటన పూర్తయ్యాక వారిని విడుదల చేశారు.

తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపునివ్వాలి

జేఏసీ జిల్లా చైర్మన్ డోలి సత్యనారాయణ



మహబూబాబాద్ కోర్టుకు హాజరైన తెలంగాణ ఉద్యమకారులు

మహబూబాబాద్ టౌన్, జనవరి 4 : తెలంగాణ ఉద్యమ కారులపై పెట్టిన కేసులు ఎత్తివేసి వారికి తగిన గుర్తింపునివ్వాలని జేఏసీ జిల్లా చైర్మన్ డాక్టర్ డోలి సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ సమయం 2013 సంవత్సరంలో మానుకోటలోని వైఎస్ఆర్ విగ్రహాన్ని తగులబెట్టి, నల్లరంగు పూసిన కేసులో జేఏసీ చైర్మన్ డోలి సత్యనారాయణతో పాటు జిల్లా కోఆర్డినేటర్ పిల్లి సుధాకర్, వార్డు కౌన్సిలర్ ఎండి.ఫరీద్, ఎండి.వాహేద్‌లు స్థానిక మున్సిబ్ కోర్టులో హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం తక్షణమే కేసులను ఎత్తివేసి ఉద్యమ కారులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం తరహాలో ఉద్యమకారులకు జీవనభృతి కల్పించాలని కోరారు.

గుండ్లకుంట కాలనీ సమస్యలపై టీమాస్ సర్వే

మహబూబాబాద్ టౌన్, జనవరి 04 : మహబూబాబాద్ పట్టణ శివారు గుండ్లకుంట కాలనీలో టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు గాడిపెల్లి ప్రమీల ఆధ్వర్యంలో గురువారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రధానంగా కాలనీలో తాగునీరు, సైడ్‌డ్రెయినేజీ సమస్య తీవ్రంగా ఉందని, పరిష్కారానికి పాలకులు కృషి చేయాలన్నారు. అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లను అందించాలన్నారు. ప్రజా సమస్యలపై ఈ నెల 12న స్థానిక మునిసిపల్ కార్యాలయం ఎదుట సాముహిక ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం గుండ్లకుంట కాలనీ టీమాస్ చైర్మన్ కందుకూరి జాన్, కన్వీనర్‌గా సర్వయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కందునూరి కవిత, శాగంటి భాగ్యమ్మ, పగిడిపాల జయమ్మ, మచ్చ వెంకన్న, రాజేశ్వరి, పత్తి సురంభ, వెంకన్న, యాకయ్య పాల్గొన్నారు.

8 నుంచి కేసముద్రం ప్రీమియర్ లీగ్ పోటీలు

కేసముద్రం, జనవరి 4 : ఉమ్మడి వరంగల్ జిల్లాలోని క్రికెట్ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీయాలనే ఉద్దేశంతో ఈనెల 8 నుంచి కేసముద్రం ప్రీమియర్ లీగ్ జిల్లాస్థాయి పోటీలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు అల్లం నిరంజన్, తోట అఖిల్‌కుమార్‌లు తెలిపారు. వివరాలకు 9059594879 నెంబరులో సంప్రదించాలని కోరారు.

'దళితులపై దాడి హేయనీయం'



మహబూబాబాద్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు

మహబూబాబాద్ టౌన్, జనవరి 4 : కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక దేశ వ్యాప్తంగా దళిత మైనారిటీలపై దాడులు పెరిగాయని, ఈ ఘటనలు జరగడం అమానుషమని కాంగ్రెస్ ఎస్టీ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బానోత్ ప్రసాద్‌నాయక్, హెచ్.వెంకటేశ్వర్లు, జడ్పీ ఫ్లోర్ లీడర్ మూలగుండ్ల వెంక న్న, మునిసిపల్ చైర్‌పర్సన్ భూక్య ఉమ అన్నారు. మహబూబాబాద్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. మహారాష్ట్రలోని భీమాకోరెగావ్ ప్రాంతంలో ఆర్ఎస్ఎస్ వాదులు దళితులపై దాడి ఘటనను ప్రతీఒక్కరు ఖండించాలన్నారు. బీజేపీ, అనుబంధ సంఘాల ఆగడాలు పేట్రేగిపోయాయని, కోరెగావ్ ప్రాంతంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న దళిత యువకులపై దాడి చేయడం అప్రజాస్వామికమన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నూనావత్ రాధ, వీరునాయక్, ఇరుగు భాస్కర్, రామునాయక్, వేల్పుల శోభన్, తాటికాయల కుమార్, పెండ్యాల శ్రీను, నగేష్ పాల్గొన్నారు.



మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న టీచర్లు

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

గూడూరు, జనవరి 4 : సావిత్రిబాయి పూలే 187వ జయంతిని పురస్కరించుకుని గూడూరులో గురువారం ఎస్సీ, ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు బానోత్ విజయలక్ష్మి, గట్టు రజిత, బొల్లెం రాణిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కోకన్వీనర్ పార్నంది రామయ్య మాట్లాడుతూ పూలే తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా గుర్తింపు పొందారని, ఆమె సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో చీర భిక్షపతి, హెచ్ఎంలు సారయ్య, కాంతారావు, స్వరూప, కుందూరు శోభన్‌రెడ్డి, దేవ్‌సింగ్, శ్రీనివాస్, రమేష్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో

కేసముద్రం, జనవరి 4 : మందకృష్ణ మాదిగను అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు జల్లె యాకాంబ్రం ఆధ్వర్యంలో కేసముద్రం అంబేద్కర్ సెంటర్లో గురువారం రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కంటిపూడి అరుణ్‌కుమార్, పొలెపాక శంకర్, మునిగె చిన్నబాబు, బిర్రు యుగేందర్, సాంబయ్య, మీరాసాహెబ్, ఉప్పల కేతమ్మ, అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.

'పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం'

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జనవరి 4 : పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని ప్రిన్సిపాల్ జి. పోషయ్య అన్నారు. మహబూబాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అధ్యాపకులు, విద్యార్థులు కళాశాలలో ఉన్న పిచ్చి మొక్కలు, చెత్త, చెదారం తొలగించారు. కళాశాలలోని అంతర్గత రోడ్లను శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌లు రాంబాబు, మల్లేషం అధ్యాపకులు గణపతి, సీతారాం, సుధాకర్, ఓదేల్ కుమార్, అనిల్‌కుమార్, పూర్ణచందర్‌రావు, రమావత్ రవి, ఆరీఫ్, వెంకటేశ్వర్లు, రాజేందర్, భాషా, విక్రమ్, రాంచంద్రం, రవీందర్, విజయ్, శ్రీనివాస్, అనిత, వీరన్న, సిబ్బంది యాకూబ్, ఉపేంద్రం, కృష్ణ, నాగయ్య, సూర్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు



కల్వాలలో దుప్పట్లను పంపిణీ చేస్తున్న తెలంగాణ వికాస సమితి బాధ్యులు

విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

కేసముద్రం, జనవరి 4 : కేసముద్రం మండలం కల్వాల జడ్పీ హైస్కూల్లో గురువారం 100 మంది పేద విద్యార్థులకు తెలంగాణ వికాస సమితి ఆధ్వర్యం లో దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాలోత్ భిక్షపతి మాట్లాడుతూ శివరామకృష్ణ జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం ఎం.యాదగిరి, బానోత్ జైసింగ్‌రాథోడ్, సంఘం జిల్లా అధ్యక్షుడు తక్కళ్లపల్లి ప్రభాకర్‌రావు, వైస్ ఎంపీపీ మూరగుండ్ల అనంతరాములు, పెదగాని రవి, చీకటి సంధ్య, లింగాల పిచ్చయ్య, కిరణ్‌సింగ్, బాలాజి, యాకూబ్ పాల్గొన్నారు.

గాయపడిన సీఆర్‌పీకి ఆర్థిక సాయం

గూడూరు, జనవరి 4 : గూడూరు ఎమ్మార్సీలో సీఆర్‌పీగా పనిచేస్తూ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన బావ్‌సింగ్‌కు గురువారం మండల ఉపాధ్యాయులు ఎమ్మార్సీ కార్యాలయంలో ఆర్థి కసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో భిక్షపతి మాట్లాడుతూ, గాయపడిన సీఆర్‌పీకి ఉపాధ్యాయులు ఆర్థికసాయం చేయడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో హెచ్ఎంలు కాంతారావు, సారయ్య, సీఆర్‌పీలు శోభన్‌రెడ్డి, శ్రీనివాస్, జాన్‌నాయక్, స్వరూప, సుమన్, బాలయ్య పాల్గొన్నారు.

'నేషనల్ సైన్స్ ఒలంపియాడ్'లో విద్యార్థుల ప్రతిభ

తొర్రూరు, జనవరి 4: నేషనల్ సైన్స్ ఒలంపియాడ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీ పరీక్షల్లో పట్టణ కేంద్రానికి చెందిన అభ్యాస్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల కరస్పాండెంట్ నరేష్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు చెందిన మోక్షిత, హరిహరన్, తేజస్వీ ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. వారిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

బాల వికాస ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

తొర్రూరు, జనవరి 4: మండలంలోని చింతలపల్లి గ్రామంలో గురువారం బాల వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాల వికాస సంస్థ కో ఆర్డినేటర్ వైరమ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు పరిసరాల పరిశుభ్రత కోసం సహకరించాలని కోరారు. వ్యక్తిగత మరుగుదొడ్డను నిర్మించుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగభూషణం, కవిత, నాగేశ్వర్‌రావు, కిరణ్, ప్రశాంత్, రమేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీరిశెట్టిగూడెంలో...

దంతాలపల్లి, జనవరి4: మండలంలోని బీరిశెట్టిగూడెంలో గురువారం బాలవికాస సభ్యులు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య పనులు చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ ఊరబోయిన వెంకన్న, డీఏలు రాములు మాట్లాడుతూ గ్రామంలోని బోడ్రాం వీధి నుంచి పంచాయతీ కార్యాలయం వరకు పారిశుధ్య పనులు నిర్వహించి ప్రజల్లో స్వచ్ఛభారత్‌పై అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో బాలవికాస ప్రతినిధులు పాల్గొన్నారు.

'కులవృత్తులు పరిరక్షిస్తున్న కేసీఆర్'

చిన్నగూడూరు,జనవరి 4: సీఎం కేసీఆర్ కుల వృత్తుల పరిరక్షణ కోసం చేస్తున్న కృషి హర్షణీయమని టీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు నవీన్‌గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో గీత కార్మికులు కల్లుగీత పన్ను రద్దు చేయటంపై హర్షం వ్యక్తం చేస్తూ సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు గంధసిరి వెంకన్న, భద్రరపు కొమరెల్లి, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అనాథాశ్రమానికి సీలింగ్ ఫ్యాన్లు అందజేత

దంతాలపల్లి, జనవరి4: మండలంలోని పెద్దముప్పారం గ్రామానికి చెందిన యెన్నం సోమేష్, గాయత్రి గురువారం రూ.3వేల విలువ గల ఫ్యాన్లను నిర్వాహకులు నగేష్‌కు అందించారు. కార్యక్రమంలో నిర్వాహకులు రాములు, రఘు తదితరులు పాల్గొన్నారు.

'ఆధునిక సాగుతో అధిక దిగుబడులు'



పడమటిగూడెం గ్రామంలో వరినాట్లు పరిశీలిస్తున్న దృశ్యం

నర్సింహులపేట, జనవరి 4: వరి సాగులో ఆధునిక పద్ధతులు పాటిస్తేనే అధిక దిగుబడులు సాధ్యమని ఏఈవో రామకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని పడమటిగూడెం గ్రామంలో గ్రామీణ విత్తనోత్పత్తి పథకంలో భాగంగా సాగు చేస్తున్న వరిని పందర్శించి పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకన్న, ఎంపీటీసీ రమేష్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి'

తొర్రూరు, జనవరి 4: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ వెంకట్‌రెడ్డికి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి వెల్పుల రమేష్ మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు బీజేపీ ప్రభుత్వం తమ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోగా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికీ అమలు చేయడం లేదన్నారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని అణిచి వేసే విధంగా వ్యవహరించడం తగదన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బచ్చలి వెంకన్న, నాయకులు మహంకాళి జగన్, బరిగెల సమ్మయ్య, ఎల్లయ్య, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

టీ-ఎమ్మార్పీఎస్ డివిజన్ కమిటీ ఎన్నిక

తొర్రూరు, జనవరి 4: టీ ఎమ్మార్పీఎస్ డివిజన్ కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు కడారి వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ నూతనకమిటీ అధ్యక్షుడిగా బందు అశోక్, ఉపాధ్యక్షులుగా బందు శివబాబు, జి. రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా రమేష్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు.



వాడివేడిగా మండల సభ

అధికారులు తీరుమార్చుకోవాలి

నేలపై కూర్చొని ఎంపీటీసీల నిరసన

నర్సింహులపేట, జనవరి 4: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సంపెట సుజాత అధ్యక్షతన గురువారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం వాడివేడిగా జరిగింది. మొదటగా వ్యవసాయశాఖపై సమీక్ష జరుగగా 2017-18 సంవత్సరానికి సబ్సిడీ ట్రాక్టర్ల కోసం నర్సింహులపేట మండలంలో 130, దంతాలపల్లి మండలంలో 125 మంది రైతులు దరఖాస్తులు చేసుకున్నట్లు ఏవో తెలిపారు. జింకు అందుబాటులో ఉందని, కావల్సిన రైతులు 10 కేజీ సంచికి రూ.200 చెల్లించి తీసుకోవచ్చన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు టార్పాలిన్ పట్టాలు, ఫైవాన్ పవర్ స్ప్రే పంపులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అనంతరం పశుశాఖపై సమీక్ష జరుగగా పశువైద్యాధికారి వినోద్ వివరాలను వెల్లడిస్తున్న క్రమంలో యాదవులకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సబ్సిడీ గొర్రెలను తెరచాటు అమ్మకాలు జరుగుతుంటే పశుసంవర్ధక శాఖ అధికారులు ఏమి చేస్తున్నారని, అధికారుల సహకారంతోనే విక్రయాలు జరుగుతున్నాయని ఆగపేట, కుమ్మరికుంట్ల, రామన్నగూడెం గ్రామాల ఎంపీటీసీలు పశువైద్యాధికారి వినోద్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తీరుమార్చుకోవాలని ఎంపీపీ సుజాత అధికారులను హెచ్చరించారు.



నేలపై కూర్చొని నిరసన తెలుపుతున్న ఎంపీటీసీలు, సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సుజాత

అనంతరం ఇరిగేషన్ శాఖపై సమీక్ష నిర్వహించగా ఏఈ రాజ్‌కుమార్ మిషన్ కాకతీయ నాలుగోవ విడతలో ఉమ్మడి నర్సింహులపేట మండలంలో 11 చెరువుల మరమ్మతుకు ప్రణాళిక పంపించగా 2 చెరువులకు నిధులు మంజూరయ్యాయన్నారు. అనంతరం పంచాయతీ రాజ్ శాఖపై సమీక్ష జరుగగా ఎన్ఆర్ ఈజీఎస్‌లో 54 పనులు జరుగగా 29 సీసీ రోడ్లకు సంబంధించిన రూ.2 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉండడంపై ఏఈ నర్సింగ్‌నాయక్‌పై సభ్యులు ఆగ్రమం వ్యక్తం చేశారు. అనంతరం ఎన్ఆర్ఈజీఎస్, ఆటవిశాఖ, రెవెన్యూ, ఐసీడీఎస్, శాఖలపై సమీక్ష నిర్వహించారు. కాగా, ఎంపీటీసీ పదవి కాలం పూర్తి కావస్తున్నా నిధుల కేటాయింపుల్లో ప్రభుత్వం ఉదాసీన వైఖరి ప్రదర్శిస్తోందని ఎంపీటీసీలు అజ్మీరనాయకీ, సురేందర్‌రెడ్డి, పాతూరి రమేష్‌రెడ్డి, సుకన్యలు నేలపై కూర్చొని ప్రభుత్వానికి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో గవర్రాజు, జడ్పీటీసీ వేణు, వైస్ ఎంపీపీ రాంరెడ్డి, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

స్త్రీ నిధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

• **రీజనల్ మేనేజర్ దుర్గా ప్రసాద్**

తొర్రూరు, జనవరి 4: స్త్రీనిధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలని స్త్రీ నిధి రీజనల్ మేనేజర్ దుర్గా ప్రసాద్ కోరారు. గురువారం పట్టణ కేంద్రంలో వీవో అధ్యక్ష, కార్యదర్శులు, సీఏలు ఐకేపీ సిబ్బందితో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెద్దవంగర, దంతాలపల్లి, తొర్రూరు మండలాలకు చెందిన వారి వీవో ఖాతాల్లో రూ.30లక్షల వరకు నిల్వ ఉన్నాయన్నారు. వాటిని గ్రామీణ ప్రాంతాల్లోని డ్వాక్రా సంఘాల మహిళలకు రుణాల రూపంలో అందించాలని కోరారు. మార్చిలోగా నిధులను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు తక్కువ వడ్డీతో ఆర్థిక తోడ్పాటును అందించడానికి స్త్రీనిధి రుణాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా మేనేజర్ మదార్, అసిస్టెంట్ మేనేజర్లు రాజేష్, నాగమణి, నాగరాజు, ఐకేపీ సీసీలు పద్మ, సుధాకర్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతిని కాపాడుకోవాలి

జాగృతి జిల్లా అధ్యక్షుడు గునిగంటి కమలాకర్



కమిటీకి నియామక పత్రాలు అందిస్తున్న జిల్లా కన్వీనర్ కమలాకర్

తొర్రూరు, జనవరి 4: తెలంగాణ ప్రాంత సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 10,11న తొర్రూరు, పెద్దవంగర మండలాల్లో ముగ్గుల పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. భారీ సంఖ్యలో మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పోటీల్లో గెలుపొందిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. జాగృతి మండల కో కన్వీనర్‌గా తాళ్ల మల్లయ్య, పెద్దవంగర మండల కన్వీనర్‌గా అనపురం నర్సింహస్వామిని నియమిస్తూ నియామక పత్రాలు అందించారు. కార్యక్రమంలో జాగృతి నియోజకవర్గ కన్వీనర్ బుద్ధ ఉపేందర్, డోర్నకల్ నియోజకవర్గ కో కన్వీనర్ దర్శారపు పవన్‌కుమార్, జిల్లా కో-కన్వీనర్ పంతం సురేందర్, నాయకులు రావుల వెంకట్, చరణ్‌కుమార్, యాకయ్య, ప్రభాకర్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

పూలే సేవలు స్ఫూర్తిదాయకం : జేసీ

నర్సింహులపేట, జనవరి 3: సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే సేవలు నేటి మహిళాలోకానికి ఆదర్శనీయమని జాయింట్ కలెక్టర్ కె దామోదర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దనాగారం హైస్కూల్‌లో పని చేస్తున్న ఝాన్సీకి జిల్లా స్థాయి సావిత్రిబాయి పూలే అవార్డును ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ నేటి మహిళలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ, టీపీటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తొర్రూరులో చర్చాగోష్ఠి...

తొర్రూరు, జనవరి 4: సావిత్రి బాయి పూలే స్ఫూర్తితో మహిళలు ముందుకు సాగాలని ఎంఈవో మహంకాళి బుచ్చయ్య కోరారు. గురువారం పట్టణ కేంద్రంలోని నితిన్ భవనంలో సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకొని లింగ వివక్షతపై చర్చాగోష్ఠి కార్యక్రమాన్ని నిర్వహించారు. పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గౌతమి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఎస్. నాగవాణి, హెచ్ఎం బి. శ్రీనివాస్, ఉపాధ్యాయులు హైమవతి, సువర్ణ, పార్వతి, అరుణ, సావిత్రి, ఉమారాణి, యాకూబీ, జ్యోతి, రజనీ, శిల్పిత పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

పెద్దవంగర, జనవరి4: జాతీయ మహిళ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని గంగపుత్ర భవన్‌లో మండలంలోని అవుతాపురం ప్రభుత్వం పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న డి విజయలక్ష్మి జిల్లా స్థాయి ఉత్తమ మహిళ ఉపాధ్యాయురాలుగా ఎంపికై సన్మానం పొందారు.ఈ సందర్భంగా గురువారం ప్రధానోపాధ్యాయుడు అల్లందాస్ భిక్షపతి,ఉపాధ్యాయులు ఆమెను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కొల్లూరి అశోక్,రమేష్, రవీందర్, రాధాదేవి, తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరులో...

తొర్రూరు, జనవరి 4: పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులుగా పని చేస్తున్న ఎం. అనిల్ కుమార్ రాష్ట్ర స్థాయి సావిత్రిబాయిపూలే అవార్డు అందుకోవడంతో గురువారం కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.జానయ్య ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జానయ్య మాట్లాడుతూ అనిల్ కుమార్ సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొని మరింత ఉన్నత స్థాయికి ఎదుగాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు కుమారస్వామి, చారి, వెంకటేశ్వర్లు, సువర్ణ, అనిత, శివ, నారాయణ, చంద్రశేఖర్, సుధాకర్ పాల్గొన్నారు.



మార్కెట్ ధరలు

కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ధరలు

సరుకు	గరిష్ఠం	కనిష్ఠం	సగటు
సాంబమసూరి	2184	1565	1841
ఆర్ఎన్ఆర్	2180	1830	2079
మొక్కజొన్న	1228	1185	1208
వేరుశనగ	4331	3003	3711
బొబ్బెర్లు	4879	4752	4878
పత్తి	5069	3351	4869

-కేసముద్రం

మానుకోట మార్కెట్ ధరలు..

అర్ఎన్ఆర్	2121	1700	1850
సాంబమసూరి	2100	1700	1800
వేరుశనగ	4265	3200	3825
మొక్కజొన్న	1200	1184	1184

-మహబూబాబాద్ అగ్రికల్చర్



❖ సినిమాలు ❖

వరంగల్

దేవి: ఒక్క క్షణం
ఎస్-2 సినిమాస్: ఒక్క క్షణం, హలో, ఎంసీఏ, టైగర్ జిందా హై, ప్రోజెక్టు జడ్, 2 కంట్రీస్
వెంకట్రామ: ప్రోజెక్టు జడ్
రాధిక: ఎంసీఏ
రామ్: జవాన్
లక్ష్మణ్: 2 కంట్రీస్
జెమిని స్రీన్-1: హలో
జెమిని స్రీన్-2: టైగర్ జిందా హై

హన్మకొండ

అమృత : ఒక్క క్షణం
అశోక : ఎంసీఏ
శ్రీ విజయ : హలో
శ్రీదేవి మాల్: ఎంసీఏ, ప్రోజెక్టు జడ్
శ్రీదేవి మాల్: హలో, ఒక్క క్షణం, 2 కంట్రీస్
శ్రీదేవి మాల్: టైగర్ జిందా హై

కాజీపేట

భవాని: హలో
శాంభవి: ఎంసీఏ

● మహబూబాబాద్

ముకుంద్ : హలో...
లక్ష్మి : ఎంసీఏ
వెంకట్రామ : ఒక్కక్షణం
శ్రీనివాస : 2కంట్రీస్

మరిపెడ

వెంకటేశ్వర : 2కంట్రీస్
లక్ష్మి :జూలియట్ లవ్‌ఫర్ ఇడియట్
శాంతి : హలో....

డోర్నకల్

శ్రీలక్ష్మి : జవాన్

కేసముద్రం

మోహన్ : ఎంసీఏ

తొర్రూరు

అశ్విని : ఒక్క క్షణం
వెంకటేశ్వర : 2 కంట్రీస్
రామకృష్ణ : ఎంసీఏ

-మహబూబాబాద్ టౌన్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 5 , 6, 8


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రకటనలు, బోధన రంగాల వారికి అనుకూలం. చిన్నారుల విషయంలో బాధ్యతను నిర్వర్తిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతములు, చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రయాణాల్లో అసౌకర్యం కలుగుతుంది. వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఉత్సాహం కలిగించే సమాచారం అందుతుంది. సంకల్పం ఫలిస్తుంది.



మిథునరాశి: (మే21-జూన్21): సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది. విద్య, ప్రయాణాలు, కాంట్రాక్టు వ్యవహారాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రవాణా, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బహుమతులు అందుకుంటారు. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో ఆర్థికంగా లాభిస్తుంది. పెట్టుబడుల్లో నిదానం అవసరం. విలువైన వస్తువులు సేకరిస్తారు. అదనపు అదాయం కోసం చేసే ప్రయత్నాలుఫలిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.


సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉద్యోగం, నూతన వ్యాపార విషయాల్లో ప్రోత్సాహకరం. ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. పట్టుదలతో పనిచేసి లక్ష్యాలు సాధిస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి. వ్యాపార వ్యవహారాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ రంగాల వారికి శుభప్రదం. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. దూరంలో ఉన్న ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. గృహ రుణాలు మంజూరవుతాయి. సహకార సంఘాలు, కాలనీ సమావేశాల్లో అసౌకర్యం కలుగుతుంది. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. వేడుకలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో ఆశించిన ఫలితాలు రాకపోవచ్చు. ప్రముఖులతో సమావేశాలు సత్ఫలితాలనిస్తాయి. పెద్దల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తిచేస్తారు.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో బంధుమిత్రుల సహకారం లభిస్తుంది. సంకల్పం ఫలిస్తుంది. ఆర్థికపరమైన సమావేశాలు, చర్చల్లో నిరాశ తప్పకపోవచ్చు. దూర ప్రయాణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. సంస్మరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పాత వస్తువుల విక్రయంపై దృష్టి సారిస్తారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. పెట్టుబడులపై దృష్టి పెడతారు.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రత్యర్థులపై కన్నేయండి. బృంద కార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. న్యాయ పోరాటాల్లో విజయం దోబూచులాడే అవకాశం ఉంది. దూరంలో ఉన్న బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.


మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. సహోద్యోగుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. వృత్తిపరమైన శిక్షణకు అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

జడ్పీకి రూ.5.89 కోట్ల ఈజీఎస్ నిధులు

» రేపటి సర్వసభ్య సమావేశంలో ఆమోదం

హన్మకొండ టౌన్, జనవరి 4: గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణాలు చేపట్టేందుకు గాను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.5.89 కోట్లు జిల్లా పరిషత్‌కు కేటాయించారు. ప్రభుత్వం కేటాయించిన నిధులకు మ్యాచింగ్ గ్రాంట్ క్రింద 10 శాతం నిధులు జిల్లా పరిషత్ మంజూరు చేయనుంది. మ్యాచింగ్ కలుపుకుని మొత్తం రూ.6.39 కోట్ల నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టనున్నారు.

నిధుల కేటాయింపుకు సంబంధించి ప్రభుత్వం రెండు రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా పరిషత్ అధికారులు పేర్కొన్నారు. ఈ నిధులతో గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణాలు, ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి కలుపుతూ రోడ్ల నిర్మాణాలు చేపట్టనున్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ కాలనీలకు ప్రాముఖ్యం ఇవ్వనున్నారు. ఈ నిధులు మార్చిలోగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. మార్చి 31 వరకు పూర్తి చేసిన పనులకు మాత్రమే నిధులు మంజూరు చేయడం జరుగుతుంది. కాగా గత సంవత్సరం మార్చి మొదటి వారంలో జడ్పీకి రూ.7.89 కోట్ల



నిధులు కేటాయించిన ప్రభుత్వం అదే నెలాఖరులోగా పనులు పూర్తి చేయాలనే నిబంధన విధించింది. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో 30శాతం నిధులు ఖర్చు చేయలేని పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం మూడు నెలల గడువు ఇవ్వడంతో కేటాయించిన మొత్తం నిధులతో గ్రామాల్లో నూతన రోడ్ల నిర్మాణాలు జరిగే అవకాశం ఉంది. ఈ నిధులకు 6న(శనివారం) జరిగే జడ్పీ సర్వసభ్య సమావేశంలో ఆమోదం తీసుకోనున్నారు.

జడ్పీటీసీలకు ఊరట..

నిధుల లేమితో ఇబ్బందులు ఎదుర్కొంటున్న జడ్పీటీసీలకు ఈజీఎస్ నిధుల కేటాయింపు వార్త కొంత ఊరటనిచ్చినట్లు అయింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నేరుగా గ్రామాలకు నిధులు కేటాయించి జడ్పీ, మండల సెక్టార్‌లకు మొండిచేయి చూపిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రతి సమావేశంలో జడ్పీటీసీలు తమకు నిధులు కేటాయించకపోవడం మూలంగా గ్రామాల్లో తిరుగలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేయడంతో పాటు పలుమార్లు నిరసన కార్యక్రమాలు చేపట్టారు.

ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ చొరవతో గత సంవత్సరం ఈజీఎస్ నిధులు మంజూరు చేయడం జరిగింది. నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం ఒక నెల గడువు మాత్రమే ఇవ్వడంతో అభివృద్ధి పనులు చేయలేకపోయారు. ప్రస్తుతం కేటాయించిన రూ.6.39 కోట్ల నిధులతో 50 మండలాల్లో రూ.10లక్షల చొప్పున పనులు చేసే అవకాశం దొరికినట్లు అయింది. నిధుల కేటాయింపు వార్తతో జడ్పీటీసీలు కొంతలో కొంతైనా అత్యవసర పనులు చేపట్టే అవకాశం దొరికింది.

హసన్‌పర్తిలో యువకుడి హత్య

హసన్‌పర్తి, జనవరి 4: రేషన్ బియ్యం అక్రమ రవాణాలో సంపాదించిన ఆర్థిక లావాదేవీల్లో తలెత్తిన గొడవల్లో ఓ యువకుడు తన సమీప బంధువుచే బుధవారం అర్ధరాత్రి హత్యకు గురయ్యాడు. వరంగల్ అర్బన్ జిల్లా హసన్‌పర్తి సీఐ పుల్యాల కిషన్, బంధువులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..

హసన్‌పర్తి మండల కేంద్రంలోని బుడగ జంగాలకు చెందిన చిత్తారి కుమార్ (35) రేషన్ బియ్యం సేకరించి అక్రమ రవాణా చేస్తుండేవాడు. కుమార్‌తో పాటు అతడి చిన్నాన్న కొడుకు వెంకటేశ్వర్లు కూడ బిజినెస్ చేస్తుండేవాడు. కొంతకాలం నుంచి వీరిద్దరూ చేస్తున్న బియ్యం అక్రమ రవాణాను టాస్క్‌ఫోర్స్, సివిల్‌సప్లై అధికారులు వరుసగా పట్టుకున్నారు. అంతేగాక కొద్దిరోజుల క్రితం వెంకటేశ్వర్లుకు ఓ మహిళతో ఉన్న వివాహేతర సంబంధంలో రూ.4లక్షలు ఇచ్చేటట్లు పెద్దమనుషుల సమ

» ఆర్థిక లావాదేవీలే కారణం

క్షంలో కుమార్ ఒప్పించాడు. బియ్యం దందాలో వచ్చిన డబ్బును వెంకటేశ్వర్లుకు సరిగా చూపించలేదు. అంతేగాక రూ.4 లక్షలు నష్టం కలిగించాడని కుమార్‌పై కక్ష పెంచుకున్నాడు. చిత్తారి వెంకటేశ్వర్లు, అతడి మిత్రులైన పోతరాజు మధుకర్, బందెల అవినాష్ కలిసి కుమార్ హత్యకు కుట్రపన్నారు. ఈ ముగ్గురు కలిసి ఆర్థిక లావాదేవీలు మాట్లాడుకుందాంరా అని కుమార్‌ను పిలిపించారు. ఈ నలుగురు కలిసి బుధవారం రాత్రి వినాయక వైన్స్‌లో మద్యం తాగారు. మరికొంత మద్యం తీసుకుని నారాయణ సినిమా థియేటర్ పక్కన గల దారిలో రాత్రి ఒంటి గంట వరకు మద్యం తాగారు. కుమార్ వల్లనే రూ.4 లక్షలు నష్టం వాటిల్లిందని, దానికితోడు బియ్యం దందాలో లెక్కలు చూపలేదని వెంకటేశ్వర్లు కుమార్‌పై దాడికి ప్రయత్నించాడు. ఇంతలోనే వెంకటేశ్వర్లు మిత్రులైన మధుకర్, అవినాష్ కుమార్ కంట్లో కారం చల్లి దాడికి దిగారు. ముఖంపై దాడి చేయగా కిందపడిపోవడంతో ముగ్గురు కలిసి కుమార్ మెడపై కాళ్లతో నొక్కి పట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. తర్వాత కుమార్ మిత్రుడైన మోతె చందు ఇంటికి తెల్లవారుజామున 4 గంటలకు వెంకటేశ్వర్లు వెళ్ళి, అతన్ని లేపి బయటకు పిలిచి అతడి ముఖంపై దాడిచేశాడు. "కుమార్‌ను చంపినం చూస్తువురా.." అంటూ చందుని సంఘటనా స్థలం వద్దకు తీసుకవచ్చారు. తర్వాత ఆ ముగ్గురు పరారయ్యారు. చందు ద్వారా విషయం తెలుసుకున్న బంధువులు సంఘటన స్థలం వద్దకు వచ్చి రోదించారు. గాయాలైన చందును చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

వెంటనే సీఐ కిషన్, ఎల్కతుర్తి ఎస్సై సూరి సంఘటనా స్థలానికి వచ్చారు. పోలీసులు



కుమార్ మృతదేహం

కాజీపేట ఏసీపీకి సమాచారం ఇవ్వడంతో వెంటనే ఏసీపీ, క్లూస్ టీం వచ్చారు. జాగిలాలు పసిగట్టి వెంకటేశ్వర్లు, మధుకర్, అవినాష్ ఇళ్ళలోకి వెళ్ళాయి. మృతదేహం వద్ద శాంపిల్స్‌ను సేకరించారు. కాగా మృతుడికి భార్య స్వప్న, ఇద్దరు కొడుకులు, కుమార్తె ఉన్నారు. దర్యాప్తు చేసి హంతకులను పట్టుకుంటామని ఏసీపీ సత్యనారాయణ వెల్లడించారు. మృతుడి భార్య స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

మేడారాన్ని జాతీయ పండుగగా గుర్తించాలి

» పార్లమెంట్‌లో గళం విప్పిన ఎంపీ సీతారాంనాయక్



ములుగు, జనవరి 4 : మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు జాతీయ పండగ హోదా కల్పించాలంటూ తెలంగాణ ఎంపీలు, మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఉపరాష్ట్రపతితోపాటు కేంద్ర ప్రభుత్వ పెద్దలు, మంత్రులకు విన్నవించిన నేపథ్యంలో మొట్టమొదటిసారిగా దేశ అత్యున్నత వేదిక పార్లమెంట్‌లో మేడారం అంశం ప్రస్తావనకు వచ్చింది. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న అజ్మీరా సీతారాంనాయక్ గురువారం పార్లమెంట్ సమావేశాల్లో జాతర గురించి మాట్లాడారు. 800ఏళ్ల చరిత్ర, అరుదైన గిరిజన సంప్రదాయాలు, సబ్బండవర్గాలకు ఆరాధ్యదైవాలుగా మారిన సమ్మక్క, సారలమ్మలు, కుంభమేళాను మరిపించే మహా సందర్భాన్ని పూసగుచ్చినట్లు వినిపించారు. జాతరను జాతీయపండగగా గుర్తిస్తే దేశంలోని 10కోట్ల గిరిజనులకు గుర్తింపునిచ్చినట్టేనని, వారి మనోధైర్యం మరింత పెరుగుతుందన్నారు. ఉత్తర భారతదేశంలోని వనజ్ ఉత్సవం లాగానే మేడారానికి కేంద్రం జాతీయ పండగ హోదా కల్పించాలని కోరారు.

తన చిన్నతనంనుంచి ప్రతీ జాతరకు తల్లిదండ్రులతో కలిసి వెళ్లానని, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్‌గా జాతరకు వచ్చే భక్తులకు సేవచేసే అరుదైన అవకాశాన్ని కూడా సద్వినియోగం చేసుకున్నానని వెల్లడించారు. జాతర నాలుగురోజులు నేలపై పడుకొని భక్తుల కల్పించే సౌకర్యాలను పర్యవేక్షించిన సందర్భాన్ని మర్చిపోలేనన్నారు. ఇప్పుడు జాతరకు జాతీయపండగ గుర్తింపుకోసం ప్రజాప్రతినిధిగా దేశ అత్యున్నత వేదిక పార్లమెంట్‌లో మాట్లాడే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. సమ్మక్క, సారలమ్మలు, ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతోనే ఇది సాధ్యమైందని వెల్లడించారు. కేంద్రప్రభుత్వం విశాల దృక్పథాన్ని ఆలోచించి మేడారాన్ని గుర్తించాలని కోరారు.

సంచార రథం ఎక్కించారు.. మొక్కలు నాటించారు

బహిరంగ మల విసర్జనకు వెళ్తున్న వారిని అడ్డుకున్నారు..

పారిశుధ్యం పాటిస్తామని గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు

వంగపల్లి గ్రామంలో అధికారుల వినూత్న ప్రచారం

కమలాపూర్, జనవరి 4:వందశాతం ఓడీఎఫ్ నిర్మాణం చేసుకున్న మరుగుదొడ్లను వాడుకోకుండా బహిరంగ మలవిసర్జన చేస్తున్న వారిని తెల్లవారుజామున అధికారులు అడ్డుకున్నారు. అంతేకాదు వాహనంలో ఎక్కించుకొని గ్రామంలో నలుమూలల తిప్పి వారి ఇంటి వద్ద దింపి ఓ మొక్కను నాటించారు.

వరంగల్ అర్బన్ జిల్లా కమలాపూర్ మండలం ఇటీవల ఓడీఎఫ్‌గా ప్రకటించబడింది. అయినప్పటికీ గ్రామాల్లో కొంతమంది ఇంకా బహిరంగ మలవిసర్జన చేస్తున్నారు. గ్రామాలలో నిర్మాణం చేసుకున్న మరుగుదొడ్లను వినియోగించుకోవాలని జిల్లా అధికారులు ఓడీఎఫ్ ప్లస్ అనే వినూత్న కార్యక్రమం చేపట్టారు. దీంతో గురువారం తెల్లవారుజామున డీఆర్‌డీవో పీడీ రాము ఆధ్వర్యంలో అధికారులు మండలంలోని వంగపల్లి గ్రామానికి విచ్చేశారు. గ్రామ చివరలో బహిరంగ మలవిసర్జనకు వెళ్తున్న ఐదుగురిని బహిరంగ మలవిసర్జన నిర్మూలన సంచార రథం ఎక్కించారు. గ్రామంలో డప్పుచప్పుళ్లతో వారిని గౌరవంగా నలుమూలల తిప్పారు. అనంతరం వారిని తమ ఇంటికి తీసుకెళ్లి వారితో తమ ఇళ్ల వద్ద బహిరంగ మల విసర్జన



మలవిసర్జనకు వెళ్తున్న వారిని అడ్డుకున్న అధికారులు



మొక్క నాటిస్తున్న అధికారులు

నిర్మూలనకు గుర్తుగా మొక్కలను నాటించారు. అనంతరం డీఆర్‌డీఏ పీడీ రాము గ్రామంలో సంపూర్ణ పారిశుధ్యం పాటించాలని గ్రామస్థులచే ప్రతిజ్ఞ చేయించారు. బహిరంగ మలవిసర్జన చేసేవారికి ఇకపై రూ.వెయ్యి జరిమానా విధిస్తామన్నారు. మండల ప్రత్యేకాధికారి ఉప్పల సంతోష్, సంపత్, రమేష్, నారాయణ, సర్పంచ్ సారయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

కేయూ దూరవిద్య డిగ్రీ నోటిఫికేషన్ విడుదల

కేయూ క్యాంపస్, జనవరి 4: కాకతీయ యూనివర్సిటీలోని దూరవిద్య కేంద్రం నిర్వహిస్తున్న డిగ్రీ, బీఏ, బీకాం జనరల్, కంప్యూటర్ కోర్సుల ప్రవేశానికి గాను నోటిఫికేషన్ విడుదల చేసినట్లు దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ చింతకాయల దినేష్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 4 నుంచి 22 వరకు దరఖాస్తు ఫారాలు దూర విద్య కేంద్రంలో స్టడీ సెంటర్లలో అందుబాటులో ఉంటాయన్నారు. ఈ నెల 28న అర్హత పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

అంతర్జాతీయ పారిశ్రామిక సదస్సుకు రాజ్‌కుమార్



దుగ్గొండి,జనవరి 4: వరంగల్ రూరల్ జిల్లా దుగ్గొండి మండల కేంద్రంలో డీఆర్‌డీఏ సెర్ప్‌లో ఏపీఎంగా పనిచేస్తున్న గుజ్జుల రాజ్‌కుమార్‌కు ఈ నెల 15 నుంచి 18 వరకు థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాంగ్‌లో జరిగే విశ్వమానవ పారిశ్రామిక(గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్) సదస్సుకు ఆహ్వానం వచ్చినట్లు రాజ్‌కుమార్ గురువారం తెలిపారు. ఈసదస్సులో 155 దేశాలకు చెందిన ప్రతినిధులు పాల్గొంటారు. జాతీయ యువజన అవార్డు గ్రహీతైన రాజ్‌కుమార్ గతంలో మలేషియా, ఇండోనేషియా, బంగ్లాదేశ్ దేశాలలో జరిగిన సదస్సుల్లో పాల్గొన్నారు.

సెల్ టవర్ ఎక్కి.. టీఆర్ఎస్వీ నాయకుడి హల్‌చల్



నిరసన తెలుపుతున్న శివకుమార్

నెక్కొండ, జనవరి 4:టీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేశారంటూ... మనస్తాపానికి గురై ఓ టీఆర్ఎస్వీ నాయకుడు గురువారం సెల్ టవర్ ఎక్కి హల్‌చల్ చేశాడు. వరంగల్ రూరల్ జిల్లా నెక్కొండలో టీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు బండి శివకుమార్ పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారన్న కారణంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు గుంటుక సోమయ్య అతన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేసిన విషయం విదితమే. ఈక్రమంలో ఉద్యమ ద్రోహులకు పార్టీలో విలువనిస్తూ, తెలంగాణ ఉద్యమ కాలం నుంచి టీఆర్ఎస్వీ నాయకుడిగా కొనసాగుతున్న తనను విస్మరించారని శివకుమార్ మనస్తాపం చెందాడు. దీంతో అతడు స్థానిక సెల్ టవర్ ఎక్కి నిరసనకు దిగాడు. ఎస్సై నవీన్‌కుమార్, స్థానిక నాయకులు, విద్యార్థి సంఘాలు సంఘటన స్థలానికి చేరుకొని టవర్ దిగాలని కోరారు. తన సస్పెండ్‌పై ఎంపీపీ గటిక అజయ్‌కుమార్ సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశాడు. ఈ విషయమై మండలంలో పల్లె ప్రగతి కార్యక్రమంలో పాల్గొన్న పెద్ది సుదర్శన్‌రెడ్డి, ఎంపీపీలతో మాట్లాడిస్తానంటూ.. జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్‌నబీ శివకుమార్‌కు హామీ ఇవ్వడంతో టవర్ దిగాడు.

శాంతిభద్రతలకు నిలయంగా రాష్ట్రం

- ప్రజామిత్రృత్వ పోలీసు వ్యవస్థ రావాలి
- ప్రజలు, ప్రభుత్వశాఖల భాగస్వామ్యంతో అభివృద్ధి
- లక్ష్యసాధనలో కమిషనరేట్ పోలీసుల ముందంజ
- డీజీపీ ముదిరెడ్డి మహేందర్‌రెడ్డి

వరంగల్ అర్బన్ క్రైం: జనవరి 4: శాంతిభద్రతలకు నిలయంగా తెలంగాణ నిలవాలని, ప్రజామిత్రృత్వ పోలీసు వ్యవస్థను అమలులోకి తీసుకువచ్చే లక్ష్యంతో పోలీసు సిబ్బంది పని చేయాలని డీజీపీ ముదిరెడ్డి మహేందర్‌రెడ్డి అన్నారు. వరంగల్ పోలీసు కమిషరేట్‌లో అభివృద్ధి పనులను గురువారం పరిశీలించారు. పోలీసు కమిషనరేట్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్‌రూం ఆవిష్కరణ, డీపీవో, మోడల్ పోలీసు స్టేషన్‌లను పరిశీలించారు. తర్వాత కాజీపేటలోని ఎన్ఐటీ సమావేశమందిరంలో కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న సీపీ నుంచి పోలీసు ఠాణాల ఎస్‌హెచ్‌వోలతోసమీక్ష నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

రాష్ట్రానికి రెండో రాజధాని వరంగల్ జిల్లా అని, రాష్ట్ర అభివృద్ధిలో వరంగల్ కమిషనరేట్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. రాష్ట్రంలో ఒకే రకమైన పోలీసు విధానాలు అమలులోకి తెచ్చేందుకు యూనిఫాం సర్వీస్‌లో కృషి చేస్తున్నామన్నారు.



విలేకరుల సమావేశం మాట్లాడుతున్న డీజీపీ మహేందర్‌రెడ్డి

ఉమ్మడి వరంగల్‌లో అభివృద్ధి..

రాష్ట్రం శాంతిభద్రతలకు నిలయంగా ఉండాలన్నారు. ఒక్క హైదరాబాద్‌లోనే కాదు ఉమ్మడి వరంగల్ జిల్లా పెట్టుబడులకు నిలయంగా మారిపోవాలని, దీంతో ఇక్కడి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ఇండస్ట్రీస్, ఇన్వెస్ట్‌మెంట్‌ల ద్వారా తెలంగాణ ఆర్థికంగా బలపడుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి లక్ష్యసాధనలో భాగంగా జిల్లా అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు మెచ్చే విధంగా, నచ్చే విధంగా పోలీసు వ్యవస్థను నడపాలని అధికారులకు దిశ, దశ నిర్దేశించడం జరిగిందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 3 వేల మంది అధికారులు, పోలీసు సిబ్బంది ఒకటే లక్ష్యంతో, ఒకటే కర్తవ్యంతో పని చేయాలని, అన్ని ఠాణాలలో ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని సూచించారు.

ప్రజలే యూనిఫాం లేని పోలీసులు..

ప్రజలే యూనిఫాం లేని పోలీసులు అనే నానుడిని నిజం చేయాలని డీజీపీ సూచించారు. రాష్ట్రంలో ప్రజలకు పోలీసులు ఇంకా ఏ విధమైన సేవలందించాలి ? సమస్యల సాధన కోసం పోలీసులు వ్యవహరించే తీరును ఈ పర్యటనలో అడిగి తెలుసుకుంటున్నట్టు వెల్లడించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, పోలీసు అధికారుల తీరును తెలుసుకునేందుకు త్వరలో డీసీపీ కార్యాలయంలో ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేస్తూ అధికారులకు రేటింగ్ ఇస్తామన్నారు.

సమావేశంలో నార్త్‌జోన్ ఐజీ నాగిరెడ్డి, వరంగల్ పోలీసు కమిషనర్ జి. సుధీర్ బాబు, డీసీపీలు, అడిషనల్ డీసీపీలు, ఏసీపీలు, సీఐలు పాల్గొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఒకే పోలీసింగ్

- డీజీపీ ఎం.మహేందర్ రెడ్డి
- మానుకోటలో ఎస్పీ కార్యాలయ నిర్మాణ స్థల సందర్శన

మహబూబాబాద్, ఆంధ్రజ్యోతి జనవరి4 : రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విధమైన పోలీసింగ్ లక్ష్యంగా ముందుకుసాగుతున్నట్లు రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ జనరల్ పోలీస్(డీజీపీ) ఎం.మహేందర్ రెడ్డి అన్నారు. నూతన సాంకేతిక సహాయంతో ప్రజలు మెచ్చే విధంగా పనిలో మార్పులు తీసుకురానున్నట్లు చెప్పారు. మహబూబాబాద్ పట్టణంలోని శివార్లలో 31 ఎకరాల్లో రూ.10.50కోట్ల వ్యయంతో నిర్మించతలపెట్టిన పోలీస్ సూపరింటెండెంట్ కార్యాలయ స్థలాన్ని గురువారం డీజీపీ సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన భవన సముదాయ నిర్మాణ నమూనాను పరిశీలించి పలు సూచనలు చేశారు.

అనంతరం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హోంగార్డు నుంచి అన్ని స్థాయిల అధికారులు కార్యదీక్ష, అంకితభావంతో పని చేయడానికి వారిని చైతన్యపరుస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని జిల్లా కేంద్రాలు, పోలీస్ కమిషనరేట్ల సందర్శనలో భాగంగా మహబూబాబాద్‌కు వచ్చినట్లు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా ప్రజల సేవకులుగా 24/7, 365 రోజులు పోలీసులు పని చేస్తున్నారని చెప్పారు. ధనిక,పేద, స్త్రీ, పురుష తారతమ్యం, వయోబేధం లేకుండా "యూనిఫాం" సేవలందించడానికి పోలీసులకు దిశానిర్ధేశం చేస్తున్నామని డీజీపీ మహేందర్ రెడ్డి చెప్పారు. సంక్షేమ కార్యక్రమాల్లో కూడా పోలీస్‌శాఖ ముందంజలో ఉందన్నారు.

ఆదర్శం మానుకోట జిల్లా పోలీస్...

నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రజలను పోలీసింగ్‌లో భాగస్వామ్యం చేస్తూ విధి నిర్వహణలో ముందంజలో ఉన్న మానుకోట జిల్లా పోలీసులు ఆదర్శనీయమని డీజీపీ మహేందర్ రెడ్డి కితాబునిచ్చారు. కింది స్థాయి సిబ్బంది, అధికారులను సమన్వయం చేస్తు సంవత్సర కాలంలో జిల్లాలో 99.9శాతం చట్టాన్ని అమలు చేస్తు ప్రజలకు రక్షణగా నిలిస్తున్నారని చెప్పారు. అంతేకాకుండా నేరస్తులకు కఠిన శిక్షలుపడేలా పాటుపడుతున్న ఎస్పీ కోటిరెడ్డిని అభినందించారు. మున్ముందు కూడ ఇదే ఒరవడిని కొనసాగించాలని సూచించారు. సమావేశంలో ఐజీ వై.నాగిరెడ్డి, ఎస్పీ కోటిరెడ్డి, అడిషినల్ ఎస్పీ రావుల గిరీధర్, మానుకోట, తొర్రూరు డీఎస్పీలు నరేష్ కుమార్, రాజరత్నం పాల్గొన్నారు.



మహబూబాబాద్‌లో పోలీస్‌సూపరిండెంట్ కార్యాలయం నిర్మాణ స్థలం వద్ద మ్యాప్, భవన నిర్మాణ నమూనా పరిశీలిస్తున్న డీజీపీ



సింగరాజుపల్లి వద్ద రాస్తారోకో చేస్తున్న రైతులు

24గంటల విద్యుత్ సరఫరా వద్దే వద్దు..

- సింగరాజుపల్లి వద్ద రైతుల రాస్తారోకో

దేవరుప్పుల, జనవరి 4(జనగామ జిల్లా): రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 24గంటల విద్యుత్ సరఫరా వద్దని గురువారం రైతులు రోడ్డెక్కారు. జనగామ-సూర్యాపేట రహదారిలోని సింగరాజుపల్లి బస్ స్టేజి వద్ద నీర్మాల, రాంరాజుపల్లి, సింగరాజుపల్లి గ్రామాల రైతులు గంటపాటు రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా టీ-మాస్ జిల్లా నాయకుడు ఏదునూరి వెంకట్రాజం మాట్లాడుతూ 24గంటల నిరంతర విద్యుత్ అందించడం వల్ల బోర్లు వట్టిపోతున్నాయన్నారు. రైతులకు 12గంటలు నాణ్యమైన విద్యుత్ అందిస్తే సరిపోతుందన్నారు. ప్రభుత్వం వెంటనే దిగి రావాలని డిమాండ్ చేశారు. రాస్తారోకోలో సింగారపు రమేష్, రైతు సంఘం మండల కార్యదర్శి చొప్పరి సోమయ్య, సీఐటీయూ మండల కార్యదర్శి పయ్యాంల భిక్షపతి, రైతులు లేగ రామ్మోహన్‌రెడ్డి, కాడబోయిన గణేష్, ఎడ్ల రవి, చిటుకుల రంగారెడ్డి, వడ్లకొండ సత్త్య, సైదులురెడ్డి, చంద్రారెడ్డి, సోమిరెడ్డి, రాజు, మహేందర్, లాలు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

జనగామలో దొంగనోట్ల ముఠా అరెస్టు

- రూ.1.12 లక్షల నకిలీ నోట్లు, రెండు కార్లు, ప్రింటర్ స్వాధీనం
- నిందితుల్లో ఇద్దరితో పాటు ఓ మహిళ

జనగామ టౌన్, జనవరి 4: నకిలీ నోట్ల తయారీ, పంపిణీకి పాల్పడుతున్న అంతర్ జిల్లా ముఠా సభ్యులను అరెస్టు చేసి నకిలీ నోట్లు తయారీ సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు జనగామ వెస్ట్‌జోన్ డీసీపీ ఎం.మల్లారెడ్డి తెలిపారు. జనగామ సర్కిల్ కార్యాలయంలో గురువారం ఏసీపీ వి.బాపురెడ్డి, సీఐ ముసికె శ్రీనివాస్, ఎస్ఐలు సంతోషం రవీందర్, పరమేశ్వర్‌లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఠా సభ్యుల అరెస్ట్ వివరాలు అందించారు. ఓ మహిళతో పాటు మరో ఇద్దరిని అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ చేయడం జరిగిందన్నారు. డీసీపీ కథనం ప్రకారం..

గతేడాది డిసెంబర్ 29న పట్టణంలోని గిర్నిగడ్డ చౌరస్తా వద్ద శ్రీభవాని బ్యాంగిల్ స్టోర్‌లోకి కారులో వచ్చిన ఓ మహిళ రూ.2వేల నోటు ఇచ్చి రూ.270 విలువగల వస్తువులు కొనుగోలు చేయగా మిగతా 1730 రూపాయలు తీసుకొని వెళ్లిపోయింది. కొద్దిసేపటికి నోటుపై అనుమానం వచ్చిన షాపు యజమాని నకిలీ నోటుగా గుర్తించి, పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు, సమీపంలోని సీసీ కెమెరా ద్వారా బ్యాంగిల్ స్టోర్‌కు వచ్చిన కారు నెం.ఏపీ360405గా గుర్తించి వివరాలు సేకరించారు. కారు హన్మకొండ ప్రాంతంగా గుర్తించి కారు మరమ్మతులు చేసిన గ్యారేజీ ద్వారా నిందితుడి ఫోన్ నెంబర్ తీసుకొని దర్యాప్తు ముమ్మరం చేశారు. తీవ్ర గాలింపు అనంతరం హన్మకొండ వినాయకనగర్‌లో ఓ మహిళతో పాటు ఇద్దరిని పట్టుకొని విచారించగా దొంగనోట్ల తయారీ, చలామణి బాగోతం బయటపడింది.

ముఠాకు చెందిన బెజవాడ రాజీవ్ స్వస్థలం నల్గొండ జిల్లా మిర్యాలగూడ కాగా జీవనోపాధికి కోసం మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో ఉంటూ ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈక్రమంలో చాందిని అనే మహిళ భర్త వదిలేయగా ఇద్దరు కుమారులు షఫీ, రఫీలతో కలిసి ఉంటోంది. ఆమెతో పరిచయం పెంచుకున్న రాజీవ్ సహజీవనం సాగిస్తూ హన్మకొండ వినాయకనగర్‌కు మకాం మార్చాడు. రాజీవ్ చాందినితో పాటు ఆమె కుమారుడు షఫీ దొంగ నోట్ల చలామణి, ముద్రణ పథకం ఆలోచించి హెచ్‌పీ కలర్ ప్రింటర్ కొనుగోలు చేసి 2వేల దొంగ నోట్ల ప్రింట్ ప్రారంభించారు. రెండువేల నోట్లను చాకచక్యంగా ముద్రించి కారులో వెళ్లి జనగామ, హుజురాబాద్, నర్సంపేట, హుస్నాబాద్, జమ్మికుంట, సిద్దిపేట, పరకాలలో చలామణి చేశారు. ఏడు లక్షలకు పైగా నకిలీ నోట్లు ముద్రించి చలామణి చేశారు. బ్యాంక్‌లో రూ.1.30 లక్షలు డిపాజిట్ చేశారు. ఇతర డబ్బులను విలాసాలకు ఖర్చు చేశారు.

వినాయకనగర్‌లోని నివాసం వద్ద వారిని అరెస్ట్ చేసి, రెండు కార్లు, రూ.1.12 లక్షల నగదు అన్నీ రెండు వేల నకిలీ నోట్లు, రెండు రెండువేల అసలు నోట్లు, 10వేల నగదు, హెచ్‌పీ ప్రింటర్, నోట్లను ముద్రించి కాగితాలు, ఇతర డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. కేసు దర్యాప్తులో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులను డీసీపీ మల్లారెడ్డి అభినందించారు.



నిందితుల అరెస్టు చూపుతున్న డీసీపీ మల్లారెడ్డి

జిల్లాలో డీజీపీ తొలి అడుగు..

4.30గంటలపాటు సాగిన పర్యటన

2018 టెక్నికల్ పోలీసింగ్ : సమీక్షలో డీజీపీ



మహబూబాబాద్ ఎన్టీఆర్ స్టేడియం వద్ద డీజీపీకి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలుకుతున్న ఎస్పీ కోటిరెడ్డి

మహబూబాబాద్ టౌన్, జనవరి 4 : డీజీపీ ఎం.మహేందర్ రెడ్డి గురువారం తొలి సారిగా మహబూబాబాద్ జిల్లాలో పర్యటించారు. హైదరాబాద్ నుంచి ఐజీ నాగిరెడ్డితో కలసి ప్రత్యేక హెలిక్యాప్టర్‌లో ఉదయం 10:30గంటలకు మహబూబాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియానికి చేరుకున్నారు. ఆయనకు ఎస్పీ కోటిరెడ్డి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో పట్టణ శివారులోని గుమ్మునూర్ ప్రాంతంలో నిర్మించనున్న జిల్లా పోలీస్‌సూపరింటెంట్ కార్యాలయం భవన స్థలానికి చేరుకున్నారు. అక్కడే ఏర్పాటు చేసిన భవన నిర్మాణ నమూన మ్యాప్‌ను క్షుణంగా పరిశీలించారు. ఎన్ని బ్లాక్‌లు, ఎక్కడెక్కడ ఏయే కార్యాలయాలు వస్తాయని అడిగితెలుసుకున్నారు. కొన్ని మార్పులు చేర్పులను చేశారు. అక్కడి నుంచి జిల్లా పోలీస్ కార్యాలయానికి చేరుకున్నారు. పోలీస్‌ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. పలు విభాగాల కార్యాలయాలను పరిశీలించారు. సుమారు 4.30గంటలపాటు జిల్లాలో ఆయన పర్యటన సాగింది. తిరిగి సాయంత్రం 3గంటలకు ప్రత్యేక హెలిక్యాప్టర్‌లో వరంగల్‌కు బయలుదేరి వెళ్లారు. డీజీపీ పర్యటన సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా అడుగడుగున్న పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

జిల్లా పోలీసుల పనితీరు బేష్..

అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో అన్ని స్థాయిల అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకుంటూ సంవత్సర కాలంలో నేరాల నియంత్రణకు పాటుపడుతూ 99.9శాతం ప్రజలను పోలీసింగ్‌లో భాగస్వామ్యం చేసిన ఎస్పీ కోటిరెడ్డిని డీజీపీ మహేందర్ రెడ్డి అభినందించారు. మహబూబాబాద్ జిల్లా పోలీసుల పనితీరు బేష్ అని కొనియాడారు. వారు అన్ని జిల్లాలకు ఆదర్శమని చెప్పారు. మున్ముందు కూడ ఇదే ఒరవడిని కొనసాగించాలని సూచించారు.

మహబూబాబాద్ ఎస్పీ కార్యాలయంలో 2017లో నేరాల నియంత్రణ, సామాజిక పోలీసింగ్ కార్యక్రమాలపై ఎస్పీ కోటిరెడ్డి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డీజీపీకి వివరించారు. అనంతరం జిల్లా పోలీస్ అధికారుల సమీక్షలో డీజీపీ మాట్లాడుతూ ఈ సంవత్సరాన్ని ఇయర్ ఆఫ్ టెక్నాలజీ, సిటిజన్ ఫ్రెండ్లీ పోలీస్‌గా ప్రకటిస్తామని చెప్పారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని చెప్పారు. సెఫ్టీ సెక్యూర్టీలో భాగంగా అత్యవసరంగా స్పందించడం, నేరాలను నిరోధించడం, ట్రాఫిక్ అవసరమైన సమాచార సేకరణ నేరాల విచారణలో అతిముఖ్యమైనవన్నారు. మారుతున్న కాలానుగుణంగా సాంకేతికతను ఉపయోగించుకోవాలన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పోలీసులు పని చేయాలని సూచించారు. సుమారు గంటకు పైగా పోలీసులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలోని మానుకోట, తొరూరు డీఎస్పీలు ఆంగోతు నరేష్‌కుమార్, రాజారత్నం, సీఐలు జబ్బారు, ముత్తిలింగం, శ్రీనివాస్‌నాయక్, రమేష్‌నాయక్, రమేష్, రాజయ్య డీజీపీ పర్యటనలో పాల్గొన్నారు.



పోలీస్‌సూపరిండెంట్ కార్యాలయం నిర్మాణ స్థలాన్ని పరిశీలిస్తున్న డీజీపీ మహేందర్ రెడ్డి, ఐజీ నాగిరెడ్డి, ఎస్పీ కోటిరెడ్డి



పోలీసులచే గౌరవ వందనం స్వీకరిస్తున్న డీజీపీ మహేందర్ రెడ్డి



ఎస్పీ కార్యాలయంలో ఫోటో ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న డీజీపీ

తునికాకు సేకరణకు మంగళం?

- **వైల్డ్‌లైఫ్ ప్రొటెక్షన్ యాక్టుతో నిషేధం విధించిన ప్రభుత్వం**
- **వేల కుటుంబాలకు ఆదాయం కరువు**

గూడూరు, జనవరి 4 : ప్రతీ ఏడు వేసవిలో వేలాది కుటుంబాలకు ఆదాయం సమకూర్చి పెడుతున్న తునికాకు సేకరణను కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం నుంచి నిలిపివేసింది. జిల్లాలోని గూడూరుతో పాటు కొత్తగూడ, ఓటాయి గ్రామాల్లో తునికాకు సేకరణపై నిషేదం విధించడంతో కాంట్రాక్టర్ల వద్ద పనిచేసే కళ్లేదార్లకు కూడా ఉపాధి లేకుండా పోయింది. వైల్డ్‌లైఫ్ ప్రొటెక్షన్ యాక్టు (వన్య ప్రాణుల సంరక్షణ చట్టం) ప్రకారం ఈ నిషే దం విధించినట్లు ఫారెస్టు అధికారులు స్పష్టం చేస్తున్నారు. తునికాకు సేకరణ సమయంలో వన్యప్రాణుల స్థావరాలైన గుహలు, నీటి ప్రదేశాలను తునికాకు కూలీలు గుర్తించి వేటగాళ్లకు సమాచారం అందిస్తున్నారని దీంతో విద్యుత్ ఉచ్చులు ఏర్పాటు చేసి వన్యప్రాణులను వేటాడుతున్నారన్న నెపంతో కేంద్ర ప్రభుత్వం తునికాకు సేకరణకు మంగళం పాడినట్లు తెలుస్తోంది. దీనికితోడు తునికాకు చెట్లను మొదళ్లను కూడా నాశనం చేస్తున్నారని ప్రభుత్వం భావిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అంతేకాకుండా తునికాకు సేకరణకు ముందు చేపట్టే ప్రూనింగ్ ప్రక్రియతో అడవుల్లోని చెట్లు అగ్గికి ఆహుతి అవుతున్నాయని, దీంతో హరితహారంతోపాటు పర్యావరణం దెబ్బతింటుందన్న ఉద్దేశ్యంతో తునికాకు సేకరణను నిలిపివేస్తున్నట్లు సమాచారం.

ఆదాయం కోల్పోనున్న వేల కుటుంబాలు

ప్రతీ సంవత్సరం వేసవిలో గిరిజన, గిరిజనేతర కుటుంబాలు పెట్టుబడి లేని తునికాకు సేకరణను ఉపాధిగా ఎంచుకున్నారు. దీని ద్వారా ఒక్కో వ్యక్తి రోజుకు కనీసం రూ.400 నుంచి రూ.500 వరకు సంపాదించేవారు. ప్రతీ కుటుంబం నుంచి ఇద్దరు లేక ముగ్గురు చొప్పున తునికాకు సేకరణలో పాల్గొనేవారు. దీని ద్వారా వచ్చిన ఆదాయంతో సంవత్సరంపాటు జీవనం సాగించేవారు. వంద తునికాకు కట్టకు రూ1.25 చొప్పున కాంట్రాక్టర్లు అందింస్తారు. గూడూరులో రెండు, మట్టెవాడలో రెండు, భూపతిపేటలో ఒకటి, కొత్తగూడలో రెండు, ఓటాయిలో రెండు యూనిట్ల ద్వారా తునికాకు సేకరణ చేపట్టేవారు. గూడూరు రేంజ్ పరిధిలోని యూనిట్ల ద్వారా గత సంవత్సరం 7 లక్షల బస్తాల లక్ష్యానికి గానూ 6,958,799 బస్తాలను సేకరించారు. ఈ సంవత్సరం తునికాకు సేకరణపై ప్రభుత్వం నిషేధం విధించడంతో తునికాకు సేకరణపై ఆధారపడిన వేల కుటుంబాలు అయోమయానికి గురువుతున్నారు. కళ్లేం దార్లుగా పనిచేసే సుమారు 50 మంది కూడా ఉపాధి అవకాశం కోల్పోవాల్సి వస్తోంది. ఈ నిషేధాన్ని తొలిగించాలని గిరిజన సంఘాలతో పాటు వామపక్ష పార్టీలు కోరుతున్నాయి. వేల కుటుంబాలకు ఆదాయం వచ్చే తునికాకు సేకరణపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని పలువురు కోరుతున్నారు.

12న ముగ్గురు మంత్రుల రాక

అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేయనున్న హరీష్, తుమ్మల, ఇంద్రకిరణ్

వెల్లడించిన ఎంపీపీ బజ్జూరి ఉమ, జడ్పీటీసీ కవిత

కురవి, జనవరి 4 : అనివార్య కారణాలతో వాయిదా పడిన మంత్రుల పర్యటన ఎట్టకేలకు ఖరారైంది. ఈ నెల 12న ముగ్గురు మంత్రులు జిల్లాకు రానున్నట్లు కురవి ఎంపీపీ బజ్జూరి ఉమ, జడ్పీటీసీ కొంతం కవిత, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట లాలయ్య తెలిపారు. కురవి మండలం అయ్యగారిపల్లిలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సారెస్పీ కాల్వల పునరుద్ధరణ పనులకు రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు కురవిలో శంఖుస్థాపన చేయనున్నారని పేర్కొన్నారు. మొగిలిచర్ల నుంచి కురవి వరకు డబుల్ రోడ్డు పనులకు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు శంఖుస్థాపన చేయనున్నారు. అలాగే ముఖ్యమంత్రి కేసీఆర్ కురవి ఆలయ అభివృద్ధికి ప్రకటించిన రూ.5కోట్ల పనులకు దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరన్‌రెడ్డి శంఖుస్థాపన చేయనున్నారని పేర్కొన్నారు. అనంతరం కురవి నాగేంద్రస్వామి ఆలయంలో జరిగే బహిరంగ సభలో ముగ్గురు మంత్రులు పాల్గొంటారన్నారు. నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో కురవి దేవాలయ చైర్మన్ బాదావత్ రాజునాయక్, బజ్జూరి పిచ్చిరెడ్డి, ముండ్ల రమేష్, బండి యతిరాజ్, బాదావత్ శ్రీను, నల్ల ఉపేందర్ పాల్గొన్నారు.



అయ్యగారిపల్లిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ బజ్జూరి ఉమ

రేపు సీఎం పీఎస్ స్మితాసభర్వాల్ రాక

- జేసీ దామోదర్‌రెడ్డి

మరిపెడ, జనవరి 4: ఈ నెల 6న సీఎం పర్సనల్ సెక్రటరీ స్మితాసభర్వాల్ మరిపెడకు రానున్నారని జిల్లా జాయింట్ కలెక్టర్ దామోదర్‌రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకులంలో హెలీప్యాడ్ ఏర్పాట్లను తొర్రూర్ ఆర్డీవో కృష్ణవేణితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ మండలంలోని అబ్బాయిపాలెం శివారు ఎదళ్ళగుట్ట వద్ద ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న మిషన్ భగీరథ పనులను పరిశీలించి అనంతరం మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ ఆర్డీవో కృష్ణవేణి, ఆర్అండ్‌బీ డీఈ రవీందర్‌నాయక్, మిషన్ భగీరథ ఈఈ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



మండలంలోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకులం వద్ద హెలీప్యాడ్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న జేసీ దామోదర్‌రెడ్డి, ఆర్డీవో కృష్ణవేణి



పంచాయతీల్లో 'ముందస్తు' ముచ్చట్లు

గత స్థానిక సంస్థల ఎన్నికల వ్యయ వివరాలను నివేదించని ప్రజాప్రతినిధులు, అభ్యర్థులపై ఎన్నికల సంఘం (ఈసీ) మూడేళ్లపాటు అనర్హత వేటు విధించింది. ఫలితంగా ఆయా స్థానాల్లో ప్రస్తుతమున్న ప్రజాప్రతినిధులు ఈ ఏడాది ఆగస్టులో జరుగనున్న పంచాయతీ ఎన్నికల్లో తిరిగి పోటీచేసే అవకాశాన్ని కోల్పోయారు. ఈనేపథ్యంలో సదరు 'స్థానిక' పీఠాలపై కొలువుతీరేందుకు కొత్తవారు సన్నాహాలు చేసుకుంటున్న నేపథ్యంలో పరిశీలనాత్మక కథనమిది.

- ఎన్నికల వ్యయం చూపని ప్రజాప్రతినిధులపై వేటుతో రాజుకున్న వేడి
- అనర్హతకు గురైన అభ్యర్థుల స్థానాలపై ఆశావహుల కన్ను
- మద్దతు తెలపాలంటూ సానుకూల వర్గాలతో మంతనాలు
- మేలోనే పంచాయతీ ఎన్నికలంటూ ఊహాగానాలు

హన్మకొండ, ఆంధ్రజ్యోతి

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసి.. ఫలితాలు వెలువడిన 45 రోజుల్లోగా ఎన్నికల వ్యయంపై నివేదించని 8వేల మంది స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులపై ఈసీ అనర్హత వేటు విధించిన అంశం ఇటీవల రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అనర్హత వేటుకు గురైన వారు ఈ ఏడాది ఆగస్టులో జరగనున్న పంచాయతీ ఎన్నికలు, 2019లో జరిగే మునిసిపల్, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే అవకాశాన్ని కోల్పోయారు.

కమలాపూర్, ఎల్కతుర్తి మండలాల వారే అధికం..

2013 స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, వార్డుసభ్యుల స్థానాలకు పోటీచేసిన అభ్యర్థులంతా ఎన్నికల ఖర్చుల వివరాలను హన్మకొండలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో అందించాలి.. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల్లో దాదాపు 571 మంది ఈ వివరాలను సకాలంలో అందజేయలేదు. వీరందరిపైనా అనర్హత వేటు పడనున్నట్లు తెలుస్తోంది. కాగా, ఈ అభ్యర్థుల్లో అత్యధికంగా కమలాపూర్, ఎల్కతుర్తి మండలాలవారే ఉండటం గమనార్హం.

గడువులోపే ఎలక్షన్ సైరన్..

సర్పంచ్‌లు, వార్డు సభ్యుల పదవీ కాలం ఈ ఏడాది ఆగస్టు 2తో ముగియనుంది. ఆలోగా ఎన్నికలు నిర్వహించడానికి ఈసీ రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. గడువులోగా ఎన్నికలు నిర్వహిస్తామని ఇటీవల సీఎం కేసీఆర్ చేసిన ప్రకటన కూడా అందుకు బలం చేకూర్చుతోంది. ఓటర్ల జాబితా సవరణ, పోలింగ్ బూత్‌ల ఏర్పాటు, బ్యాలెట్ బాక్సులను సమకూర్చుకోవడం వంటి పనులను జిల్లా యంత్రాంగాలు మొదలుపెట్టాయి.

'కొత్త' ప్రయత్నాలు ముమ్మరం..

ప్రజాప్రతినిధులు అనర్హత వేటు బారిన పడనున్న స్థానాలపై కొత్తవారు కన్నేశారు.. గడువుకు మూడునెలల ముందే అంటే మే నాటికే గ్రామపంచాయతీలకు ఎన్నికలు రావచ్చనే ఊహాగానాలు చక్కర్లుకొడుతున్నాయి. ఈ పరిస్థితిని తమకు అనుకూలంగా మల్చుకొని, సానుకూల వర్గాల మద్దతుతో గెలుపు సాధించాలని ఉవ్విళ్లూరు తున్నారు పలువురు ఆశావహులు. మరికొందరు ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ పదవులకు గాలం వేసే పనిలో పడ్డారు.

పెరగనున్న పంచాయతీల సంఖ్య..

2013లో ఉమ్మడి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. అప్పటికి మొత్తం 962 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. తండాలు, గూడేలను పంచాయతీలుగా చేయనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన దరిమిలా ఆ సంఖ్య మరింత పెరగనుందని సమాచారం. ఇప్పటికైతే వరంగల్ అర్బన్ జిల్లాలో 304, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 165, మహబూబాద్ జిల్లాలో 214, జనగామ జిల్లాలో 86 తండాలు, గూడేలను గ్రామపంచాయతీలుగా చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందాయి. జిల్లాల విభజన తర్వాత తొలిసారిగా పంచాయతీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈసారి ఎన్నికల తీరు కాస్త భిన్నంగా, ఉత్కంఠభరితంగానూ ఉండొచ్చు.

ఆ తర్వాత ఎంపీపీ, జడ్పీటీసీ ఎన్నికలే..

పంచాయతీ ఎన్నికల తర్వాత ఎంపీపీ, జడ్పీటీసీ, పురపాలక సంఘాల ఎన్నికలు ఉంటాయి. ఉమ్మడి జిల్లాలో 50 ఎంపీపీ, 50 జడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. 760 ఎంపీటీసీ అభ్యర్థులను కూడా ఎన్నుకోవాల్సి ఉంటుంది. అనంతరం ఎంపీలు, జడ్పీటీసీలు జిల్లా పరిషత్ చైర్మన్‌ను ఎన్నుకుంటారు. వీరి పదవీ కాలం మరో ఏడాదితో ముగియనుంది.

అందని వేసవి సెలవుల పీపీఎల్స్

- పీఎస్, యూపీఎస్‌ల ప్రధానోపాధ్యాయుల నిరీక్షణ
- రెండేళ్లుగా ఎదురుచూపులు

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: ప్రభుత్వ పీఎస్‌లు, యూపీఎస్‌లు ప్రధానోపాధ్యాయులు 2016 వేసవి సెలవుల్లోనూ విధులు నిర్వర్తించారు. ప్రభుత్వం ఆహార భద్రత పథకం కింద విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించే బాధ్యతలు అప్పగించింది. దీనిలో భాగంగా వంట చేసే ఏజెన్సీల ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో హెడ్మాస్టర్లు వేసవి సెలవుల్లో పని చేశారు. ఒక్క రోజు కూడ వాడుకోకుండా రోజూ పాఠశాలలకు వెళ్లినా ఇప్పటి దాకా వేసవి సెలవుల పీపీఎల్స్ మంజూరు కాలేదు.. వాటికి సమానమైన నగదైనా అందని వైనంపై వివరాలివీ..

2016 వేసవి సెలవుల్లో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పిల్లలకు ఆట, పాటలు, పద్యాలు పాడించి మధ్యాహ్న భోజనం పెట్టించారు హెచ్‌ఎంలు. ఈ కార్యక్రమం 2016 ఏప్రిల్ 16 నుంచి జూన్ 11 వరకు 53 రోజులపాటు కొనసాగింది. అన్ని రోజులు దాదాపు అన్ని పీఎస్‌లు, యూపీఎస్‌లలో హెచ్‌ఎంలు, హైస్కూళ్లలో సెకండ్ హెచ్‌ఎంలు, టీచర్లు, ఇన్‌చార్జీ హెచ్‌ఎంలు బాధ్యతలు నిర్వర్తించారు. అయితే సెలవుల్లో పని చేసిన ఉపాధ్యాయులకు వాస్తవానికి 24 రోజులు పీపీఎల్స్ మంజూరు చేస్తారని అంతా ఆశించారు. 2016 జూన్‌లో ఏడాది స్కూళ్ల ప్రారంభం కాగానే ఇవి రావాల్సి ఉండగా ఏడాది గడిచినా ఇంత వరకు అతీ గతీ లేదు.

డిక్లరేషన్ తీసుకున్నా.. ఫలితం సున్నా

అయితే విధులు నిర్వర్తించిన తర్వాత ప్రభుత్వం హెచ్‌ఎంల నుంచి ఒక డిక్లరేషన్ తీసుకుంది. దానిలో పీపీఎల్స్ అయితే పీపీఎల్స్ లేదా వాటి బదులు నగదు ఎంత అవుతుందో మొత్తం రాయించి తీసుకున్నారు. ఇక ఏదో ఒకటి మంజూరవుతుందని అంతా ఆశపడ్డారు. సుమారు రెండేళ్ళ గడిచినా ఏదీ మంజూరు కాకపోవడంతో తీవ్ర ఆవేదన చెందుతున్నారు.

53 రోజులు పనిచేసినా.. మొండిచెయ్యే మిగిల్చారు

ఏటా హైస్కూళ్లలో టెన్త్ సప్లిమెంటరీ పరీక్షల ఫీజు చెల్లించడానికి హెచ్‌ఎంలు, పరీక్షల ఇన్‌చార్జీ టీచర్లకు పీపీఎల్స్ ప్రభుత్వం మంజూరు చేస్తోంది. పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదలైన తర్వాత తేదీ నుంచి జూన్ 12 వరకు లెక్కించి వారికి మంజూరు చేస్తారు. 2016లో వారికి 17 రోజుల పీపీఎల్స్ ఎప్పుడో వారికి మంజూరయ్యాయి. 25 రోజులు పని చేసిన వారికి 17 పీపీఎల్స్ మంజూరైతే 53 రోజులు పని చేసిన వారికి ఇంత వరకు ఎందుకు మంజూరు చేయలేదని హెడ్మాస్టర్లు ప్రశ్నిస్తున్నారు.

21న టీపీఎఫ్ భారీ బహిరంగ సభ

వరంగల్ డిక్లరేషన్ జరిగి 20 ఏళ్లయిన సందర్భంగా కార్యక్రమం

పంజాగుట్ట/హైదరాబాద్: తెలంగాణ ఉద్యమానికి బీజం వేసిన వరంగల్ డిక్లరేషన్ జరిగి 20 ఏళ్లు గడిచాయి. ఈ సందర్భంగా ఈ నెల 21న తెలంగాణ ప్రజాఫ్రంట్(టీపీఎఫ్) ఆధ్వర్యంలో హన్మకొండలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో భారీ బహిరంగ సభ జరగనుంది. ములుగు రోడ్డు నుంచి ర్యాలీగా బయలుదేరి సభా వేదిక వద్దకు సంఘం నాయకులు చేరుకోనున్నారు. సోమాజిగూడలోని హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రొఫెసర్ హరగోపాల్, విరసం నేత వరవరరావు, పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ లక్ష్మణ్, టీపీఎఫ్ అధ్యక్షుడు నలమాస కృష్ణ, సాంబశివరావు, చైతన్య మహిళా సంఘం అధ్యక్షురాలు దేవేంద్ర పాల్గొన్నారు. ఈసందర్భంగా 'ప్రజాస్వామిక తెలంగాణా సాధనకు పోరాడుదాం.. వరంగల్ డిక్లరేషన్‌కు 20 ఏళ్లు' అనే శీర్షికన ప్రచురించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. పోరాటాలతో ఏర్పడిన తెలంగాణలో ప్రజాస్వామిక పోరు లేకుండా చేయాలని సర్కారు యత్నిస్తోందని హరగోపాల్ ఆరోపించారు. ప్రజల ఆకాంక్షల మేరకు ప్రభుత్వాలు పనిచేయాలే కానీ నిర్బంధాలతో కాదన్నారు. ప్రతిఘటన ఎలా ఉండాలో ప్రజలకు బాగా తెలుసన్నారు. సాయుధ పోరాటం, నక్సల్‌బరీ ఉద్యమాలు ఇక్కడి నుంచే వచ్చాయన్నారు. 1997 డిసెంబర్ 28,29 తేదీల్లో వరంగల్‌లో అఖిల భారత ప్రజా ప్రతిఘటన వేదిక ఆధ్వర్యంలో లక్షలాది మంది సమక్షంలో వరంగల్ డిక్లరేషన్‌ను ప్రకటిస్తామన్నారు. ప్రధానంగా 60 డిమాండ్‌లు ముందుకు వచ్చాయని, వాటి పరిష్కారంతోనే సంపూర్ణ తెలంగాణ సాధించినట్లు అవుతుందన్నారు. ఈ నెల 21న జరిగే సభను భగ్నం చేసేందుకు ప్రభుత్వం పలువిధాలుగా యత్నిస్తోందన్నారు. గతంలోనే చంద్రబాబు హయాంలో రెండున్నర లక్షల మందితో వరంగల్ డిక్లరేషన్ సభను నిర్వహించామన్నారు వరవరరావు. ఆ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ కూడా పాల్గొన్నారని గుర్తుచేశారు. తెలంగాణలోని 7 మండలాలను ప్రభుత్వం ఏపీకి అప్పగించిందన్నారు. భౌగోళిక తెలంగాణ ఇంకా ఏర్పడలేదన్నారు. పాలమూరులో కరువు, వలసలు ఆగలేదని , ఆదిలాబాద్‌లో గోండులు, మహబూబ్‌నగర్‌లో చెంచుల జీవితాల్లో మార్పు రాలేదన్నారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా సభను నిర్వహించి తీరుతామన్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రజా సంఘాల ప్రతినిధులు శాతవాహన విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సూరేపల్లి సుజాతపై జరిగిన దాడిని ఖండించారు. మందకృష్ణ మాదిగ ఉపవాసదీక్షను భగ్నంచేసి పోలీసులే ఎత్తుకెళ్లారన్నారు. బహిరంగ సభ సందర్భంగా ప్రజా కళా మండలి కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సమావేశంలో టీపీఎఫ్ ఉపాధ్యక్షుడు రవిచంద్ర, పౌరహక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి నారాయణరావు, కావలి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వరవరరావు, హరగోపాల్, తదితరులు

మేడారానికి దిశానిర్దేశం



- భక్తుల సౌకర్యార్థం మేడారానికి రూట్‌మ్యాప్ రూపొందించిన రాష్ట్ర ప్రభుత్వం
- జాతరలో రెండోసారి వన్‌వే పద్ధతే
- కొత్తగా కాటారం - కాల్వపల్లి వన్‌వే ఏర్పాటు
- సిరోంచ నుంచి కాళేశ్వరం, కాటారం మీదుగా కొత్తరూట్

ఆంధ్రజ్యోతి, భూపాలపల్లి

అశేష భక్తజనం తరలొచ్చే మేడారం మహాజాతరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక రూట్ మ్యాప్‌ను రూపొందించింది. ఇరుగు పొరుగు జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి పోటెత్తే భక్తుల రాకపోకలకు దిశానిర్దేశం చేసేలా మ్యాప్ సిద్ధమైంది. గతంలో రూపొందించిన రూట్‌మ్యాప్‌కు కొత్తగా కాటారం - కాల్వపల్లి వన్‌వే దారి అదనంగా చేరడం గమనార్హం. అవిభక్త కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలతో పాటు మహారాష్ట్రలకు మేడారం నుంచి తిరుగుముఖం పట్టే భక్తులకు ఈ రూట్ ఎంతో ఉపయోగపడనుంది. వరుసగా రెండోసారి జాతరకు వన్‌వే అమలు చేయనుండటంతో ట్రాఫిక్ కష్టాలూ తీరనున్నాయి. ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు జాతర జరుగనున్న సంగతి తెలిసిందే.

హైదరాబాద్, వరంగల్ - మేడారం

రాక హైదరాబాద్, వరంగల్ వైపు నుంచి వచ్చే భక్తులు వాహనాల్లో ములుగు, జంగాలపల్లి, పస్రా మీదుగా నార్లాపూర్ నుంచి మేడారానికి చేరుకోవచ్చు. అయితే ప్రైవేటు వాహనాలను నార్లాపూర్ సమీపంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలకు తరలిస్తారు. ఆర్టీసీ బస్సులైతే మేడారం ఆర్టీసీ బస్టాండ్ దాకా వెళ్తాయి.

పోక వన్‌వే కావడంతో భక్తులు మేడారం నుంచి బయలుదేరి నార్లాపూర్, బయ్యక్కపేట, గొల్లబుద్ధారం, రాంపూర్, కమలాపూర్ క్రాస్‌రోడ్డు నుంచి భూపాలపల్లి, పరకాల, గూడెప్పాడ్ మీదుగా హన్మకొండ, హైదరాబాద్‌కు చేరుకోవచ్చు.

కరీంనగర్, ఆదిలాబాద్ - మేడారం

రాక అవిభక్త కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లోని మంచిర్యాల, బెల్లంపల్లి, గోదావరిఖని, పెద్దపల్లి, రామగుండం నుంచి ప్రైవేటు వాహనాల్లో వచ్చే భక్తులు కాటారం, భూపాలపల్లి, గాంధీనగర్ క్రాస్‌రోడ్డు, గణపురం, వెంకటాపురం, జంగాలపల్లి, పస్రా మీదుగా మేడారం చేరుకోవచ్చు.

పోక తిరుగు ప్రయాణంలో కాల్వపల్లి, సింగారం, స్తంభంపల్లి, బోర్లగూడెం, రేగులగూడెం, యామన్‌పల్లి, చింతకానిక్రాస్, కాటారం నుంచి మంథని మీదుగా ఆయా జిల్లాలకు చేరుకోవచ్చు.

హోల్డింగ్ పాయింట్లు ఇవీ..

జాతర సందర్భంగా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు హోల్డింగ్ పాయింట్లను ఏర్పాటు చేస్తున్నారు. గతంలో ఉన్న వాటినే పునరుద్ధరించనున్నారు. ముఖ్యంగా వరంగల్ రూట్‌లోని మల్లంపల్లి, జాకారం, ములుగు, జంగాలపల్లి, మచ్చాపురం వద్ద హోల్డింగ్ పాయింట్లు ఉంటాయి. వీటితోపాటు మేడారం నుంచి కరీంనగర్, ఆదిలాబాద్, మహారాష్ట్ర, సిరోంచ ప్రాంతాలకు తిరిగి పయనమయ్యే భక్తుల సౌకర్యార్థం కాల్వపల్లి, రేగులగూడెం, కాటారం, మహదేవపూర్, కాళేశ్వరం వద్ద హోల్డింగ్‌పాయింట్లు ఉంటాయి. మేడారం నుంచి భద్రాచలం, ఛత్తీస్‌గఢ్ వైపునకు వెళ్లే మార్గంలోని చినబోయినపల్లి, ఏటూరునాగారం, కమలాపూర్ వద్ద హోల్డింగ్‌పాయింట్లు ఏర్పాటు చేశారు.

సిరోంచ, కాళేశ్వరం - మేడారం

రాక మహారాష్ట్రలోని సిరోంచ నుంచి మేడారానికి వచ్చే భక్తులకు ఈసారి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించింది. గోదావరిపై కాళేశ్వరం వద్ద వంతెన నిర్మాణం జరగడంతో మేడారం చేరుకునేందుకు మార్గం సుగమమైంది. సిరోంచ నుంచి వంతెన మీదుగా కాళేశ్వరం, మహదేవపూర్, కాటారం, భూపాలపల్లి, గాంధీనగర్ క్రాస్, గణపురం, వెంకటాపురం, జంగాలపల్లిక్రాస్, పస్రా, నార్లాపూర్ మీదుగా మేడారానికి చేరుకోవచ్చు.

పోక మేడారం నుంచి కాల్వపల్లి మీదుగా సింగారం, బోర్లగూడెం, రేగులగూడెం, యామన్‌పల్లి, చింతకానిక్రాస్, కాటారం, మహదేవపూర్, కాళేశ్వరం వంతెన మీదుగా సిరోంచ, మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాలకు వెళ్లొచ్చు.

ఛత్తీస్‌గఢ్, భద్రాచలం - మేడారం

రాక ఛత్తీస్‌గఢ్, పాత ఖమ్మం జిల్లా పరిధిలోని భద్రాచలం, మణుగూరు, కొత్తగూడెం, పాల్వంచ, చర్ల నుంచి వచ్చే భక్తులు వాజేడు సమీపంలోని ముల్లకట్ట బ్రిడ్జి మీదుగా ఏటూరునాగారం చేరుకుంటారు. ఇక్కడి నుంచి చిన్నబోయినపల్లి, షాపెల్లి రోడ్డు, మల్యాల, కొండాయి మీదుగా ఊరట్టం నుంచి మేడారం చేరుకోవచ్చు.

పోక మేడారం నుంచి తాడ్వాయి, ఏటూరునాగారం మీదుగా ఆయా ప్రాంతాలకు చేరుకోవచ్చు.

నర్సంపేట, మహబూబాబాద్ - మేడారం

రాక మహబూబాబాద్ నుంచి వచ్చే భక్తులు గూడూరు, నర్సంపేట, మల్లంపల్లి, ములుగు, జంగాలపల్లి, పస్రా మీదుగా నార్లాపూర్ నుంచి మేడారం చేరుకోవచ్చు.

పోక మేడారం నుంచి బయలుదేరి నార్లాపూర్, బయ్యక్కపేట, కమలాపూర్ క్రాస్, భూపాలపల్లి, పరకాల, గూడెప్పాడ్, మల్లంపల్లి మీదుగా నర్సంపేట, మహబూబాబాద్‌లకు చేరుకోవచ్చు.

33 పార్కింగ్ స్థలాలు..

- మేడారం మహాజాతరలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం 33 చోట్ల పార్కింగ్ స్థలాలను గుర్తించారు. గతంలో 27 ఉండగా, ఈ సారి అదనంగా ఆరు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారు.
- మేడారం వైజంక్షన్ ఆర్టీసీ పార్కింగ్, వీఐపీ పార్కింగ్, వీవీఐపీ పార్కింగ్(మేడారం), బాషగూడెం పార్కింగ్, ఊరట్టం ఏరియాలో ఐదు పార్కింగ్ స్థలాలు ఉన్నాయి.
- కన్నెపల్లిలో 2, జంపంగవాగి, కొత్తూరు సబ్‌స్టేషన్, మారాచూరా రిజర్వు ఫారెస్టు, పోచమ్మ బంధన్, కొత్తూరు-1, 2, కాల్వపల్లి చెక్‌పోస్టు, కాల్వపల్లి క్రాస్ రోడ్డు వద్ద రెండు, బయ్యక్కపేట, చింతల్ ఆర్టీసీ పార్కింగ్, చింతల్‌క్రాస్‌రోడ్డులో రెండు, ఆరుమల్లగుట్ట, ఎర్రచెరువులో రెండు పార్కింగ్ స్థలాలు, వెంగళాపూర్, తురుకోనిచింతలు, బల్లారిచింతలు, యాసంగితోగు, వడ్లగూడెం, తాడ్వాయి ఆర్టీసీ పార్కింగ్, కాల్వపల్లి వద్ద పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారు.

జ్ఞానాత్మక రంగానికి చెందనిది ఏది?

2012 లో అడిగిన ప్రశ్నలు

1. శూన్య పరికల్పనకు ఉదాహరణ
1) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉంది
2) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండే అకాశం అసలు లేదు
3) నీటి లోతుకు పీడనానికి సంబంధం లేదు
4) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండవచ్చు.

2. కిందివానిలో ప్రయోగాత్మక జ్ఞానానికి ఉదాహరణ కానిది
1) సాపేక్ష సిద్ధాంతం
2) న్యూటన్ గమన నియమం
3) బాయిల్ నియమం 4) అర్కిమెడిస్ సూత్రం

3. 'ద్రవరూపంలో లభించే లోహం పాదరసం'- ఇది ఒక?
1) సిద్ధాంతం 2) సత్యం
3) సాధారణీకరణం 4) పరికల్పన

4) చంద్రుని చలనాన్ని వివరించే 27 నక్షత్రాల గురించి వివరించిన వేదం?
1) రుగ్వేదం 2) యజుర్వేదం
3) అధర్వణ వేదం 4) సామవేదం

5. π విలువను కచ్చితంగా లెక్కించడాన్ని తెలియ జేసిన శాస్త్రవేత్త?
1) భాస్కరాచార్య 2) కోపర్నికస్
3) ఆర్యభట్టు 4) అరిస్టాటిల్

6. ఏ నియమానికి ఐన్‌స్టీన్‌కు ప్రథమ నోబెల్ బహుమతి లభించింది?
1) ద్రవ్యరాశి శక్తి సమతుల్యత
2) రెలెటివిటి సిద్ధాంతం 3) ఫొటో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్
4) బ్రౌనియన్ నియమం

7. వినియోగదారునికి సౌఖ్యవంతమైన జీవనాన్ని అందించడానికి దోహదపడే విజ్ఞాన విలువ?
1) ఔపయోగిక విలువ
2) వృత్తి విలువ
3) సౌందర్య విలువ
4) ఉత్తేజాన్ని కలిగించే విలువ

8. సెక్స్‌టంట్ పరికరం పనిచేసే విధానాన్ని బోధించేటప్పుడు ఉపాధ్యాయుడు సహ సంబంధాన్ని అవలంభించగల పాఠ్య విషయాలు
1) రసాయన శాస్త్రం, రేఖాగణితం
2) భౌతిక శాస్త్రం, భూగోళ శాస్త్రం
3) రసాయన శాస్త్రం, భూగోళశాస్త్రం
4) భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం

9. విద్యార్థులు 'ప్రయోగానికి కావల్సిన పరికరాలు సమర్థంగా వాడగలిగారు'. వారిలో కింది ఏ నైపుణ్యం పెంపొందుతుంది?
1) పరిశీలన 2) హస్తలాఘవ
3) నివేదన 4) చిత్ర లేఖన

10. కిందివానిలో జ్ఞానాత్మక రంగానికి చెందనిది?
1) విశ్లేషణ 2) సంశ్లేషణ
3) అభిరుచి 4) వినియోగం

11. ఒక విద్యార్థి 'పీడనానికి, ఘణపరిమాణానికి మధ్యగల సంబంధం చూపే గ్రాఫ్‌ను వ్యాఖ్యానం చేయును' అనే ప్రవర్తన మార్పు కింది ఏ లక్షణానికి సంబంధించింది?
1) జ్ఞానం 2) వినియోగం
3) నైపుణ్యం 4) అవగాహన

12. 'లక్ష్యాల సాధన కంటే విద్యార్థుల భాగస్వామ్యం ముఖ్యం' అనే వాదాన్ని లేవదీసిన వారు?
1) ల్యూటమ్ 2) జుకోసన్ 3) కెల్లి 4) సాకట్

13. ఈ కింది పద్ధతిలో విద్యార్థి స్వయం ప్రతిపత్తి కలిగి ఉండడు.
1) చారిత్రక పద్ధతి 2) ప్రయోగశాల పద్ధతి
3) ప్రకల్పన పద్ధతి 4) సమస్యా పరిష్కార పద్ధతి

14. ఈ కింది పాఠంలో దేనిని వ్యక్తిగత ప్రయోగశాల పద్ధతి ద్వారా సమర్థంగా బోధించవచ్చు?
1) నైట్రిక్ ఆమ్లం తయారు చేయుట
2) ధ్వని రికార్డింగ్, పునరుత్పాదన
3) సాపేక్ష సిద్ధాంతం
4) కటకాల్లో ప్రతిబింబ లక్షణాలు

15. 'పాఠ్య విషయాన్ని విద్యార్థి తన సామర్థ్యానికి తగిన వేగంతో అభ్యసిస్తాడు అనేది కార్యక్రమయుత అభ్యసనానికి చెందిన ఈ కింది సూత్రం.
1) క్రియాత్మక ప్రతిస్పందన సూత్రం
2) తక్షణ పునశ్చరణ సూత్రం
3) స్వీయగమన సూత్రం
4) విద్యార్థి పరీక్షా సూత్రం

16. 'సూక్ష్మ బోధన తగ్గించిన బోధనా వ్యూహం'. కానీ దీనిలో ఈ కింది అంశం తగ్గించబడదు.
1) లక్ష్యాత్మక పరిశీలన
2) తరగతి కాలం
3) పాఠ్యాంశ నిడివి
4) తరగతి పరిమాణం

17. ఈ కిందివానిలో సమ్మిళిత కృత్యం కానిది
1) సింహావలోకనం 2) ప్రదర్శన
3) సామాన్యీకరణం 4) నియోజనం

18. ఈ కింది వానిలో ఒకటి పరోక్ష అనుభవం.
1) విద్యార్థి ప్రదర్శనను పరిశీలించుట
2) విద్యార్థి క్షేత్ర పర్యటనకు వెళ్లుట
3) విద్యార్థి మ్యూజియాన్ని దర్శించుట
4) విద్యార్థి దూరదర్శినిలో పాఠాన్ని చూడటం

టిఆర్‌టి - 2017

స్కూల్ అసిస్టెంట్ - ఫిజికల్ సైన్స్ మెథడాలజీ



19. త్రిమితీయ ఉపకరణములను తెరపై ప్రతిక్షేపించడానికి ఏ పరికరాన్ని వినియోగిస్తారు?
1) ఎల్‌సిడి ప్రొజెక్టరు 2) స్లైడ్ ప్రొజెక్టరు
3) ఫిల్మ్ ప్రొజెక్టరు 4) అపార దర్శక ప్రొజెక్టరు

20. కిందివాటిలో ఒకటి గ్రాఫిక్ ఉపకరణము
1) పోస్టర్ 2) డయోరియా
3) మాక్ ఆఫ్ 4) రికార్డింగ్

21. ఈ కింది వాటిలో ఏ బోధనోపకరణం విద్యార్థి దృష్టిని ఆకట్టుకోవడంలో ఎక్కువ ఫలవంతంగా ఉంటుంది.
1) చార్ట్ 2) చిత్రం
3) నిజవస్తువు 4) నమూనా

22. ఈ కిందివానిలో ఏ ప్రయోగశాల రిజిష్టరులో విద్యార్థి సంతకం తప్పనిసరి?
1) ఆర్డరు రిజిష్టరు 2) రిక్వయిర్‌మెంట్ రిజిష్టరు
3) స్టాక్ రిజిష్టరు 4) ఇష్యూ రిజిష్టరు

23. ఒక విద్యార్థి ప్రమాదవశాత్తు గాఢ ఆమ్లము తాగినట్లయితే అధిక నీటితో పాటు అతనికి ఇవ్వాల్సిన ద్రావణం?
1) నిమ్మరసం 2) మిల్క్ ఆఫ్ మెగ్నీషియా
3) సోడియం బైకార్బోనేట్ 4) సోడియం క్లోరైడ్

24. రెండు దండయాస్కాంతాలు, ఇనుప రజను, సిల్క్ దారం ఉపయోగించి ఈ కింది భావనను ప్రదర్శించలేము
1) విద్యుదయస్కాంతం 2) దిగ్దర్శక ధర్మం
3) అయస్కాంత ధృవాల నియమం
4) అయస్కాంత బలరేఖలు

25. పాఠశాల తన విద్యా లక్ష్యాలు సాధించడానికి విద్యార్థి నిర్వహించే కార్యకలాపాల సమాహార రూపమే పాఠ్య ప్రణాళిక అని ఎవరు అన్నారు?
1) కన్నింగ్ హామ్ 2) సామ్యూల్
3) క్రో అండ్ క్రో 4) అల్బెర్టి అండ్ అల్బెర్టి

26. మనదేశ సంస్కృతి, సంప్రదాయాలను భద్రపరిచి ముందు తరాలకు అందించే పాఠ్య ప్రణాళికా సూత్రం?
1) సమైక్యతా సూత్రం 2) కలిపి ఉంచే సూత్రం
3) పరిరక్షణ సూత్రం 4) ఉపయోగితా సూత్రం

27. సైన్స్ పాఠంలోని ప్రదర్శన వస్తువులను మూల్యాంకనం చేయడానికి ఎన్‌సిఇఆర్‌టి వారి నియమావళి ప్రకారం ఈ కింది అంశానికి ఎక్కువ మార్కులు ఇచ్చారు.
1) శాస్త్రీయ పద్ధతి 2) నవీన కల్పనా శక్తి
3) క్షుణత 4) సాంకేతిక నైపుణ్యం

28. సెకండరీ విద్యార్థుల కోసం కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్ ప్రచురించే మాసపత్రిక?
1) యుణికా 2) శాస్త్ర కేరళం
3) శాస్త్రగతి 4) పరిషత్ వార్త

29. రసాయన సమీకరణాలు రాయడం, గణించడంలో విద్యార్థులకు గల ప్రత్యేక అడ్డంకులను కనుగొనటానికి ఈ కింది మూల్యాంకనాన్ని వాడతారు?
1) రూపన 2) సంకలన
3) సమస్య నిర్ధారణ 4) స్థాన నిర్దిష్టత

30. ఈ కిందివానిలో ఒకటి సరైన సమాధానాన్ని ఎంపిక చేసే రకం కాదు
1) తప్పు ఒప్పు సమాధాన ప్రశ్నలు
2) జతపరిచే ప్రశ్నలు 3) ఖాళీలను పూరించే ప్రశ్న
4) బహుళైచ్ఛిక ప్రశ్నలు

31. పరిపృచ్ఛ నిర్వహించే వారు కొన్ని ప్రశ్నలను అడిగి వాటి స్పందనలను స్వయంగా కింది ఏ ఎంక్వయిరీ ఫారమ్‌లో నింపుతారు
1) ప్రశ్నావళి 2) షెడ్యూల్
3) చెక్‌లిస్ట్ 4) ఏదీకాదు

32. ఖాళీలను పూరించే ప్రశ్నలకు రాసే సరైన విధానం?
1) బయోగ్యాస్---------శక్తి వనరు
2) -------------తరగని శక్తి వనరు
3) -----------గ్యాస్------శక్తి------
4) -------గ్యాస్ తరగని-------

2014లో అడిగిన ప్రశ్నలు

33. ఎల్లప్పుడూ ఒక నిజమైన ప్రవచనము శాస్త్రీయ భావనను న్యాయపర్చే పాత్ర పాటిస్తుంది
1) అవి విశ్వజనీనమైన నిత్య సత్యాలు
2) అవి లక్ష్యాత్మకతను కలిగి ఉండవు
3) వాటి హద్దు మీరకుండా స్థాపించిన సత్యాలకు లోబడి ఉంటాయి
4) కాలగమనంలో మార్పులు చెందవు

34. సూర్య చంద్ర క్యాలెండరును రూపొందించిన ఖగోళ శాస్త్రవేత్తలు ఏ దేశస్థులు
1) గ్రీసు 2) ఈజిప్టు
3) ఇంగ్లాండ్ 4) ఇండియా



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

35. 'జ్ఞానం మరింత జ్ఞాన సముపార్జన కోసం' అనే భావాన్ని సాధించడానికి ప్రధానంగా ఉపయోగపడే విలువ?
1) నైతిక 2) బౌద్ధిక
3) సాంస్కృతిక
4) వృత్తిపరమైన

36. 'విలువల వర్గీకరణ అంత సంతృప్తికరంగా లేదు' అని బ్లూమ్ విద్యాలక్ష్యాల వర్గీకరణను విమర్శించిన వారు?
1) సాకెట్ 2) జాక్సన్
3) ల్యూటన్ 4) ఆర్నెల్

37. 'కంపించే ప్రతి వస్తువు ధ్వనిని ఉత్పత్తి చేస్తుంది' అనే భావనాభ్యసనంలో అభివృద్ధి అయ్యే ముఖ్య స్పష్టీకరణ
1) సాధారణీకరించును
2) సరైన ప్రయోగ విధానం సూచించును
3) కారణాలు తెలుపును 4) ప్రాగుక్తీకరించును

38. విద్యార్థులు వివిధ రకాల దారాల మందాలను కనుగొనడానికి చేసే ప్రాజెక్టు?
1) అధ్యయన 2) అన్వేషణ
3) పరిశీలన 4) సృజనాత్మకత

39. రెండు వేర్వేరు పదార్థాలతో తయారు చేసిన రెండు ఏకరీతి కాఫీ కప్పుల్లో ఉష్ణ నిల్వ ధర్మాన్ని పోల్చే ప్రయోగం రకం?
1) ఉదాహరణ 2) ఉత్పాదన3) పరిమాణాత్మక ఫలితాలు కనుగొనడం 4) నిరూపణ

40. అనుకూల శాబ్దిక పునర్బలనం ఎంపిక చేయండి
1) తల ఊపడం 2) ముఖ కవళికలు మార్చడం
3) బహుమానం
4) మాటల ద్వారా ప్రశంసించడం

41. కిందివానిలో అధ్యయన పర్యటనల కన్నా మూర్త అనుభవాన్ని ఇచ్చేవి?
1) ప్రదర్శనలు 2) నాటకీకరణాలు
3) టీవీ కార్యక్రమాలు 4) నిశ్చల చిత్రాలు

సమాధానాలు

1) 3	10) 3	19) 1	28) 2	37) 1
2) 1	11) 4	20) 1	29) 3	38) 3
3) 2	12) 2	21) 3	30) 3	39) 4
4) 2	13) 1	22) 4	31) 3	40) 4
5) 3	14) 4	23) 2	32) 1	41) 2
6) 3	15) 3	24) 1	33) 3	
7) 1	16) 1	25) 4	34) 2	
8) 2	17) 2	26) 3	35) 2	
9) 2	18) 4	27) 1	36) 4	

అడ్మిషన్స్

వామ్నికామ్


పుణెలోని వైకుంఠ మెహతా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కో-ఆపరేటివ్ మేనేజ్‌మెంట్(వామ్నికామ్) పీజీ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

పీజీ డిప్లొమా కోర్సు - అగ్రి బిజినెస్ & మేనేజ్‌మెంట్

అర్హత: డిగ్రీ. క్యాట్/మ్యాట్/గ్జాట్/సీమ్యాట్/ఎటిఎంఎ ఉత్తీర్ణత. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 మార్చి 31
వెబ్‌సైట్: https://vamnicom.gov.in/content/post-graduatediplomamanagement

షిప్పింగ్ కార్పొరేషన్

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి అవివాహితుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.
సీట్ల సంఖ్య: 40. **అర్హత:** బిఇ, బిటెక్(మెకానికల్)
వయోపరిమితి: 28 సంవత్సరాలు
ఎంపిక: ఆన్‌లైన్ రాత పరీక్ష



ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 జనవరి 20
హార్డ్‌కాపీల సమర్పణకు చివరి తేదీ: 2018 జనవరి 23
రాత పరీక్ష తేదీ: 2018 ఫిబ్రవరి 4
వెబ్‌సైట్: http://www.shipindia.com/careers/fleet-personnel.aspx

ఎన్‌పిటిఐ

నైవేలీలోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ)లో గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సు

అర్హత: బిఇ(మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ప్రొడక్షన్/కంట్రోల్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్)
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 19
చిరునామా: The Director / Head of Institute
National Power Training Institute,
Southern Region, Block-14 Neyveli- 607 803,
Tamilnadu.

What is Merchant Payment Limit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **'PSB Manthan' is relating to which of the following?**
a) Milk churning
b) Discussions about banks, and their competencies, opportunities to buy or swap loan assets etc. c) Sea Churning
d) Doubts clarification e) None of these

2. **Who are advised to strengthen 'cluster based lending'?**
a) insurance companies b) Banks
c) mutual funds d) NBFCs
e) None of these

3. **Which is called as (Pure) commodity money economy?**
a) where money consists of gold or silver or oxen b) Paper Notes
c) Promissory Notes d) Shares
e) Debentures

4. **'Credit-money economy' consists which of the following?**
a) negotiable debt certificates
b) promises to pay of financial intermediaries which are convertible only in the sense that they can be exchanged into other forms of debt
c) Both (a) and (b) d) Currency Notes
e) None of these

5. **Direct Benefit Transfer (DBT) is Government's major reform initiative to re-engineer the existing delivery processes, ensuring better and timely delivery of benefits using Information & Communication Technology (ICT).DBT focuses on which of the following?**
a) better targeting of beneficiary
b) timely disbursal of benefits
c) curbing of pilferage by de-duplication
d) elimination of ghost beneficiaries etc.
e) All the above

6. **What is the mandatory information required to make an RTGS & NEFT payment?**
a) Amount to be remitted.
b) Remitting customer's account number which is to be debited
c) Name of the beneficiary bank.;Name of the beneficiary.
d) Account number of the beneficiary; Sender to receiver information, if any&IFSC code of the destination bank branch e) All the above

7. **What is Merchant Payment Limit (MPL)?**
a) Merchant Payment Limit is merely a pre-authorization of payment limit where the Corporate can set a limit by pre-approving it for the purpose making payment to any Merchant (Utility bills/taxes) in a single session.
b) Actual payment can take place only if sufficient balance is available in the account. c) Both (a) and (b)
d) Payment to insurance companies
e) None of these

8. **Who are the whole-time members In SEBI?**
a) MadhabiPuriBuch b) G.Mahalingam
c) Sanjeev Kaushik d) All the above
e) None of these

9. **What is the role of Insolvency and Bankruptcy Code (IBC) in the present scenario?**
a) Encourage loans
b) to remove delays in the resolution process
c) promoting advertisements
d) encouraging industrialists
e) None of these

10. **Recenlty Central Government has released the much-required equity capital for which PSBs?**
a) BOI : Rs.2,257 Cr b) BoM : Rs.650 Cr
c) DB: Rs.243 Cr.
d) IDBI Bank: Rs.2729 Cr
e) All the above

11. **Banks are mandated to maintain how much Capital Adequacy Ratio (CAR) (plus a capital conservation buffer 2.5 %)?**
a) 9% b) 5% c) 4%
d) 3% e) 2 %

BANK PO/ CLERKS EXAM SPECIAL

12. **Recently RBI only sold Rs.4,000 Crore bonds and cancelled how much worth bonds?**
a) Rs.11,000 crores (i.e., Rs.3,000 crores in bonds due in 2022, Rs.8,000 crores in bonds due in 2031)
b) Rs.20,000 Crores c) Rs.15,000 Crores
d) Rs.25,000 Crores e) None of these

13. **Which of the following are called as paper - based instruments?**
a) Cheque b) Draft c) Both (a) and (b)
d)Share certificates e) None of these

14. **In India, the payment and settlement systems are regulated by which act?**
a) Banking Regulation Act, 1949
b) Payment and Settlement Systems Act, 2007
c) RBI Act,1934 d) ID Act
e) None of these

15. **Pre-paid payment instruments can be issued in which form?**
a) Smart card b) Magnetic stripe card
c) internet accounts d) internet wallets
e) All the above

16. **In the government securities market, which are introduced?**
a) zero coupon bonds
b) floating rate bonds
c) capital index bonds
d) All the above e) None of these

17. **Who brought out its 'Bankers' Fair Practice' code in June 2004?**
a) IRDAI
b) Indian Banks' Association (IBA)
c) PFRDA d) SEBI e) None of these

18. **Which of the following are credit information companies?**
a) CIBIL
b) Experian Credit Information Company (India) Pvt. Ltd.
c) Equifax Credit Information Services Pvt. Ltd.
d) High Mark Credit Information Company Ltd. e) All the above


19. **What is 'Credit Score'?**
a) It is a number statistically generated which indicates credit worthiness of an individual .
b) It indicates the probability that a person will be able to repay or not a debt extended to him / her on credit.
c) Both (a) & (b) d) Loan limit
e) None of these

20. **When Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act was, originally, enacted in India?**
a) 2000 b) 2002 c) 1999 d) 2006
e) None of these

21. **'Acquisition' of a company is also called as what?**
a) merger b) take over of a company
c) amalgamation d) strategic alliance
e) None of these

22. **How many types of mergers (of companies) are there?**
a) horizontal mergers
b) vertical mergers c) extension mergers
d) conglomerate mergers
e) All the above 4 types

23. **Tier- I capital of a bank consists which of the following?**
a) paid-up equity capital
b) issued and fully paid ordinary shares/



common stock and perpetual non-cumulative preference shares and disclosed reserves
c) authorized capital d) All the above
e) None of these

24. **How may pillars are there in the 'Basel II based Framework '?**
a) 4 b) 2 c) 3 d) 1
e) None of these

25. **Who released 'Basel III : A global regulatory framework for more resilient banks and banking systems (also known as Basel III : capital regulations) in December, 2010?**
a) WB b) Basel Committee on Banking Supervision(BCBS)
c) IMF d) ADB e) OECD

26. **What are the aims / objectives of the Basel III?**
a) Improve the banking sector's ability to absorb shocks arising from financial and economic stress, whenever the source.
b) Improve risk management and governance
c) Strengthen banks' transparency
d) All the above
e) None of these

27. **Tier - 2 capital includes which of the following?**
a) Undisclosed reserves
b) Revaluation reserves
c) General provisions/ general loan - loss reserves
d) Hybrid(debt/equity) capital instruments
e) All the above

28. **'Subordinated term debt' includes which of the following?**
a) conventional b) unsecured
c) subordinated debt capital instruments
d) All the above e) None of these

29. **'Guarantees' can be broadly classified into how manytypes?**
a) Performance guarantees
b) Deferred Payment guarantees
c) Financial Guarantees
d) All the above 3 types
e) None of these

30. **A mutual fund is set up in the form of _______ .**
a) a trust
b) a company incorporated under the Indian Companies Act
c) By an Act of parliament
d) partnership e) None of these

31. **Apart from its sponsors, a mutual fund will have which of the following?**
a) trustees
b) Asset Management company
c) custodian
d) All the above e) None of these

32. **What is the main function of an Asset Management Company (AMC)?**
a) hold the securities of various schemes
b) manage the funds by making investments in various types of securities
c) hold its property for the benefit of the unit holders
d) All the above e) None of these

33. **NAV is required to be disclosed by the mutual fund on which basis?**
a) once in 5 years
b) once in 15 years
c) depending on the type of scheme
d) for every 10 years e) None of these

34. **The aim of 'balanced funds' is to provide _______**
a) growth (capital appreciation)
b) regular income
c) both'growth and regular income'
d) lumpsum income e) None of these

35. **How many 'bancassurance models' are there?**
a) corporate agency model or distribution alliance model
b) Joint venture model
c) Merger between a bank and an insurer
d) Build or buy own insurance operation
e) All the above

Praturi Potayya Sarma

Answers

1) b	8) d	15) e	22) e	29) d
2) b	9) b	16) d	23) b	30) a
3) a	10) e	17) b	24) c	31) d
4) c	11) a	18) e	25) b	32) b
5) e	12) a	19) c	26) d	33) c
6) e	13) c	20) b	27) e	34) c
7) c	14) b	21) b	28) d	35) e

7న 'టైమ్' మోడల్ ఎంసెట్

పోటీ పరీక్షల ప్రముఖ కోచింగ్ సంస్థ 'టైమ్'.. ఎంసెట్‌కు సిద్ధమవుతున్న వారికోసం ఈ నెల 7న హైదరాబాద్‌లో ఉచిత ఆన్‌లైన్ మోడల్ ఎగ్జామ్‌ను నిర్వహించనున్నది. ఈ ఏడాది నుంచి తెలంగాణ ఎంసెట్ కూడా ఆన్‌లైన్‌లో నిర్వహించనున్న విషయం తెలిసిందే. అదే విధంగా విద్యార్థులు ఈ నెల 8న 'టైమ్' వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ మాక్ టెస్టులు కూడా ప్రాక్టీస్ చేసుకోవచ్చు. త్వరలో TIME4EAMCET పేరుతో ఒక మొబైల్ యాప్‌ను టైమ్ ప్రారంభించనుంది. ఆన్‌లైన్ మోడల్ ఎంసెట్‌ను రాయాలనుకునే వారు కింద ఇచ్చిన వెబ్ సైట్ లింక్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

వెబ్‌సైట్: https://www.time4education.com/local/articlecms/page.php?id=1319

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1. బఠానీ
2. PEAS
3. मटर



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. hoscol ▶..............
2. mptele ▶..............
3. lyeolw ▶..............
4. inbraow ▶..............
5. lihodya ▶..............

పద్యం

మిరపగింజచూడ మీద నల్లగనుండు
కొరికిచూడ లోనజురుకు మనును
సజ్జనులగువారి సారమిట్లుండురా!
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : మిరపకాయ నల్లగా ఉన్నా కొరికితే ఎంత కారంగా ఉంటుందో సజ్జనుల ప్రభావం అలాగే ఉంటుంది. దుర్జనులను మార్చే శక్తి వారికి ఉంటుంది.



డీజే బుడతడు!

ఒరటిల్వీ ఎజేహోంగ వానే... దక్షిణాఫ్రికాకు చెందిన ఈ బుడతడి వయసు ఐదేళ్లు. ఇతను ప్రపంచంలోనే అతి చిన్న క్లబ్ డీజేగా చరిత్ర సృష్టించాడు. ఏదో పేరుకు కాదు, అతని బుజ్జి చేతుల్లో డీజే చరిత్రలోని పలు రికార్డులు బద్దలవుతున్నాయి.

ఒరటిల్వీ(డీజేఆర్చ్‌జూనియర్)ప్రపంచంలోనే అతి చిన్న వయస్సు డీజేగా గుర్తింపు పొందాడు అతనికి చిన్నతనంలో అతని తండ్రి ఆడుకోవటానికి ఐపాడ్ మిని ఇచ్చాడు. అందులో ఉన్న డీజే యాప్‌లతో ఆడుకోవటం ప్రారంభించాడు. క్రమంక్రమంగా అతనికి డీజే నైపుణ్యాలు అలా చిన్నతనంలోనే అలవాటయ్యాయి. ఆ తరువాత క్లబ్‌ల్లో నేరుగా వేదికలపైనే డీజేను ప్రాక్టీసు చేయటం ప్రారంభించాడు. అలా మూడేళ్ల వయసులోనే పోటీల్లో పాల్గొని పలు బహుమతులు సాధించాడు. అతనికి ప్రేక్షకుల గుంపులు ముందు డీజే ప్రదర్శన చేయటం అంటే చాలా ఇష్టం. కేవలం డీజేగా మాత్రమే కాదు తనదైన స్టైల్స్‌తోనూ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాడు. జొహన్నెస్‌బర్గ్‌లోని ఓ బార్‌లో గంటసేపు డీజేగా ప్రదర్శన కొనసాగించి ప్రపంచంలోనే అతి చిన్న వయస్సు డీజేగా ఘనతను సాధించాడు. ఇంతకు ముందు ఈ రికార్డు జపాన్ బాలుడు ఆరేళ్ల బాలుడు త్సుకి మొరిటా పేరు మీద ఉంది. ఒరటిల్వీ తండ్రి అతని గొప్పతనానికి మురిసిపోతున్నాడు.






సూక్తి

అద్దమే నా మంచి మిత్రుడు. ఎందుకంటే నేను ఏడ్చినప్పుడు అది తిరిగి నవ్వదు కనుక!!


- చార్లీ చాప్లిన్







బొమ్మ గీయండి



నోరు తిరుగుతోందా?

I Have got a date at a quarter to eight, i will see you at the gate, so don't be late.



పొడుపు కథ

దాస్తే పిడికిలిలో దాగుతుంది....
తీస్తే ఇల్లంతా జారుతుంది.

అవునా?

నాలుకపై సుమారు 9వేల రుచి గ్రంథులుంటాయి.

సామెత

అందరికీ
శకునం చెప్పే
బల్లి తాను
పోయి కుడితిలో
పడ్డట్టు!

జవాబులు


జంబ్లింగ్‌వర్డ్స్:1. school 2. temple 3. yellow 4. rainbow 5. holiday పొడుపుకథ : దీపం వెలుగు జనరల్ నాలెడ్జ్ : న్యూయార్క్, నీడను గుర్తించండి:4

జనరల్ నాలెడ్జ్

ఐక్యరాజ్యసమితి ప్రధాన కేంద్ర ఎక్కడ ఉంది?

నీడను గుర్తించండి





'లంబాడీలకు ఎస్టీ హోదా రద్దు చేయాలి'



లంబాడీల ఎస్టీ గుర్తింపును రద్దు చేయాలని గార్లలో ఆదివాసీల భారీ ర్యాలీ దృశ్యం

గార్ల, జనవరి 4 : చట్ట బద్దత లేని లంబాడీలకు ఎస్టీ హోదా రద్దు చేయాలని కోరుతూ ఆదివాసీలు గురువారం గార్లలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆదివాసీ హక్కుల పోరాట సమితి, తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఆదివాసీలు స్థానిక నెహ్రూ సెంటర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి గంట సేపు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ మండల అధ్యక్షుడు తాటి సమ్మయ్య మాట్లాడుతూ 1950 గెజిట్‌లో లంబాడీలు లేరనే వాస్తవాన్ని మరుగున పర్చి వారికి ఎస్టీ హోదా కట్టబెట్టం రాజ్యాంగ విరుద్దమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ డిమాండ్లతో తహసీల్దార్ రమేష్‌కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు కబ్బాకుల బద్రయ్య, సిద్దబోయిన ఎర్రయ్య, గొగ్గెల వీరస్వామి, బుచ్చిరాములు, ఎన్ నర్సింహారావు, నాగరత్నం, కోటేశ్వరావు, గుమ్మడి కుమారి పాల్గొన్నారు.

● **కురవి, జనవరి 4:** ఆదివాసీ తెలగల నుంచి లంబాడీలను తొలగించాలని ఆదివాసీ హక్కుల పోరాటసమితి రాష్ట్రనాయకులు గోగల కోటయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు కురవి తహసీల్దార్ జన్ను సంజీవకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు తొట్టి జనార్ధన్, ఎట్టి రమేష్, అర్జున్, నారాయణ, పాయం స్వరూప, చాట్ల వెంకటమ్మ పాల్గొన్నారు.

● **బయ్యారం, జనవరి 4 :** లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలిగించాలని తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి గొగ్గెల కోటయ్య, ఏటీఎఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కబ్బాకుల రవి, ఆదివాసి నాయకపోడు జిల్లా కార్యదర్శి భైరి అర్జున్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బయ్యారంలో గురువారం తుడుందెబ్బ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యలయం ఎదుట నిరసన చేపట్టారు. కార్యక్రమంలో తాటి జనార్దన్, రామక్రిష్ణ, భాస్కర్, ఊకె క్రిష్ణ, కోడెం క్రిష్ణ, సంపత్, నరేష్, విజయ్ పాల్గొన్నారు.

కొత్తపేటలో పోస్టుకార్డు ఉద్యమం..

కాగా, కొత్తపేట గ్రామంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ (ఏఎస్పీ) నేతృత్వంలో పోస్టుకార్డు ఉద్యమం చేపట్టారు. కార్యక్రమంలో ఏఎస్పీ మండల అధ్యక్షుడు వట్టం సాంబశివరావు, ఈసం క్రిష్ణ, రాజేష్, నాగేశ్వరరావు, మంగయ్య, ఆదిరాజు, ఎర్రయ్య, ప్రకాశ్ పాల్గొన్నారు.

● **కొత్తగూడ, జనవరి 4:** లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ తుడుందెబ్బ నాయకులు గురువారం తహసీల్ధార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో తుడుందెబ్బ మండల అధ్యక్షుడు ఆలూరి రాజు, కంగాల నాగేశ్వరరావు, సిద్దబోయిన సంజీవ, ఆగబోయిన చిన్నరవి, ఈక నాగేష్, అల్లెం జంపయ్య పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపీపీ

కురవి, జనవరి 4 : టీఎస్‌యూటీఎఫ్-2018 క్యాలెండర్‌ను కురవి ఎంపీపీ బజ్జూరి ఉమాపిచ్చిరెడ్డి, ఎండీవో విజయలక్ష్మిలు గురువారం కురవిలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ నాయకులు జి.బాలునాయక్, ఆవారి శ్రీనివాస్, ఎస్‌కె యాఖుబ్, ఎం.ప్రవీన్, సుశీలవసంత, శ్రీలక్ష్మి, స్వప్న, శంకర్, సరస్వతి, కళ్యాణి పాల్గొన్నారు.

'పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి'

కురవి, జనవరి 4 : సీపీఎస్ ఉద్యోగులకు పాతపెన్షన్ విధానాన్ని కొనసాగించాలని సంఘం మండల ప్రధానకార్యదర్శి లక్ష్మీకాంత్ అన్నారు. కురవి మండలం రాజోలులో 7న గజ్వేల్‌లో జరుగనున్న ఆయత ధర్మదీక్ష పోస్టర్‌లను ఇన్‌చార్జి హెచ్ఎం కె.భాస్కర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జి.శ్రీనివాస్, ఎం.శ్రీనాథ్, శశిదర్, సరిత, లక్ష్మికుమారి, మహేష్, రవికుమార్, ప్రభాకర్ పాల్గొన్నారు.

'చెరువులను గిరిజన సొసైటీలకు అప్పగించాలి'

గార్ల, జనవరి 4 : ఏజెన్సీ మండలాల పరిధిలోని చేపల చెరువులను గిరిజన సొసైటీలకు కేటాయించాలని టీఆర్ఎస్ మండల నాయకుడు దారావత్ రవి అధికారులను డిమాండ్ చేశారు. గార్లలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో పీసా యాక్టును ఉల్లంఘించి గిరిజనేతరులకు చేపల చెరువులను కేటాయించడం చట్ట విరుద్దమని అన్నారు. మండల పరిధిలోని రాంపురం చెరువులో గత రెండు ఏళ్లుగా గిరిజనులు చేపల పడుతూ జీవిస్తుండగా ఈ ఏడాది గిరిజనేతరులకు కేటాయించడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. మత్స్యశాఖాదికారులు వెంటనే స్పందించి పీసా చట్టం ప్రకారం రాంపురం చెరువును గిరిజనులకు అప్పగించాలన్నారు. సమావేశంలో దేశ్యా, వెంకటేష్, బాబురావు, పాల్గొన్నారు.

'ఎరువుల కొనుగోలుకు ఆధార్ తప్పనిసరి'

గార్ల, జనవరి 4 : జనవరి నుంచి ఎరువుల కొనుగోలుపై రైతు ఆధార్ నెంబర్‌ను తప్పక సమర్పించాలని మండల వ్యవసాయాధికారి పి నాగయ్య తెలిపారు. అలాగే వ్యవసాయానికి 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నందున రైతులు ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించాలని ఏవో రైతులకు సూచించారు.

సబ్సిడీపై జింక్ సల్ఫేట్ : 50 శాతం సబ్సిడీపై జింక్ సల్ఫేట్‌ను పంపిణీ చేయనున్నట్లు ఏవో నాగయ్య తెలిపారు. 10 కేజీల సంచుల రూపంలో దొరుకుతుందని ఒక్కో సంచి సబ్సిడీపోను రూ.410లు చెల్లించాలని రైతులకు సూచించారు.

పెరిగిన భవన నిర్మాణ కార్మికుల వేతనాలు

గార్ల, జనవరి 4 : నాల్గు రోజుల సమ్మె అనంతరం వేతనాలు పెంచడంతో భవన నిర్మాణ కార్మికులు తమ సమ్మెను విరమించారు. గురువారం కార్మికులకు, తాపీ మేస్త్రీలకు నడుమ వేతనాల పై ఒప్పదం కుదిరింది. దీంతో సమ్మె విరమించిన కార్మికులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకుడు ఎం గిరి ప్రసాద్. నాయకులు జడ శ్రీను, షేక్ మౌళానా, యేసు, యాదగిరి, నగేష్, ఉపేందర్, బిక్కన్, నాగరాజు పాల్గొన్నారు.

అసైన్డ్ భూములు రెవెన్యూ పరిధిలోనే కొనసాగించాలి

బయ్యారం మండల సభలో తీర్మానం

బయ్యారం, జనవరి 4 : మండల పరిధిలో అసైన్డ్ పట్టాలిచ్చిన సుమారు 15వేల ఎకరాల ప్రభుత్వ భూములను రెవెన్యూశాఖ పరిధిలోనే కొనసాగించాలని కోరుతూ మండల సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేశారు. ఎంపీపీ జయశ్రీ అధ్యక్షత గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సభ్యులు పలు తీర్మానాలు చేశారు. కేంద్ర గెజిట్ ప్రకారం అటవీశాఖ ఆక్రమించుకున్న 15వేల ఎకరాల అసైన్డ్‌మెంట్ పట్టా భూములను యథాతథంగా కొనసాగించాలన్నారు. అదే విధంగా 15వ ఆర్థిక సంఘ నిధులను తప్పనిసరిగా మండల, జిల్లా పరిషత్‌లకు వాటా ప్రకారం కేటాయించాలన్నారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్ల ఎంపిక విషయంలో డ్రాతో సంబంధం లేకుండా విద్యుదాఘాతం, అగ్నిప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన బాధితులకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. దీంతో పాటు పలు అంశాల పనితీరుపై సభ్యులు ఆయా శాఖ అధికారులను నిలదీశారు. పలు గ్రామాల్లోని మార్గాల్లో రోడ్డుకు మధ్యలో విద్యుత్ స్తంభాలు దర్శనమివ్వడంపై సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ధర్మాపురం మంచినీటీ స్కీమ్‌కు సంబంధించిన బోరు విషయంలో అటవీశాఖ అధికారులు అడ్డుతగలడంపై సభ్యులు ప్రశ్నించారు. సమావేశంలో జడ్పీటీసీ గౌని ఐలయ్య, వైస్ ఎంపీపీ మూల మధుకర్ రెడ్డి, తహసీల్దార్ రాధాక్రిష్ణప్రసాద్, ఎంపీడీవో చంద్రశేఖర్‌తో పాటు ప్రజాప్రతినిధులు, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.



బయ్యారం మండల సమావేశంలో ప్రగతి నివేదికను చదివి వినిపిస్తున్న ఎఫ్ఆర్వో ప్రసాద్

పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ

బయ్యారం, జనవరి 4 : తెలంగాణ రాష్ట్ర పాస్టర్స్ ఫెలోషిప్ బయ్యారం మండల నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం మండల అధ్యక్షుడిగా బి. దేవదాసు, ప్రధానకార్యదర్శిగా వెంకటరెడ్డి, ఉపాధ్యాక్షుడిగా దేవరాజు, సహాయ కార్యదర్శిగా సత్యం, కోశాధికారిగా యేసు రత్నం, కార్యనిర్వాహక సభ్యులుగా యేషే, పాండు, రవిబాబు, సురేష్, ముఖ్యసలహాదారుగా దానియేలు, గౌరవ అధ్యక్షుడిగా సుధాకర్‌లను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

7నుంచి 3జిల్లాల స్థాయి క్రికెట్

బయ్యారం, జనవరి 4 : నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బీసీసీ లెవన్ ఆధ్వర్యంలో 7నుంచి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల స్థాయి క్రికెట్ టోర్నీని బయ్యారంలో ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు ఈసం నాగేష్, మండ నాగరాజు, వేణు, నాగేందర్, పాపారావు, నాగిరెడ్డిలు పేర్కొన్నారు. పోటీలో గెలుపొందిన ప్రథమ విజేతకు రూ.15116తో పాటు షీల్డ్, ద్వితీయ విజేతకు రూ.7516తో పాటు షీల్డ్‌ను బహుమతిగా అందజేయనున్నట్లు వివరించారు. వివరాలకు 8897732727, 8297212908 నంబర్లలో సంప్రదించాలన్నారు.

'పెరల్స్ ఖాతాదారులకు ఊరట'

డోర్నకల్, జనవరి4: పెరల్స్ ఖాతాదారులందరికి సంస్థ త్వరలో డబ్బులు చెల్లించేందుకు నిర్ణయించిందని పెరల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నందిగామ ప్రతాపరెడ్డి తెలిపారు. పెరల్స్ ఖాతాదారులు 2500 మంది సెబి సంస్థ వెబ్‌సైట్ w s e కు ఆధార్‌కార్డు b నెంబర్ పీఏసీఎల్ సర్టిఫికెట్, కస్టమర్ సెల్ నెంబర్, బ్యాంకు అకౌంట్ నంబర్‌ను నమోదు చేసుకోవాలన్నారు. సమావేశంలో వై.ఉప్పల్‌రెడ్డి, వీరభద్రం, భార్గవి పాల్గొన్నారు.

'ఏకీకృత సర్వీస్‌రూల్స్‌ను రూపొందించాలి'

బయ్యారం, జనవరి 4 : ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, కామన్ సర్వీస్ రూల్స్‌ను వెంటనే అమలు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి లింగానాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బయ్యారంలో గురువారం ఆ సంఘం క్యాలెండర్, డైరీలను మాజీ ఎంపీపీ, న్యాయవాది కిషన్‌నాయక్‌తో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, కోటేశ్వరరావు, రవీందర్, లింగరాజు, ఉప్పలయ్య, రాము, సరోజిని, వెంకటేశ్వర్లు, పార్వతమ్మ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'డ్రైవర్‌పై దాడిచేసిన ఓనర్లపై చర్యలు తీసుకోవాలి'

బయ్యారం, డిసెంబర్ 4 : అమానుషంగా ట్రాక్టర్ డ్రైవర్‌పై దాడికి పాల్పడిన యజమాని వడ్లమూడి సురేష్, అతని కుమారుడు భరత్‌లపై తక్షణమే చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని ఇఫ్టూ జిల్లా కార్యదర్శి బిల్లకంటి సూర్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డ్రైవర్‌పై ఓనర్ దాడిని నిరసిస్తూ గురువారం మండలంలోని గంధంపల్లి గ్రామంలో నిరసన ప్రదర్శన చేపట్టి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడివున్నట్లు పేర్కొంటున్న టీఆర్ఎస్ ప్రభుత్వం స్పందించి దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఇఫ్టూ నాయకులు, డ్రైవర్లు నాగేశ్వరరావు, సత్యం, వెంకటనర్సు పాల్గొన్నారు.

'వివేకనందుడిని యువత ఆదర్శంగా తీసుకోవాలి'

కొత్తగూడ, జనవరి 4: యువత, విద్యార్థులు చెడు అలవాట్ల బారీన పడకుండా స్వామి వివేకనందను ఆదర్శంగా తీసుకుని చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని తహసీల్దార్ కలకోట్ల ఉప్పలయ్య సూచించారు. స్వామి వివేకనంద 155వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన క్రీడలను తహసిల్దారు ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయుడు పాపయ్య, ఏబీవీపీ నాయకులు నవీన్, దుర్గప్రసాద్, భాస్కర్, మహేష్, విజయ్, నవ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం నూతన కమిటీ



వెంకటేశ్వర్లు, రామారావు

గార్ల, జనవరి 4 : గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం నూతన కమిటీని గురువారం గార్లలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు పిట్టల నాగేశ్వరావు తెలిపారు. సంఘం మండల అధ్యక్షుడిగా మేళ్లచెర్వు వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా పగడాల రామారావు, సహాయ కార్యదర్శిగా కాముని శ్రీనివాస్, కోశాధికారిగా అమరాజు ఉపేందర్, కార్యనిర్వాహక సభ్యులుగా రేళ్ల అనిల్ కుమార్, బొడ్డుపల్లి వెంకన్న ఎన్నికయ్యారు.

'కాంగ్రెస్‌లో మైనారిటీలకు మరింత భాగస్వామ్యం'

గార్ల, జనవరి 4 : కాంగ్రెస్ పార్టీలో మైనారిటీలకు మరింత భాగస్వామ్యం కల్పించాలని కోరుతూ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఫకృద్దున్‌కు గురువారం మండల మైనార్టీ సంఘం నాయకులు వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర మైనార్టీ సంఘం నాయకులు ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం ఖమ్మంలో జరిగింది. పార్టీ పదవులు, టికెట్ల కెటాయింపుల్లోను ముస్లింలకు సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశానికి మండలం నుంచి కాంగ్రెస్ మైనార్టీ సంఘం అధ్యక్షుడు అన్వర్ పాషా, స్త్రీశక్తి జాతీయ అవార్డు గ్రహీత షంషాద్ బేగం, అజీం, అఫ్జల్, బాషా, బిక్కు, గుగులోత్ శ్రీను హాజరయ్యారు.

'పేదల జీవితంలో వెలుగు చూడాలనేదే సీఎం ఆశయం'

డోర్నకల్, జనవరి4: రాష్ట్రంలో పేద ప్రజల జీవితంలో వెలుగు చూడాలనేదే ముఖ్యమంత్రి కేసీఆర్ జీవిత ఆశయమని టీఆర్ఎస్ పార్టీ రాష్ట్రనాయకులు నున్న రమణ తెలిపారు. డోర్నకల్ మండలం ఉయ్యాలవాడ గ్రామంలో మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణాలను నున్న రమణ, సర్పంచ్ భుక్య కాంతిలు గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీఎం మాలోత్ శంకర్‌నాయక్, ఉపసర్పంచ్ నాగరాజు, నున్న మోహన్‌రావు, టీకం నాయక్, సీసీలు రాధ, చారి పాల్గొన్నారు.

'బీజేపీ పాలనలో దళితులపై పెరుగుతున్న దాడులు'

కురవి, జనవరి 4: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళితులపై దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని మాలమహానాడు కురవి మండల అధ్యక్షుడు కావిండ్ల వీరన్న అన్నారు. మహారాష్ట్రలోని పూణె సమీపంలో విజయస్థూపం వద్దకు వెళ్లిన దళితులపై ఆర్ఎస్ఎస్ దాడులు చేయడం అప్రజాస్వామికమన్నారు. సమావేశంలో కలగూర నాగరాజు, గండమల్ల రోషయ్య, పెరుమాండ్ల వేదనాయకం, దబ్బెటి శంకర్, కావిండ్ల ముత్తయ్య, చింటు, గుదికొండ రాంచంద్రు, దబ్బెటి సీతయ్య, రంగయ్య, అశోక్ పాల్గొన్నారు.

పాఠశాలల వసతులపై డైస్ బృందం అధ్యయనం

డోర్నకల్,జనవరి4: డోర్నకల్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను గురువారం డైస్ మానిటరింగ్ బాధ్యులు, ఎంఈవో పాఠశాల వసతులపై అధ్యయనం చేశారు. కార్యక్రమంలో డైస్ మానిటరింగ్ బాధ్యులు బాలాజీ, ఎంఈవో ఐలయ్య, ముల్కలపల్లి హెచ్ఎం ముత్యాల శ్రీనివాస్, తుడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మేడారం జాతర ఆదాయ, వ్యయాలు..

1968 నుంచి 2016 వరకు

● ఆంధ్రజ్యోతి, భూపాలపల్లి

మేడారం మహాజాతరను 1968 నుంచి దేవాదాయ శాఖ ఆదీనంలోకి వెళ్లింది. అప్పటికే వేలాది మంది భక్తులు జాతరకు చేరుకుని తల్లులకు తమ కానుకలు చెల్లించేవారు. 1968లో దేవాదాయ శాఖ పరిధిలోకి జాతర వెళ్లడంతో ఆ ఏడాది ఆదాయం రూ.1,20,114లు రాగా, రూ.60,173 లు ఖర్చు చేశారు. ఐదు దశాబ్దాల అనంతరం 2016 జాతర ఆదాయం రూ.7.20కోట్లకు చేరింది. వీటిలో రూ.4.72కోట్లు జాతర అభివృద్ధి, ఇతర పనులకోసం ఖర్చు చేశారు. కాగా, 1968 నుంచి 2016 వరకు జాతర ఆదాయ వ్యయాలు ఈ విధంగా ఉన్నాయి.

సంవత్సరం	ఆదాయం	ఖర్చు
1968	రూ.1,20,114	రూ.60,173
1970	రూ.1,32,200	రూ.74,252
1972	రూ.1,39,962	రూ.1,59,012
1974	రూ.1,98,312	రూ.1,90,000
1976	రూ.2,27,853	రూ.2,20,000
1978	రూ.1,77,197	రూ.1,60,000
1980	రూ.4,50,000	రూ.3,20,000
1982	రూ.4,81,680	రూ.4,01,000
1984	రూ.9,03,468	రూ.5,77,000
1986	రూ.14,76,000	రూ.11,07,942
1988	రూ.19,50,000	రూ.16,57,000
1990	రూ.24,90,000	రూ.16,57,000
1992	రూ.31,70,000	రూ.29,60,000
1994	రూ.39,32,000	రూ.28,30,000
1996	రూ.49,04,020	రూ.29,30,000
1998	రూ.58,59,438	రూ.44,26,945
2000	రూ.84,07,910	రూ.65,07,602
2002	రూ.1,05,94,873	రూ.1,03,24,317
2004	రూ.1,23,09,990	రూ.98,24,038
2006	రూ.1,15,50,704	రూ.1,47,02,804
2008	రూ.2,54,92,086	రూ.1,14,75,710
2010	రూ.3,73,94,141	రూ.2,27,99,989
2012	రూ.5,91,41,875	రూ.2,84,24,916
2014	రూ.8,74,61,602	రూ.6,14,21,821
2016	రూ.7,20,00,000	రూ.4,72,00,000

మేడారంలో భక్తజన సందడి





దుకాణాల వద్ద కొనుగోళ్ల కోలాహలం





తలనీలాలు సమర్పించుకుంటున్న భక్తులు



జాతరలో వంటా వార్పు

మేడారం, జనవరి 4 : తాడ్వాయి మండలంలోని మేడారం వనదేవతలైన సమ్మక్క-సారలమ్మల దర్శనానికి గురువారం భక్తులు తరలివచ్చారు. దీంతో మేడారం పరిసరాల్లో సందడి నెలకొంది. జంపన్నవాగులో స్నానమాచరించి తలనీలాలు సమర్పించారు. గద్దెలను దర్శించుకుని తల్లులకు పసుపు, కుంకుమ, బెల్లం(బంగారం), చీర,సారె సమర్పించారు. అనంతరం శివసత్తుల పూనకాలు, డోలువాయిద్యాల నడుమ అమ్మవార్లకు నైవేద్యమిచ్చి, మొక్కులు చెల్లించుకున్నారు. కాగా, మేడారం పరిసరాల్లో పారిశుధ్య సిబ్బంది బ్లీచింగ్ పౌడర్ చల్లి, చెత్తను తొలగించారు.

'జాతర విజయవంతానికి సహకరించాలి'

ఏటూరునాగారం రూరల్, జనవరి 4 : మేడారం సమ్మక్క-సారలమ్మల జాతరను విజయవంతం చేసేందుకు ఆదివాసీలంతా ఐక్యంగా ఉండి విజయవంతం చేయాలని ఐటీడీఏ పీవో చక్రధర్‌రావు అన్నారు. గురువారం సాయంత్రం ఐటీడీఏ సమావేశంలో మందిరంలో ఆయా ఆదివాసీల సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేడారం జాతరలో ఏర్పాటు చేసే వ్యాపార దుకాణాలపై ఆదివాసీ సంఘాలతో కలిసి పీవో చక్రధర్‌రావు, ములుగు డీఎస్పీ రాఘవేందర్‌రెడ్డి చర్చించారు. ఈ సందర్భంగా పలు ఆదివాసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ జాతరలో గద్దెల ప్రాంగణంలోనే కాకుండా జాతరకు 12 కిలో మీటర్ల దూరంలో మద్యం, బెల్లం, కోళ్ళ దుకాణాలు ఆదివాసీలు ఏర్పాటు చేసుకునే విధంగా అధికారులు సహకరించాలని, అంతేకాకుండా జాతరలో అధీక ధరలకు వస్తువులను అమ్మకుండా సరసమైన ధరలకు అమ్మినట్లయితే బాగుకుంటుందని వారు అధికారుల దృష్టికి తీసుకువెళ్ళారు. అంతేకాకుండా ఆదివాసీ సంఘాలు ఒక్కరిపై నిందాలు వేసుకోకుండా ఐక్యంగా ఉండాలని కొందరు నాయకులు తెలిపారు. అనంతరం పీవో మాట్లాడుతూ సంఘాల మధ్య విభేదాలు ఉంటే పరిష్కరించుకోవాలని, జాతరను విజయవంతం చేసేందుకు సహరించాలని ఆయన తెలిపారు. సంక్రాంతి తర్వాత జాతరలో మద్యం షాపులు తప్ప బెల్లం, కోళ్ళ షాపులకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు.

షాపుల కేటాయింపు పై ఆరుగురితో కమిటీ

మేడారం జాతరలో మద్యం, బెల్లం, కోళ్ళ షాపులు ప్రతిది 38 చొప్పున కేటాయించడం జరిగింది. ఇట్టి షాపులను ఆదివాసీలకు కేటాయించేందుకు ఆయా సంఘాల లోని నాయకులతో 6 గురి కమిటీని వేశారు. ఈ కమిటీ మేడారం ట్రస్టు బోర్డు చైరక్మన్‌కాకా లింగయ్య ప్రత్యేక ఆఫ్వానితులుగా కమిటీ అధ్యక్షుడిగా పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావును సభ్యులుగా తుడుందెబ్బ నుంచి పొదెం రత్నం, ఆదివాసీ సేవ సమితి మడి సాయిబాబా, కొర్నిబెల్లి రాజేశ్వర్‌రావు ఆదివాసీ సంక్షేమ పరిషత్ తుడుందెబ్బ నుంచి పులిసె బాలకృష్ణ, ఆదివాసీ నాయక్‌పోడ్ సంఘం నుంచి కోడి సతీష్‌ను నియమించారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో మేడారం ఆదివాసీలకు మద్యం, బెల్లం, కోళ్ల షాపులను కేటాయించే భాధ్యతలను చూస్తారు. కమిటీ నిర్ణయాల ప్రకారమే ఆదివాసీలకు ఏఏ షాపులు ఎక్కడ ఏర్పాటు చేయాలో నిర్ణయిస్తారు. కమిటీ నిర్ణయాలను రెండు రోజుల్లో తెలుపాలని పీవో కమిటీకి సూచించారు.

ఈ సమావేశంలో ట్రస్టు బోర్డు చైర్మన్ కాకా లింగయ్య, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, డిటీడీవో ఎర్రయ్య, డిప్యూటీ ఈవో నరసింహ, ఆయా సంఘాల ఆదివాసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పీవో చక్రధర్‌రావు

నామ్‌కే వాస్తే.. వైద్య శిబిరం

మేడారం, జనవరి 4 : జాతర సమీపిస్తున్న తరుణంలో మేడారం కాలనీలో నామ్‌కే వాస్తే అన్నట్లుగా గురువారం వైద్యశిబిరం ఏర్పాటుచేశారు. హెల్త్ సూపర్‌వైజర్, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు విధులు నిర్వర్తించాల్సి ఉండగా.. మల్లెపువ్వులు అల్లుకుంటూ కూర్చున్నారు. అభివృద్ధి పనులతో లేస్తున్న దుమ్మూధూళితో కలుషితమైన వాతావరణంలో భక్తులు, స్థానికులు అనారోగ్య సమస్యలతో సతమతం అవుతున్నారు. అయినా, వైద్యసిబ్బందికి ఈవిషయం పట్టదు. అసలు వైద్యశిబిరం ఎక్కడ ఉందో కూడా స్థానికులకు, భక్తులకు తెలియని దుస్థితి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రజా వైద్యశిబిరం సమాచారం భక్తులు, స్థానికులకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



వైద్య శిబిరంలోని మందులు

జంపన్నవాగులో 12 అడ్డుకట్టలు



మేడారం, జనవరి 4 : తాడ్వాయి మండలంలోని మేడారం మహా జాతరకు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా ఇరిగేషన్‌శాఖ ఆధ్వర్యంలో జంపన్నవాగులో ఇసుక బస్తాలతో 12చోట్ల అడ్డుకట్టలు నిర్మిస్తున్నారు. డోజర్లతో మొదట ఇసుకను చదునుచేసి బస్తాల్లో నింపి వాగుకు అడ్డంగా కట్టలను నిర్మిస్తున్నారు. జాతర సమయంలో లక్నవరం సరస్సు నుంచి విడుదల చేసే నీరు ఇక్కడ నిల్వచేసి భక్తుల పుణ్యస్నానాలకు వినియోగించేందుకు ఈ పనులు చేస్తున్నారు.

జంపన్నవాగులో బ్యాగులతో ఏర్పాటుచేసిన అడ్డుకట్ట

మేడారంలో పర్యటించిన మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు



మేడారం, జనవరి 4 : తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర సమీపిస్తుండగా గురువారం గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు మేడారం పరిసరాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఏఎండీ అధికారి వందన్‌కుమార్, ఏడీఎంఏ అనురాధ, రివిజినల్ డైరెక్టర్ జిన్‌సంసాన్‌లు పరిసరాలను పరిశీలించి శానిటేషన్‌కు సంబంధించిన ప్రణాళికల నివేదికలు ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు. జాతర తర్వాత మేడారం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి, స్థానికులకు ఎలాంటి సమస్యలు ఏర్పడకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు. వారి వెంట జిల్లా అధికారి రవీందర్‌యాదవ్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఉన్నారు.

మేడారం జాతరకు జాతీయ హోదా కల్పించాలి

మాజీ ఎమ్మెల్యే సీతక్క డిమాండ్

ఏటూరునాగారం, జనవరి 4 : దేశంలోనే ప్రసిద్ధిగాంచిన సమ్మక్క- సారలమ్మ మేడారం జాతరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ హోదా కల్పించాలని, మేడారం అభివృద్ధి కోసం కేటాయించిన రూ. 80 కోట్ల పనుల్లో అవినీతి కూరుకు పోయిందని, అవినీతిపై సీబీసీఐడీచే విచారణ చేపట్టాలని ములుగు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకురాలు ధనసరి అనసూయ(సీతక్క) డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆమె విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. గతంలో టీడీపీ, కాంగ్రెస్ పార్టీలు జాతర అభివృద్ధిపై ఏడాది ముందుగానే సమీక్షా సమావేశాలు నిర్వహించి మంత్రులు, ఎంపీపీలు, ఎమ్మెల్యేలు అధికారులతో మమేకమై అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం మాత్రం జాతరకు నెల రోజుల ముందు రూ. 80 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించి అభివృద్ధి పేరిట అధికార పార్టీ నేతలు అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. జాతరలో జరిగే అవినీతిపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రదానంగా చిలుకలగుట్ట, జంపన్నవాగు, స్నానఘట్టాలు, రోడ్ల పనులలో అవినీతి జరుగుతుందని ఆరోపించారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీతక్క

అవినీతిని ఎండగట్టినందుకే కలెక్టర్‌ల బదిలీలు

అధికార పార్టీ ప్రజాప్రతినిధులు చేస్తున్న అవినీతి అక్రమాలను ఎండగట్టినందుకే పనికట్టుకుని ఉమ్మడి జిల్లాలోని కలెక్టర్‌లను ప్రభుత్వం బదిలీ చేసిందని ధ్వజమెత్తారు. అనుభవం లేని కలెక్టర్‌లను నియమిస్తే జాతర ఎలా విజయవంతం అవుతుందని ప్రశ్నించారు. జాతరపై అనుభవం ఉన్న కలెక్టర్‌లను నియమించాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో చిటమట రఘు, ఖలీల్‌ఖాన్, బాసాని విద్యాసాగర్, బండి సత్తి, ఇర్సవడ్ల వెంకన్న, ఎంపీటీసీ వావిలాల నర్సింగరావు, ముక్కెర లాలయ్య, ఎస్డీ. గౌస్, కొండ గొర్ల మోహన్, జాడి రాంబాబు, మెరుగు వెంకటేశ్వర్లు, గడ్డం మహేష్, తదితరులు పాల్గొన్నారు.



సబ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న డైరెక్టర్ జగత్‌రెడ్డి ట్రాన్స్‌కో అధికారులు

సబ్‌స్టేషన్‌ను పరిశీలించిన ట్రాన్స్‌కో డైరెక్టర్

నెల్లికుదురు, జనవరి 4 : మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన 132-33 కేవీ సబ్‌స్టేషన్‌ను ట్రాన్స్‌కో డైరెక్టర్ జగత్‌రెడ్డి గురువారం పరిశీలించారు. నెల్లికుదురు మండలంతోపాటు ఇతర మండలాలకు విద్యుత్ సరఫరా చేయడానికి సబ్‌స్టేషన్ పనితీరును టెస్ట్‌చార్జి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రూ.8కోట్లతో నిర్మించిన సబ్‌స్టేషన్‌తో నెల్లికుదురు, కేసముద్రం, నర్సిం హులపేట, తొర్రూర్ మండలాలకు నిరంతర విద్యుత్ అందుతుందన్నారు. గ్రా మాల్లోని ఇళ్లకు, రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా కొనసాగుతుందన్నా రు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఈఈ సంపత్‌రావు, ఎన్‌పీడీసీఎల్ అధికారులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి కబడ్డీ క్రీడాకారుడికి సన్మానం

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జనవరి 4 : జిల్లాలోని నర్సింహులపేట మండలం కొమ్ములవంచ గ్రామానికి చెందిన జాతీయ స్థాయి కబడ్డీ క్రీడాకారుడు తోట సురేష్‌ను ఘనంగా సన్మానించారు. 65వ జాతీయ సీనియర్ కబడ్డీ టోర్నమెంట్ క్రీడోత్సవాల సందర్భంగా హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో బుధవారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, కార్యదర్శి జగదీశ్వర్, షాట్ అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, సత్తన్న తదితరులు సురేష్‌ను సన్మానించారు.



సురేష్‌ను సన్మానిస్తున్న తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు జ్ఞానేశ్వర్

అసంక్రమిత వ్యాధులపై శిక్షణ

మహబూబాబాద్ రూరల్, జనవరి 4 : మహబూబాబాద్ ఐఎంఏ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డి.శ్రీరాం ఆధ్వర్యంలో జిల్లాలోని ఏఎన్‌ఎంలకు అసంక్రమిత వ్యాధులపై సాఫ్ట్‌వేర్ శిక్షణ(సంపూర్ణ స్వస్థత) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో శ్రీరాం మాట్లాడుతూ.. 30 సంవత్సరాలు పైబడిన స్త్రీలకు జనవరి రెండోవారం నుంచి క్యాన్సర్, బీపీ, షుగర్, గుండె సంబంధింత వ్యాధులపై స్క్రీనింగ్ నిర్వహిస్తామని తెలిపారు. దీనిపై అవగాహన కు ఈ శిక్షణ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్‌సీడీ సంచాలకుడు డాక్టర్ డి.మహేందర్, డాక్టర్ శ్రీకృష్ణ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ అంబరీష, ఎన్సీడీపీవో డాక్టర్ మల్లం రాజేష్, సీసీ గోవర్ధన్, శ్రీహరి పాల్గొన్నారు.

ఆన్‌లైన్ చెల్లింపులపై జేడీ చర్చలు

కేసముద్రం, జనవరి 4 : కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో రైతులకు ఆన్‌లైన్ ద్వారా చెల్లింపులను చేసే విధానంపై వ్యాపారులతో మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్ గురువారం చర్చలు జరిపారు. రైతులకు చెక్కులు ఇవ్వడం వల్ల ఇబ్బందులు పడుతున్నారని, ఆన్‌లైన్ ద్వారా రైతు ఖాతాకు నేరుగా వ్యాపారి ఖాతా నుంచి నగదును బదిలీ చేయాలని సూచించారు. ఈ విధానంలో ఉన్న లోటుపాట్లను అధిగమించి త్వరలో అమలు చేస్తామని ప్రత్యేక హోదా కార్యదర్శి అంజిత్‌రావు తెలిపారు.

మిషన్ భగీరథ పనులతో గృహానికి పగుళ్లు

మహబూబాబాద్ టౌన్, జనవరి 4 : పట్టణ శివార్లలో కొనసాగుతున్న మిషన్ భగీరథ పైపులైన్ నిర్మాణ పనుల్లో భాగంగా బండరాళ్లను పగుల గొట్టేందుకు పేలుడు పదార్థాలు వాడుతుండడంతో ఇళ్లకు పగుళ్లు వచ్చాయని ఆ ప్రాంత వాసులు ఆరోపిస్తున్నారు. కొండపల్లి గోపాల్‌రావునగర్ సమీపంలో మిషన్ భగీరథ పైపులైన్ పనులు కొనసాగిస్తున్నారని, అక్కడ బండరాళ్లు రావడంతో వాటిని తొలగించేందుకు ఉపయోగించిన పేలుడు పదార్థాలతో ఇళ్లు పగుళ్లు సోకాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇళ్లకు నష్టం వాటిల్లకుండా మిషన్ భగీరథ పనులు కొనసాగించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.



గోపాల్‌నగర్ సమీపంలో పగుళ్లు చూపిన ఇళ్లు

పింఛన్ అందించి ఆదుకోండి

- 90 శాతం వైకల్యంతో మంచం పట్టిన బిచ్యా
- 8 నెలలుగా ఫింఛన్ కోసం ఎదురుచూపులు
- కుటుంబం పోషణకై హైదరాబాద్ వలసవెళ్లిన కొడుకులు



నడవలేని స్థితిలో ఉన్న బిచ్యా, పక్కనే సదరం సర్టిఫికెట్లు చూపిస్తున్న భార్య బుజ్జి

గూడూరు, జనవరి 4: అన్యోన్య జీవితంలో అనుకోకుండా జరిగిన ప్రమాదం ఆ కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసింది. భార్య, పిల్లలతో సంతోషంగా జీవిస్తున్న వ్యక్తి జీవితాన్ని మంచానికే పరిమితం చేసింది. ప్రమాదంలో వెన్నెముక విరిగి మంచం పట్టిన వ్యక్తిపై అధికారులు కనీస కనికరం కూడా చూపడంలేదు. ఎనిమిది నెలలుగా పింఛన్‌కోసం అధికారుల కాళ్లావేళ్లా పడిన ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో అందివచ్చిన కొడుకులు కుటుంబ పోషన నిమిత్తం హైదరాబాద్‌కు వలసపోగా భార్యతో కలిసి బచ్చా దిక్కుతోచని స్థితిలో కుటుంబా పోషన కొనసాగిస్తున్నాడు. గూడూరు శివారు లైన్‌తండాకు చెందిన కేలోత్ బిచ్యా మూడు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదానికి గురికాగా వెన్నెముక విరిగింది. దీంతో నడవలేని స్థితిలో ఉన్నాడు. మలమూత్ర విసర్జన కూడ మంచంపైనే కానిస్తున్నా డు. చికిత్స కోసం ఇప్పటికే రూ.5 లక్షలు ఖర్చుచేసినా ఫలితం లేకపోగా ప్రస్తుతం డబ్బులు లేక మందులు కూడా వాడలేని పరిస్థితిలో కాలం వెళ్లదీస్తున్నాడు. గత సంవత్సరం మార్చి నెల 15న గూడూరులో నిర్వహించిన సదరం క్యాంప్‌కు బిచ్యాను బంధువులు తీసుకెళ్లగా 90 శాతం అంగవైకల్యం ఉన్నట్లు ధ్రువీకరించి సర్టిఫికె ట్ ఇచ్చారు. 8 నెలల క్రితం వికలాంగ పింఛన్ కోసం బిచ్యా దరఖాస్తు చేసుకోగా నేటికీ పింఛన్ అందడం లేదు. బంధువులు ఎంపీడీవో కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా ఫలితం లేకుండా పోతోందని బిచ్యా ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. బిచ్యా కుటుంబం ఆర్థిక పరిస్థితి రోజు రోజుకు దయానీయంగా మారడంతో ఇద్దరు కొడుకులు గత సంవత్సరం హైదరాబాద్‌కు వలసవెళ్లి కూలీ పనులు చేస్తూ నెలకు కొంత డబ్బును ఇంటికి పంపిస్తున్నారు. భార్య బుజ్జి బిచ్యాకు సేవలు చేస్తూ ఇంటి వద్దనే ఉంటుండగా తల్లి కేలోత్ సాది కూలీ పనులకు వెళ్తూ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటోంది. బిచ్యా కొత్త ఇళ్లు కట్టుకునే సమయంలోనే ప్రమాదానికి గురి కావడంతో ఇంటి పనులు నిలిచిపోయాయి. కనీసం తలుపులు, కిటికీలు లేక చీరల ను అడ్డంగా కట్టుకున్నారు. 90 శాతం అంగవైకల్యం ఉన్న వ్యక్తికి పింఛన్ రాకపోవడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి పింఛన్ అందించి ఆదుకోవాలని కోరుతున్నారు. అంతేకాకుండా వైద్యం కోసం మానవతామూర్తులు స్పందించి ఆర్థిక సాయం అందించాలని బిచ్యా ఆపన్నహస్తాలకై ఎదురు చూస్తున్నాడు. వివరాలకు సెల్ 98491 59733లో సంప్రదించాలన్నారు.

రాముకి సావిత్రి పూలే అవార్డు

గార్ల, జనవరి 4 : గార్ల మండలానికి చెందిన ఎట్టి రామును సావిత్రిబాయి పూలే అవార్డు వరించింది. చిత్ర కళాకారుడిగా సేవలందిస్తూ అనేక సామాజిక ఉద్యమాల్లో రాము కీలకంగా పనిచేస్తున్నారు. సామాజిక సేవలతో పాటు అభ్యుదయ వాదిగా పేరున్న రామును సావిత్రిబాయి పూలే అవార్డుకు ఎంపిక చేశారు. హన్మకొండలో జరిగిన సావిత్రిబాయి పూలే ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అవార్డును రాముకు ప్రదానం చేశారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఏపూరి వెంకటేశ్వరావు చేతుల మీదుగా రాము అవార్డును అందుకున్నారు. రాముకు సావిత్రిపూలే అవార్డు దక్కడం పట్ల పలువురు అభినందించారు.

ఎస్సీ వర్గీకరణ జరిగేవరకు పోరాటం ఆగదు

డోర్నకల్, జనవరి 4: ఎస్సీ వర్గీకరణ జరిగేవరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటం ఆపేదిలేదని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పుట్టల వెంకటేశ్వర్లు అన్నారు. డోర్నకల్ మండలం గొల్లచెర్ల గ్రామంలో ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని కోరుతూ గురువారం పల్లెల గోపి, చింతల గట్టయ్య, పెంటిక వెంకట్రాములు, చినుముల సర్వయ్య, తదితరులు దీక్షలో కూర్చున్నారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల



వెంకటాద్రి

70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ సినిప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.30AM

BVK విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 4.30PM

అంజలి - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15

సప్న 35 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్ 2.30,6.00,9.00

వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

వెంకటరమణ - వరంగల్, రాజా డీలక్స్ - కరీంనగర్, వెంకటాద్రి - మహబూబ్‌నగర్, వెంకటేశ్వర - నల్గొండ, గణేష్ - ఆదిలాబాద్, రంగ 70 - వనపర్తి, మహేశ్వరి - నారాయణపేట, నవరంగ్ - గద్వాల్, భువనేశ్వరి - ఐజ, శ్రీదేవి 70 - కొత్తకోట, వెంకటేశ్వర - తొర్రూర్

అశోక 70 - కల్వకుర్తి, శాంతి 70 - మరిపెడ, వెంకటరమణ - జడ్చర్ల, వెంకటేశ్వర - తిరుమలగిరి, సాయికృష్ణ - పరిగి, శ్రీదేవి 70 ఎ/సి - చెర్ల, సంతోష్ - రామాయంపేట, శివరామకృష్ణ - వేములవాడ, మహేశ్వరి - రాయికల్

శ్రీనివాస - కద్తాల్, సందీప్ - కమలాపూర్, అన్నపూర్ణ - ముల్కనూర్, రాఘవేంద్ర - మక్తల్, బాలాజి - సిద్దిపేట, వెంకటేశ్వర - తూఫ్రాన్, సాయిబాబా - షాద్‌నగర్, కృష్ణ కళామందిర్ - చర్ల, బృందావన్ - ఆర్మూర్

SARTHAK MOVIES



లక్ష్మీకళ సినిప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 6.30,9.45

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

ASIAN - 4.20PM | Cine Planet - 1.30PM | ASIAN - 4.35,10.30
ASIAN - 1.30PM | Cinetown - 9.15PM | ASIAN ఎ/సి - 2.15PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస - ఉప్పల్ 2.00,6.00,9.00
జ్యోతి - బిడిఎల్ భానూర్ 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

ASIAN ENTERPRISES RELEASE

విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00 | ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00 | సంగీత్ - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00

PRASADS 10.15,1.00,3.45,6.30,8.30,11.00
PVR 10.45,1.50,7.35,10.40
PVR బంజారాహిల్స్ 10.45,7.45,11.00
PVR 10.35,4.25,7.45,10.50
PVR 10.05,1.10,4.50,7.55,11.00
INOX కాచిగూడ - 1.15,4.15,7.20
INOX బంజారాహిల్స్ - 4.25,7.15,10.30

Cinemax అమీర్‌పేట్ - 1.30,7.45,10.45
Cinemax శామీర్‌పేట్ - 10.00,4.15,10.30
Cine Planet కొంపల్లి - 1.25,7.25,10.10
Cinépolis 10.15,1.15,7.10,10.10
Cinépolis 10.15,1.15,7.15,10.15
Cinépolis అత్తాపూర్ - 10.00,1.00,9.30
TIVOLI సికింద్రాబాద్ 4.00,7.30

దిల్‌సుఖ్‌నగర్ - 1.15,8.00,10.45
ఎ/సి - 11.00,6.00,9.15
ASIAN - 10.40,1.40,7.20,10.30
ASIAN - 10.30,4.40,7.20,10.30
CINEPRIDE - 11.30,2.30,6.30,9.30
ASIAN అత్తాపూర్ - 10.40,4.50,7.20
ASIAN 10.30,1.40,7.20,10.30

ASIAN దిల్‌సుఖ్‌నగర్ - 11.15,6.15
Cinetown సినీటౌన్ - 11.00,6.00,9.15
MULTIPLEX ఎల్.బి.నగర్ - 1.50,7.30,10.20
ASIAN చింతల్ - 11.15,6.15
ASIAN హన్మకొండ 1.25,7.05,10.15
GEETHA ASIAN నిజామాబాద్ 1.20,4.20,7.15,10.10
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీలత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.15

సుష్మ ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
గెలాక్సీ 70 ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
SV సినీపార్క్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,9.00
గణేష్ - శంషాబాద్ 11.15,2.15,6.15,9.15
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
విమల్ 70 - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి 70 - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
అంబ ఎ/సి - మెహిదీపట్నం 11.15,2.15,6.15,9.15
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | దేవి ఎ/సి - జనగాం | రామకృష్ణ - షాద్‌నగర్ | నటరాజ్ - నల్గొండ

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
అశోక - హన్మకొండ
సన్ సినిమా - కమలాపురం
ప్రారంభ చిత్రం
లక్ష్మీ - మహబూబాబాద్
భవాని - భూపాలపల్లి
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి - మర్రిపెడ
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం

ఖమ్మం
వినోద - ఖమ్మం
దుర్గా - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం

సాయి బాలాజి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయిసుమన్ - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలెస్ - చర్ల
శ్రీదుర్గ ఎ/సి - బోనకల్
జగదాంబ - వెంకటాపురం

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజి - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల

అన్నపూర్ణ - హుజురాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
వెంకటేశ్వర - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్

నిజామాబాద్
విజయ - నిజామాబాద్
ప్రియా - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
మహేశ్వరి - బాన్సువాడ
మెహరంగా - పసర

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్

బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరాం - అచ్చంపేట్
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
శివసాయి - ఐజ
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకటరమణ - మక్తల్
లక్ష్మి ఎ/సి - కోస్గి
రాఘవేంద్ర - దేవరకద్ర

నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
2K Projectionతో ప్రారంభం
కిషోర్ - సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
భద్రాద్రి - భువనగిరి

వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
మల్లీశ్వరి - తిరుమలగిరి
లక్ష్మి - యాదగిరిగుట్ట

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజి - బెల్లంపల్లి
తిరుమల - సిసి నస్పూర్

మెదక్
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామా - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి

మల్లేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
శ్రీనివాస - దుబ్బాక

రంగారెడ్డి
సినిమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర ఎ/సి - తాండూర్
శారదా ఎ/సి - పరిగి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గా - గంగావతి
కూడలిసంగమేశ్వర - సింధనూర్
అపర్ణ 70 ఎ/సి - మాన్వి

మానుకోటకు చేరుకున్న రామానుజ దేవనాద జీయర్‌స్వామి

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జనవరి 4 : జిల్లాలో ఈ నెల 5నుంచి 14 వరకు రామానుజ దేవనాద జీయర్‌స్వామి ఆధ్వర్యంలో శ్రీరామానుజ సహస్రాబ్ది కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వికాస్ తరంగిణి జిల్లా శాఖ బాధ్యులు ఓం నారా యణ తెలిపారు. రామనుజ దేవనాద జీయర్‌స్వామి గురువారం సాయంత్ర మానుకోటకు చేరుకున్నారు. స్వామికి వికాస్ తరంగిణి సభ్యులు నాయిని ఉమ, గుదె శ్రీనివాస్, కొండ్లె వెంకటేశ్వర్లు, బోనగిరి రవీంద్రగుప్తా, బోనగిరి శ్రీనివాస్, శ్రీరాం ప్రసాద్, చిట్టిబాబు ఘనస్వాగతం పలికారు.



రామానుజ దేవనాద జీయర్‌స్వామికి స్వాగతం పలికిన వికాస తరంగిణి సభ్యులు

ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే...

24 గంటల విద్యుత్

సీఎం కేసీఆర్ గొప్పలు చెప్పుకోవడానికే తెలుగు మహాసభలు

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

మహబూబాబాద్ టౌన్, జనవరి 4 : ముఖ్యమంత్రి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే 24 గంటల విద్యుత్ అంశాన్ని తెరపైకి తీసుకువచ్చారని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ముఖ్యమంత్రి అదనంగా విద్యుత్ ప్రాజెక్టులను నెలకొల్పి ఉత్పత్తి చేసింది ఏమీ లేదన్నారు. మహబూబాబాద్ వీరభవన్‌లో కట్లోజు పాండురంగాచారి అధ్యక్షతన గురువారం సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ.. రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించని సీఎం వారిపై మొసలి కన్నీరు కారుస్తున్నారని దుయ్యబట్టారు. రైతులకు 24 గంటలు విద్యుత్‌ను సరఫరా అంటూ చేస్తున్న ప్రకటనలను రైతులు నమ్మరన్నారు. నిరంతరాయంగా 9 గంటల విద్యుత్ సరఫరా చేస్తే సరిపోతుందన్నారు. హైదరాబాద్‌లో కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేసి ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించారని, అందులో ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన తనయుడు కేటీఆర్‌ను ప్రచారం చేసుకోవడమే సరిపోయిందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

ప్రధాని మోదీకి ఎదురీత ప్రారంభమైందని, రాబోయే రోజుల్లో బీజేపీకి గడ్డుకాలమేనన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న పాలకులకు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరపడ్డాయన్నారు. పాలకుల తీరు ఎండగడుతూ.. నిర్వహించే పోరాటాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బి.అజయ్, నల్లు సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, పాండురంగాచారి, తోట భిక్షపతి, వరిపెల్లి వెంకన్న, సురేందర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.